వెబ్, డిజిటల్ & ప్రింటింగ్ న్యూస్ పేపర్

THE MOST Sensational TELUGU DAILY IN TELUGU STATES

www.kakatiyadaily@gmail.com



ఎడిటర్ ఇన్ చీఫ్ బెనర్జీనాథ్ చౌదరి

POSTAL REGD.NO.AP/VJ/GTR/58/2005

"ప్రజాపక్షం- ప్రత్యక్షర సాక్ష్యం"

RNI.REGD.No.APTEL/2003/14530

Estd: 2003

# కాకతీయ ®

దినపత్రిక

05-09-2026 శనివారం గుంటూరు రూ - 1-00 పేజీలు : 8 సంపుటి - 23 సంచిక - 122

Epaper: kakatiyadaily.com | facebook: Kakatiya Daily | twitter.com: kakatiya | instragram.com : Kakatiya Daily

Editor in Chief Benarji Naddh 7729995277, 9989320577

Published From : GUNTUR, KHAMMAM, ANANTAPUR & KAKINADA

కాకతీయ ఈ పేపర్ కొరకు kakatiyadaily.com లాగిన్ అవ్వండి.. 7729995277 వాట్సాప్‌కు జాయిన్ అవ్వండి..

Legal affairs
All Legal Affairs About kakatiya Should be filed in Guntur Courts only

# ఉత్తరాంధ్రకు గోదారమ్మ రాక.. జల సిరులతో కొత్త కళ

- బీడు భూములకు గోదావరి జలాల పరవళ్లు..
- పోలవరం ఎడమ కాలువ నుంచి ఉత్తరాంధ్ర వైపు పరుగులు

విశాఖపట్నం : ఎక్కడ గోదావరి.. ఎక్కడ ఉత్తరాంధ్ర! మధ్యలో తూర్పు కనుమలు.. అడవులు.. నదులు.. కొండలు.. ఎన్నో అడ్డంకులు. అయినా దశాబ్దాల కల సాకారం అయ్యింది. గోదారమ్మ ఉత్తరాంధ్ర గడ్డపై అడుగు పెట్టింది. పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలించే ప్రక్రియ సెప్టెంబర్ 2న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా జరిగింది. పాయకరావుపేట వద్ద గోదావరి జలాలను అనకాపల్లి వైపు పంపించే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్రలోకి ప్రవేశించడం వల్ల బీడు భూములకు కొత్త జీవం వస్తుంది. ఎండిన చెరువులు జలకళను సంతరించుకోనున్నాయి. సాగుకు నీరు అందడంతో పంట పొలాలు పచ్చని పైరులతో కళకళలాడనున్నాయి. తాగునీటి కష్టాలు తీరడంతో పాటు పారిశ్రామిక అవసరాలకు కూడా నీటి లభ్యత పెరగనుంది.



## నాలుగు నదులను దాటుకుని..

పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్ర వైపు పరుగులు తీస్తున్నాయి. మార్గమధ్యలో పంపా, తాండవ, వరాహ, శారద నదులను దాటుకుంటూ.. తూర్పు కనుమలలోని సంక్లిష్ట ప్రాంతాలను అధిగమిస్తూ ఈ జలాలు ముందుకు సాగుతున్నాయి. వివిధ నదీ ప్రవాహాలను దాటేందుకు పోలవరం ఎడమ కాలువ నిర్మాణంలో భాగంగా అక్విడెక్టులు, సైఫన్లను నిర్మించారు. పంపా నదిపై భారీ అక్విడెక్ట్ నిర్మించి గోదావరి జలాలకు మార్గం సుగమం చేశారు. 30 మీటర్ల లోతు వరకు 312 పైల్స్‌తో పునాదులు వేసి ఈ నిర్మాణాన్ని చేపట్టారు. తాండవ నదిపై 6 వెంట్లతో 447 మీటర్ల పొడవున అక్విడెక్ట్ నిర్మించగా.. ఇది 10,634 క్యూసెక్కుల నీటి ప్రవాహ సామర్థ్యాన్ని తట్టుకునేలా నిర్మించినట్లు అధికారులు చెబుతున్నారు.

## సైఫన్‌తో మరో సవాల్‌కు పరిష్కారం

ఏలేరు నది బెడ్ లెవల్‌కు దిగువన గోదావరి జలాలను తరలించేందుకు సైఫన్ నిర్మాణాన్ని చేపట్టారు. ఇలాంటి క్లిష్టమైన నిర్మాణాలను అధిగమిస్తూ గోదావరి జలాలను ఉత్తరాంధ్రలోకి తీసుకురావడం ఈ ప్రాజెక్టులో కీలక ఘట్టంగా నిలిచింది. ప్రస్తుతం ఎడమ కాలువ ద్వారా విడుదల చేసే గోదావరి జలాలతో అనకాపల్లి జిల్లాలో సుమారు 1.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం కలగనుంది. జిల్లాలోని ఏలేరు కాలువతో పాటు 110 చెరువులను నింపేలా జలవనరుల శాఖ ప్రణాళిక రూపొందించింది. పుష్కర ఆయకట్టు పరిధిలో 1.48 లక్షల ఎకరాలు, ఏలేరు కింద 80 వేల ఎకరాలు, పంపా కింద 12 వేల ఎకరాలు, తాండవ, వరాహ, మామిడిగెడ్డ ఆయకట్టు పరిధిలోని 46,620 ఎకరాలకు ఈ జలాలతో ప్రయోజనం కలగనుంది.

## 23.44 టీఎంసీల జలాల వినియోగం

పోలవరం ఎడమ ప్రధాన కాలువను ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో అనుసంధానించి మొత్తం 23.44 టీఎంసీల గోదావరి జలాలను సాగు, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు వినియోగించేలా ప్రణాళికలు రూపొందించారు. ఇందుకోసం సుమారు 213 కిలోమీటర్ల పొడవున పోలవరం ఎడమ ప్రధాన కాలువను నిర్మించారు.

## లక్ష్యం.. 8 లక్షల ఎకరాలకు సాగునీరు

గోదావరి జలాలను ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో అనుసంధానం చేయడం ద్వారా అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల ఎగువ ప్రాంతాలకు నీటిని తరలించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈ మొత్తం వ్యవస్థ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఉత్తరాంధ్రలో సుమారు 8 లక్షల ఎకరాలకు సాగునీరు, ఆయా ప్రాంతాల ప్రజలకు తాగునీరు అందించేందుకు మార్గం సుగమం కానుంది. రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కల.. ఇప్పుడు సాకారమయ్యే దిశగా అడుగులు పడ్డాయి. గోదావరి జలాలు ఉత్తరాంధ్ర నేలను తాకిన రోజు.. ఈ ప్రాంత సాగునీటి చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ముఖ్యంగా అనకాపల్లి ప్రాంతానికి సెప్టెంబర్ 2 ఒక చారిత్రక రోజుగా మిగిలిపోతుంది.



# నెల్లూరు సర్వేపల్లి కాలువ కట్టవాసుల 60 ఏళ్ల నిరీక్షణకు తెర



- నెల్లూరు సర్వేపల్లి కాలువ కట్టవాసులకు ఇళ్ల పట్టాల మంజూరు
- 60 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం
- 1,215 పేద కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా కేబినెట్ నిర్ణయం
- మంత్రి నారాయణ చొరవతో సీఎం చంద్రబాబు ఆమోదం
- త్వరలో సీఎం చేతుల మీదుగా పట్టాల పంపిణీకి ఏర్పాట్లు

నెల్లూరు నగరంలో ఆరు దశాబ్దాలుగా నలుగుతున్న తీవ్రమైన సమస్యకు ఏపీప్రభుత్వం పరిష్కారం చూపింది. సర్వేపల్లి కాలువ కట్టపై నివసిస్తున్న సుమారు 1,215 నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాస హక్కు కల్పిస్తూ ఇళ్ల పట్టాలు మంజూరు చేసేందుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దశాబ్దాల తరబడి అభద్రతాభావంతో జీవిస్తున్న పేదల సొంతింటి కలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

**ఏళ్ల తరబడి ఎదురుచూపులు..** గత 60 ఏళ్లుగా సర్వేపల్లి కాలువ కట్టపై వేలాది మంది నిరుపేదలు నివాసముంటున్నారు. అయితే, ఆ స్థలాలకు వారికి చట్టబద్ధమైన హక్కులు లేవు. కాలువ పోరంబోకు భూమి కావడంతో, ఎప్పుడు తమ నివాసాలు ఖాళీ చేయిస్తారోనన్న భయంతోనే వారు జీవనం సాగిస్తున్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు పట్టాలు ఇస్తామని హామీలు ఇచ్చినా, అవి కార్యరూపం దాల్చలేదు. దీంతో అక్కడి ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

**మంత్రి నారాయణ చొరవతో పరిష్కారం..**

ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారాయణ, ఈ దీర్ఘకాలిక సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కాలువ కట్ట వాసుల ఇబ్బందులను, వారి ఆవేదనను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఇటీవల భగత్ సింగ్ కాలనీ వాసుల సమస్యను పరిష్కరించిన స్ఫూర్తితో, ఈ అంశాన్ని కూడా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి, మొత్తం 62.70 ఎకరాల భూమిలో 22.31 ఎకరాలను కెనాల్ పోరంబోకు నుంచి 'ఏడబ్ల్యూ డ్రై'గా వర్గీకరణ మార్చేందుకు ఆమోదం తెలిపారు. ఈ ప్రక్రియలో కాలువ నిర్వహణ హక్కులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ నిర్ణయంతో 1,215 కుటుంబాలకు అధికారికంగా ఇళ్ల పట్టాలు పొందేందుకు మార్గం సుగమమైంది.

# రాజమండ్రిలో సగం కాలుష్యానికి కారణం ఇదే: పవన్ కల్యాణ్

- పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తున్న ఆంధ్ర పేపర్ మిల్లు
- రాజమండ్రి కాలుష్యంలో సగం ఆ పరిశ్రమ వల్లేనన్న పవన్
- పద్ధతి మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- కోర్టు కేసులను వేగవంతం చేయాలని న్యాయవాదులకు ఆదేశాలు
- స్వచ్ఛ గోదావరి లక్ష్యంగా ముందుకెళతామన్న ప్రభుత్వం



రాజమండ్రిలోని ఆంధ్ర పేపర్ లిమిటెడ్ (ఏపీఎల్) తీరుపై రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తూ, మరోవైపు గోదావరి నదిని తీవ్రంగా కలుషితం చేస్తూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని ఆయన విరుచుకుపడ్డారు. రాజమండ్రిలో సగం కాలుష్యానికి ఈ కంపెనీయే కారణమని ఆరోపించారు. పద్ధతి మార్చుకోకపోతే పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం దగ్గర నుంచి లైసెన్సు రద్దు వరకు ఎలాంటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీ చేసి, తక్షణమే చర్యలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులను ఆదేశించారు.

**పుష్కర కాలంగా పన్ను ఎగవేత**

2016 నుంచి కాటేరు గ్రామ పంచాయతీకి గానీ, రాజమండ్రి నగరపాలక సంస్థకు గానీ ఆంధ్ర పేపర్ మిల్లు ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించలేదని పవన్ కల్యాణ్ ఆరోపించారు. స్థానిక సంస్థలకు సుమారు రూ. 21.34 కోట్ల మేర పన్నులు బకాయిపడిందని ఆయన తెలిపారు. పన్ను చెల్లించాలని అధికారులు నోటీసులు జారీ చేసిన ప్రతిసారీ, యాజమాన్యం కోర్టులను ఆశ్రయించి జాప్యం చేస్తోందని, బాధ్యత నుంచి తప్పించుకుంటోందని మండిపడ్డారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా సొంతంగా పన్ను మినహాయింపు ఇచ్చుకున్నారా? అని ఆయన నిలదీశారు.

**గోదావరిని కమ్మేస్తున్న కాలుష్యం**

అధికారిక గణాంకాల ప్రకారమే రాజమండ్రి నగరంలోని మొత్తం కాలుష్యంలో సగం ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే వస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నగరం మొత్తం మీద రోజుకు 70 మిలియన్ లీటర్ల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అయితే, ఒక్క ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే 35 మిలియన్ లీటర్ల వ్యర్థాలు వెలువడుతున్నాయని వివరించారు. ఈ వ్యర్థ జలాల్లో ప్రమాదకర రసాయనాలు నిర్దేశిత పరిమితికి మించి ఉన్నాయని పరీక్షల్లో తేలిందన్నారు. లాగూన్ల వద్ద సేకరించిన నీటి నమూనాల్లో బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీఓడీ) లీటరుకు 36 మిల్లీగ్రాములుగా ఉందని, ఇది ప్రమాణాల కన్నా 20 శాతం అధికమని తెలిపారు. అదేవిధంగా ఫాస్ఫేట్ 6 శాతం, సల్ఫైడ్‌లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రమాణాల కన్నా ఏకంగా 70 శాతం అధికంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు.

**పర్యావరణం, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం**

పరిశ్రమ విడుదల చేస్తున్న కాలుష్యం వల్ల గోదావరి నీటిలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గి జలచరాల మనుగడకు ముప్పు వాటిల్లుతోందని, నది సహజ పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటోందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన, నీటి నాణ్యత క్షీణతతో ప్రజారోగ్యానికి హాని కలుగుతోందని, భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. గతంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూగర్భ జలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించినా, యాజమాన్యం పట్టించుకోలేదని గుర్తుచేశారు.

**ఇక ఉపేక్షించేది లేదు..**

నిబంధనలు ఉల్లంఘిస్తున్నందున పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం, జరిమానాలు విధించడం, కంపెనీని సీజ్ చేయడం, లైసెన్సును రద్దు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అయితే, పరిశ్రమలను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతోనే సంకీర్ణ ప్రభుత్వం ముందుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చిందని తెలిపారు. గత మూడు నెలలుగా పీసీబీ అధికారులు సంస్థ ప్రతినిధులతో పలుమార్లు చర్చించినా స్పందన కరువైందని అన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే సమన్లు జారీ చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి కేసుల విచారణను వేగవంతం చేసేలా చూడాలని అడ్వకేట్ జనరల్, అదనపు ఏజీ, ఇతర ప్రభుత్వ న్యాయవాదులకు సూచించారు. 'స్వచ్ఛ గోదావరి – పవిత్ర పుష్కరాలు' నినాదంతో గోదావరి పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు పర్యావరణవేత్తలు, పౌర సమాజం మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణకే తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# కేరళలో నారా లోకేశ్.. అమృతపురిలో 'అమ్మ' ఆశీర్వాదం



- కేరళలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్
- కొల్లం జిల్లాలోని అమృతపురి ఆశ్రమం సందర్శన
- మాతా అమృతానందమయి ఆశీస్సులు అందుకున్న లోకేశ్
- ఆశ్రమంలోని అమృత విశ్వ విద్యాపీఠాన్ని పరిశీలించిన వైనం
- ఈ పర్యటన వ్యక్తిగతమని, అధికారికం కాదని సమాచారం

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం కేరళలో పర్యటించారు. కొల్లం జిల్లాలోని ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రమైన మాతా అమృతానందమయి (అమ్మ) ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మను దర్శించుకుని ఆమె ఆశీస్సులు అందుకున్నారు. ఇది పూర్తిగా లోకేశ్ వ్యక్తిగత పర్యటన అని, అధికారిక కార్యక్రమం కాదని తెలుస్తోంది. అమృతపురిగా ప్రసిద్ధి చెందిన ఈ ఆశ్రమంలో లోకేశ్ దాదాపు మూడు గంటల పాటు గడిపారు. ఆశ్రమ ప్రాంగణంలో ఉన్న కాళీమాత ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మను కలుసుకుని ఆశీర్వాదం పొందారు. ఆశ్రమంలోని గజరాజులకు పండ్లు అందించారు. ఈ పర్యటన తనకు ఎంతో ఆధ్యాత్మిక సంతృప్తినిచ్చిందని లోకేశ్ పేర్కొన్నారు. తన పర్యటనకు సంబంధించిన వివరాలను ఆయన తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా లోకేశ్ అక్కడి విద్యాసంస్థలను కూడా పరిశీలించారు. ఆశ్రమం ఆధ్వర్యంలో నడుస్తున్న అమృత విశ్వ విద్యాపీఠంతో పాటు, అమృత ఆయుర్వేద కళాశాలను ఆయన సందర్శించారు. అక్కడి విద్యాబోధన, మౌలిక సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏపీ విద్యాశాఖ మంత్రిగా ఆయన విద్యాపీఠాన్ని సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

కాకతీయ ప్రాంతీయమ్

## కేసీఆర్ చాలా మంచోడు: కొండా సురేఖ ప్రశంసలు

మంత్రివర్గం నుంచి బర్తరఫ్‌కు గురైన కొండా సురేఖ వరుస ఇంటర్వ్యూలతో కాంగ్రెస్ సర్కార్‌పై, పార్టీ అంతర్గత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆమె ప్రశంసల వర్షం కురిపించడం... ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండేదన్న ప్రశ్నకు సురేఖ స్పందిస్తూ... "కేసీఆర్ గారు చాలా మంచి వ్యక్తి. తమను ఎప్పుడు కలిసినా ఎంతో గౌరవంగా, హుందాగా రిసీవ్ చేసుకునేవారు" అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీలో పనిచేసినన్ని రోజులు కేసీఆర్‌తో తమకు ఎలాంటి విభేదాలు రాలేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం అడిగిన వెంటనే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. నాడు కొండా మురళికి ఎమ్మెల్సీ పీఠం దక్కకుండా పార్టీలోని కడియం శ్రీహరి వంటి కొందరు సీనియర్ నేతలు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, కానీ కేసీఆర్ స్వయంగా జోక్యం చేసుకుని మిగిలిన వారి నామినేషన్లను ఉపసంహరింపజేసి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చూశారని వెల్లడించారు.



## ఎన్టీఆర్ ఆశయాలను ఆచరణలోకి తెచ్చింది చంద్రబాబే: కాలవ శ్రీనివాసులు

- పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్టీఆర్ పునాదులు వేశారన్న కాలవ శ్రీనివాసులు
- సంక్షేమం, అభివృద్ధిని సమతుల్యం చేస్తూ చంద్రబాబు పాలన సాగిస్తున్నారని కితాబు
- ఎన్టీఆర్ కలలను నెరవేర్చేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారని వ్యాఖ్య



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆశయాలను నిబద్ధతతో ఆచరణలోకి తీసుకొచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కొనియాడారు. అనంతపురంలో నిర్వహించిన పార్టీ శ్రేణుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేదల సంక్షేమం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, ఆత్మగౌరవ పాలనే ధ్యేయంగా ఎన్టీఆర్ వేసిన పునాదులపైనే చంద్రబాబు నేడు సంక్షేమం, అభివృద్ధిని సమతుల్యం చేస్తూ పరిపాలన సాగిస్తున్నారని స్పష్టం చేశారు. తెలుగుజాతి వికాసం కోసం ఎన్టీఆర్ కన్న కలలను నెరవేర్చేందుకు చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన వ్యవస్థలను ప్రక్షాళన చేస్తూ, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచేలా 'దీపం' పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, కొత్త పింఛన్ల మంజూరు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోందని వెల్లడించారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు పునరంకితం అవుతూ, పార్టీ శ్రేణులంతా ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

## అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం: జగన్

- ఏపీ అక్షరాస్యతపై మంత్రి లోకేశ్ ప్రకటనను తప్పుబట్టిన జగన్
- ఇది పూర్తిగా తప్పుడు సమాచారంతో కూడిన ప్రచారమని విమర్శ
- కేంద్ర ప్రభుత్వ గణాంకాలను ఉటంకిస్తూ వివరణ ఇచ్చిన మాజీ సీఎం
- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తగ్గుతున్నారని ఆందోళన వ్యక్తీకరణ
- విద్యాశాఖపై దృష్టి పెట్టాలని లోకేశ్‌కు సూచించిన జగన్



ఏపీలో అక్షరాస్యత రేటు 2024లో 72.6శాతం నుంచి 2026 నాటికి 82.1శాతానికి పెరిగిందంటూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రకటనపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని చూసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2026 క్యాలెండర్ సంవత్సరం ఇంకా పూర్తి కానందున, అక్షరాస్యతకు సంబంధించి ఏ అధికారిక సంస్థ కూడా గణాంకాలను విడుదల చేయలేదని జగన్ స్పష్టం చేశారు. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖకు చెందిన ఎన్ఎస్ఎస్ఓ విడుదల చేసిన 'పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే' (పీఎల్ఎఫ్ఎస్) 2023-24 వార్షిక నివేదికను ఆయన ఉటంకించారు. దాని ప్రకారం.. 2023 జూన్ నుంచి 2024 జూన్ మధ్య కాలంలో ఏపీలో ఏడేళ్లకు పైబడిన వారిలో అక్షరాస్యత 72.6శాతంగా ఉందని, ఇదే 2018-19లో 69.1శాతంగా ఉండేదని గుర్తుచేశారు. అంతేకాకుండా, 2026 జులై 2న ప్రచురించిన పీఎల్ఎఫ్ఎస్ 2025 నివేదిక ప్రకారం.. 2025 జనవరి నుంచి 2025 డిసెంబర్ మధ్య కాలంలో రాష్ట్ర అక్షరాస్యత 71.4శాతంగా నమోదైందని తెలిపారు. వాస్తవాలు ఇంత స్పష్టంగా ఉన్నప్పుడు, ప్రభుత్వం తప్పుడు వాదనలతో ప్రజలను మభ్యపెట్టాలని చూడటం అత్యంత దురదృష్టకరమని జగన్ వ్యాఖ్యానించారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గి, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతున్నాయని కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడీఐఎస్‌ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయని, ఇది ఆందోళన కలిగించే విషయమని జగన్ అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్యను మరింత అందుబాటులోకి ఎలా తీసుకురావాలనే దానిపై దృష్టి పెట్టాల్సింది పోయి, టీడీపీ కూటమి ప్రభుత్వం మోసపూరిత వ్యూహాలతో తప్పుడు ప్రచారాలు చేసుకోవడంలో నిమగ్నమైందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి తన శాఖపై ఎక్కువ సమయం కేటాయించాలి కానీ 'రెడ్ బుక్ గవర్నెన్స్' మీద కాదని లోకేశ్‌కు హితవు పలికారు.

# 78 మీటర్ల నుంచి 350 మీటర్లకు.. శాటిలైట్ చిత్రాల్లో నేపాల్ వరద విధ్వంసం!





ప్రకృతి విలయతాండవంతో అతలాకుతలమైన నేపాల్‌కు అంతర్జాతీయ స్థాయిలో సహాయ హస్తాలు అందుతున్నాయి. భారీ వరదలు, కొండచరియలు, బురద ప్రవాహాలతో పలు ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం ఎన్వీడియా భారీ విరాళాన్ని ప్రకటించింది. నేపాల్ పునరావాస, సహాయక చర్యలకు 10 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.100 కోట్లను అందిస్తున్నట్లు కంపెనీ సీఈవో జాన్సెన్ హువాంగ్ వెల్లడించారు. ఈ మొత్తాన్ని నేపాల్ ప్రధానమంత్రి డిజాస్టర్ రిలీఫ్ ఫండ్‌లో జమ చేసినట్లు ఆయన తెలిపారు. విపత్తు సమయంలో బాధిత ప్రజలకు తక్షణ సహాయం అందించడంతో పాటు, దెబ్బతిన్న ప్రాంతాల పునర్నిర్మాణానికి ఈ నిధులు ఉపయోగపడనున్నాయి. ఇప్పటికే భారత్, చైనా, ప్రపంచ బ్యాంక్‌తో పాటు పలువురు ప్రైవేట్ దాతలు కూడా నేపాల్‌కు భారీగా సహాయం అందిస్తున్నారు.

ఆరు రెట్లు పెరిగిన నది.. ఊహించని విధ్వంసం మరోవైపు నేపాల్‌లో జరిగిన విధ్వంసం తీవ్రతను తాజాగా వెలుగులోకి వచ్చిన శాటిలైట్ చిత్రాలు మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. ముఖ్యంగా త్రిశూలి నది ఒక్కసారిగా భారీగా ఉప్పొంగడం వల్లే నదీ పరివాహక ప్రాంతాల్లో అపార నష్టం జరిగినట్లు ఈ చిత్రాల ద్వారా తెలుస్తోంది. సాధారణంగా ఉన్న నదీ వెడల్పుతో పోలిస్తే వరదల సమయంలో త్రిశూలి నది ఏకంగా ఆరు రెట్లకు పైగా విస్తరించినట్లు శాటిలైట్ డేటా సూచిస్తోంది. దీంతో నదీ ప్రవాహం తన సాధారణ మార్గాలను దాటి చుట్టుపక్కల ప్రాంతాలను ముంచెత్తింది. రసువా, నువాకోట్, లలిత్‌పూర్ జిల్లాల్లోని అనేక గ్రామాలు ఈ వరదలకు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. మంచు, భారీ రాళ్లు, కొండచరియలు, బురద ప్రవాహాలు కలిసి జనావాసాలపై విరుచుకుపడ్డాయి. దీంతో ఇళ్లు, రహదారులు, వంతెనలు, ఇతర మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

78 మీటర్ల నుంచి 350 మీటర్లకు.. త్రిశూలి నది ఉగ్రరూపానికి నది వెడల్పులో వచ్చిన మార్పే నిదర్శనంగా నిలుస్తోంది. తిమురే ప్రాంతంలో సాధారణ పరిస్థితుల్లో సుమారు 78 మీటర్లుగా ఉన్న నది వెడల్పు వరదల సమయంలో ఏకంగా 350 మీటర్లకు పెరిగింది. అదే విధంగా స్యభ్రుబెసి వద్ద సాధారణంగా 65 మీటర్లుగా ఉన్న నది వెడల్పు 300 మీటర్లకు చేరింది. చౌప్‌థోక్ వద్ద 65 మీటర్ల నుంచి ఏకంగా 443 మీటర్లకు విస్తరించింది. బట్టార్ ప్రాంతంలోనూ 91 మీటర్లుగా ఉన్న **నది 309 మీటర్లకు పెరిగింది.**

ఈ గణాంకాలు వరద తీవ్రత ఏ స్థాయిలో ఉందో స్పష్టం చేస్తున్నాయి. నది ప్రవాహం అనూహ్యంగా విస్తరించడంతో దాని పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు తప్పించుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని స్థానిక పరిస్థితులు సూచిస్తున్నాయి. అంతర్జాతీయ సహాయం.. పునర్నిర్మాణంపై దృష్టి నేపాల్‌లో పరిస్థితి తీవ్రంగా మారడంతో అంతర్జాతీయ సమాజం నుంచి సహాయం పెరుగుతోంది. భారత్, చైనా వంటి పొరుగు దేశాలతో పాటు ప్రపంచ బ్యాంక్, ప్రైవేట్ సంస్థలు, దాతలు కూడా తమ వంతు సహకారం అందిస్తున్నారు.

ఈ క్రమంలో ఎన్వీడియా ప్రకటించిన రూ.100 కోట్ల విరాళం నేపాల్‌కు మరింత ఆర్థిక బలాన్ని అందించనుంది. ప్రస్తుతం అత్యవసర సహాయక చర్యలతో పాటు, వరదల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడం నేపాల్ ప్రభుత్వానికి అతిపెద్ద సవాలుగా మారింది. త్రిశూలి నది ఉగ్రరూపం చూపించిన తీరు భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను ఎదుర్కొనేందుకు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, వరద నిర్వహణ చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కూడా స్పష్టం చేస్తోంది.

## ట్రంప్ మామ టారిఫ్‌ల షాక్.. ఏపీ రొయ్యకు అమెరికా సుంకాల 'కారం'!



అటు వైట్ హౌస్‌లో పాలసీ మారింది.. ఇటు మన ఆక్వా రైతుల జేబులకు చిల్లు పడింది. ఇప్పటికే మన దేశంలో ప్రతి రంగానికి తమ మార్కు బాదుడు పరిచయం చేస్తున్న అమెరికా బాబులు.. ఇప్పుడు ఏపీ రొయ్యలను చూసి ఉలిక్కిపడ్డారు. "మా దగ్గర రొయ్యల కంటే మీ రొయ్యలే చవగ్గా వస్తున్నాయ్.. ఇదేం న్యాయం?" అని గొడవపెట్టుకుని, భారతీయ సముద్ర ఉత్పత్తులపై ఏకంగా 5.53% యాంటీ డంపింగ్ డ్యూటీ (ఏడీడీ) పడేసారు.

పాపం మన ఎగుమతిదారులు ఇప్పటికే 5.77% కౌంటర్‌వైలింగ్ డ్యూటీ (సీవీడీ)తో మోత మోగుతున్నారు. ఇప్పుడు ఈ కొత్త డ్యూటీ కూడా తోడవ్వడంతో 'గాడిద పుండు మీద కారం చల్లినట్టు' తయారైంది పరిస్థితి. పైగా ఈ కొత్త పన్ను ఇప్పటికిప్పుడు కాకుండా గత కాలానికి కూడా వర్తిస్తుందట.. అంటే తిన్న రొయ్యలకు బిల్లు ఇప్పుడు కట్టాలన్నమాట. దీనివల్ల మన ఎగుమతిదారులపై ఏకంగా రూ.1,000 కోట్ల మేర అదనపు భారం పడనుందని అంచనా.

**అమెరికా పళ్లెంలో 'ఏపీ' రొయ్య.. కానీ బాదుడు మాత్రం మనోళ్లకే..**

దేశం మొత్తంలో ఎంతమంది రొయ్యలు పెంచినా.. అమెరికా ప్లేటులోకి వెళ్లే సీఫుడ్‌లో మన ఆంధ్రప్రదేశ్ దాదాపు 'ఏకఛత్రాధిపత్యం' చెలాయిస్తోంది. భారత్ నుంచి అమెరికాకు వెళ్లే 2.71 బిలియన్ డాలర్ల సీఫుడ్‌లో 92 శాతానికి పైగా ఫ్రోజెన్ రొయ్యలే ఉన్నాయి. పాపం మన తీర ప్రాంత రైతులు రాత్రింబవళ్ళు కష్టపడి చెమటోడ్చి రొయ్యలను అమెరికా మేడమ్‌లు.. సార్లకు తినిపిస్తుంటే.. అక్కడి ప్రభుత్వం మాత్రం "మీ మీద సుంకాలు వేస్తాం" అంటూ షాక్‌ల మీద షాక్‌లు ఇస్తోంది.

**చివరికి దెబ్బతినేది ఎవరో తెలుసా?**

వాషింగ్టన్‌లో పన్నులు పెరిగితే.. ఇక్కడ తీరప్రాంతంలో ఉన్న ఆక్వా రైతు జేబు ఖాళీ అవుతుంది. ఎందుకంటే అమెరికా మార్కెట్‌లో రేట్లు పెంచితే అక్కడివారు కొనరని భయపడే మన ఎగుమతిదారులు, లాభాలు తగ్గకుండా చూసుకోవడానికి ప్లాన్ బి వేస్తారు. ఆ ప్లాన్ ఏంటంటే..

**రైతుల దగ్గర కొనే రొయ్యల ధరను తగ్గించేయడమే..**

ఇప్పటికే కరెంట్ బిల్లులు, మేత ఫీడ్ ధరలు, విత్తనం సీడ్ ఖర్చులు పెరిగిపోయి ఆక్వా రైతులు 'అయ్యో దేవుడా' అని తలలు పట్టుకుంటే ఇప్పుడు ఈ గ్లోబల్ పన్నుల భారం కూడా చివరికి వారిపైనే పడేలా ఉంది.

**ప్రత్యామ్నాయ మార్కెట్లు.. లభించేనా ఉపశమనం?**

అమెరికా పెడుతున్న తిప్పలు తట్టుకోలేక భారత్ ఇప్పుడు చైనా, యూరప్, జపాన్, మిడిల్ ఈస్ట్ దేశాల వైపు చూపులు సారిస్తోంది. "మీరు కాకపోతే ఇంకొకరు" అని గంభీరంగా చెబుతున్నా, అమెరికా అంత పెద్ద మార్కెట్‌ను రాత్రికి రాత్రే భర్తీ చేయడం అంత తేలికైన విషయమేమీ కాదు.

మొత్తానికి అమెరికా సుంకాల దెబ్బకు ఏపీ ఆక్వా రంగం ఇప్పుడు సముద్రపు అలల కంటే ఎక్కువగా ఊగిసలాడుతోంది. మరి మన ప్రభుత్వం రంగంలోకి దిగి ఈ అంతర్జాతీయ పన్నుల పంజా నుంచి ఆక్వా రంగాన్ని ఎలా కాపాడుతుందో చూడాలి.

## 'కోటి ఇళ్లకు తెలుగుదేశం' - మంత్రి లోకేశ్ ట్వీట్ వైరల్

అధికార టీడీపీ చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఉత్సాహంగా జరుగుతోంది. 40 రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం శనివారం కోటి ఇళ్ల మైలురాయిని దాటినట్లు మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. రెండేళ్ల కూటమి పాలనా విజయాలు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా టీడీపీ అధిష్టానం 'ఇంటింటికి తెలుగుదేశం' ప్రారంభించింది. జూలై 27న మొదలైన ఈ కార్యక్రమాన్ని 45 రోజుల పాటు కొనసాగించాలని నిర్ణయించారు. కేబినెట్ మినిస్టర్ నుంచి సామాన్య కార్తకర్త వరకు ప్రతి ఒక్కరూ 'ఇంటింటికి తెలుగుదేశం'లో చురుగ్గా పాల్గొనాలని పార్టీ ఆదేశించింది. ఇక పార్టీ శ్రేణులు సైతం అధిష్టానం ఆదేశాల ప్రకారం పెద్దఎత్తున కార్యక్రమం నిర్వహించిందని అంటున్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్రంలో కోటి ఇళ్లను సందర్శించారని మంత్రి నారా లోకేశ్ చేసిన ట్వీట్ లో తెలిపారు. "కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంలో గొప్ప మైలురాయి స్థాపించారు" అంటూ మంత్రి కొనియాడారు. ఇంటింటి పర్యటనల్లో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలను కలిసి వివరించిన తీరు చాలా బాగుందని ఆనందం వ్యక్తం చేశారు. కోటి ఇళ్లు సందర్శించడమే కాకుండా ఆయా కుటుంబాల సమస్యలు, స్థానిక అవసరాలు, ప్రభుత్వ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన కార్యకర్తలను మంత్రి లోకేశ్ అభినందించారు. ఇక కోటి ఇళ్లకు టీడీపీ నేతలు వెళ్లారంటూ మంత్రి చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. రాష్ట్రంలో ఏ పార్టీ కూడా ఇప్పటివరకు ఇంతటి భారీ కార్యక్రమం నిర్వహించలేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. మరికొద్దిరోజుల్లో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తుండగా, టీడీపీ ముందస్తుగానే ప్రజల్లోకి వెళ్లి ఒక విడత ప్రచారం పూర్తిచేసినట్లుగా




భావించాలని అంటున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతోపాటు ప్రజలతో నేరుగా కనెక్ట్ అయ్యే అవకాశం కలిగిందని అంటున్నారు. మరోవైపు కూటమి ప్రభుత్వంలో టీడీపీ సొంతంగా నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రభుత్వంలో మూడు పార్టీలు ఉన్నప్పటికీ టీడీపీ సొంతంగా ఈ కార్యక్రమం నిర్వహించింది. అయినప్పటికీ ఎక్కడా మిత్రపక్షాల మనోభావాలను ప్రభావితం చేసేలా పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయంగా పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో 40 రోజుల పాటు ప్రభుత్వ పెద్దలు ప్రజల్లో ఉన్నప్పటికీ ఎక్కడా నిరసన స్వరాలు వినిపించకుండా కార్యక్రమం సాగడం కూడా ప్రభుత్వానికి సానుకూల సంకేతంగా వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తానికి నాలుగు కోట్ల ఓటర్లను పలకరించేలా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ముద్దులొలికే కృష్ణుడు, రాధలతో.. కొణిదెల ఇంట ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- కుమార్తె క్లీంకార, కవలలతో కలిసి చరణ్ దంపతుల ప్రత్యేక పూజలు
- చిన్ని కృష్ణుడు, రాధల వేషాల్లో ఆకట్టుకున్న చిన్నారులు
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వేడుకల ఫొటోలు



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన కొణిదెల దంపతుల నివాసంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి. ఈ పర్వదినం సందర్భంగా వారు తమ కుమార్తె క్లీంకార, కవల పిల్లలతో పాటు కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ ఇంటిని పండుగ వాతావరణం ఉట్టిపడేలా అందంగా అలంకరించారు. ఈ వేడుకల్లో చిన్నారులను చిన్ని కృష్ణుడు, రాధల రూపంలో ముస్తాబు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా క్లీంకారాతో పాటు శివ్ రామ్, అన్వీరలు తమ ముద్దులొలికే వేషధారణలతో సందడి చేశారు. భక్తిభావంతో కూడిన ఈ పూజా కార్యక్రమంలో కుటుంబ సభ్యులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకోగా, అవి ప్రస్తుతం వైరల్‌గా మారాయి. చిన్నారుల క్యూట్ లుక్స్‌పై మెగా అభిమానులు, నెటిజన్లు ఆనందం వ్యక్తం చేస్తూ కామెంట్లు పెడుతున్నారు. కుటుంబ సమేతంగా చరణ్ దంపతులు పండుగను జరుపుకోవడంపై ప్రశంసలు కురిపిస్తు న్నారు. కొణిదెల ఇంట జరిగిన ఈ జన్మాష్టమి సంబరాలు, దైవిక వాతావరణంలో కుటుంబసభ్యులందరినీ ఒకచోట చేర్చి ఆనందాన్ని నింపాయి.

## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం.. జలదిగ్బంధంలో ఎయిర్‌పోర్ట్

- దేశ రాజధానిలో భారీ వర్షపాతం నమోదు
- విమాన సేవలకు తీవ్ర అంతరాయం, 400కు పైగా ఫ్లైట్స్ ఆలస్యం
- 9 విమానాలను జైపూర్, లక్నో, అహ్మదాబాద్‌కు దారి మళ్లింపు
- ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేసిన ఇండిగో, ఎయిర్ ఇండియా
- ఢిల్లీకి రెడ్ అలర్ట్ ప్రకటించిన భారత వాతావరణ శాఖ (IMD)



దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం భారీ వర్షం ముంచెత్తింది. ఈ కుండపోత వర్షం కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమయమైంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, పలు విమానాలను ఇతర నగరాలకు దారి మళ్లించారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలోని పలు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ ప్రభావంతో మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల మధ్యలో దాదాపు తొమ్మిది విమానాలను దారి మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, మరో నాలుగు లక్నోకు, ఒకటి అహ్మదాబాద్‌కు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24 డేటా ప్రకారం, 400కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో రోజుకు 1,300కు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమాన సర్వీసులపై ప్రభావం పడిందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు వేర్వేరుగా ప్రకటించాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నెమ్మదిగా ప్రయాణం సాగుతున్నందున, ప్రయాణానికి అదనపు సమయం కేటాయించుకోవాలని ఇండిగో కోరింది. ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడిందని, తాజా సమాచారం కోసం ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం విజ్ఞప్తి (జీఎంఆర్) చేసింది. నీటిని తొలగించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్ర వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### కొండా సురేఖ శాఖలు రేవంత్ ఖాతాలోకి.. జీవో జారీ

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన కొండా సురేఖ ఉద్వాసన ఎపిసోడ్‌లో కీలకమైన పరిపాలనాపరమైన పరిణామం చోటుచేసుకుంది. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన సిఫారసుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదముద్ర వేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 164(1) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సురేఖను మంత్రివర్గం నుంచి తొలగిస్తూ గవర్నర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిణామం వెంటనే అమలులోకి రావడంతో, కొండా సురేఖ నిర్వర్తిస్తున్న దేవదాయ, అటవీ మరియు పర్యావరణ శాఖల బాధ్యతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వీకరించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేస్తూ జీవో నంబర్ 128తో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. తదుపరి మంత్రివర్గ విస్తరణ లేదా శాఖల పునర్విభజన జరిగే వరకు ఆయా శాఖల పర్యవేక్షణ బాధ్యతలు సీఎం రేవంత్ వద్దే ఉండనున్నాయి. సురేఖ బర్తరఫ్‌తో తెలంగాణ రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. కేబినెట్‌లో ఇప్పటికే ఖాళీగా ఉన్న స్థానాలతో పాటు ఇప్పుడు సురేఖ ప్రాతినిధ్యం వహించిన స్థానం కూడా ఖాళీ అవ్వడంతో మొత్తం మూడు మంత్రి పదవులు అందుబాటులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలోనే కేబినెట్ విస్తరణ, ప్రక్షాళనపై దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది.

కాకతీయ ప్రకాశమ్
3
05 శనివారం
సెప్టెంబరు
2026



## సేవాలాల్ మహరాజ్ ఆలయానికి స్థలం కేటాయించండి: నేషనల్ కమిషన్ షెడ్యుల్ ట్రైబ్స్ మెంబర్ కు పాండు నాయక్ వినతి

**విజయపురిసౌత్: కాకతీయ ప్రతినిధి, సెప్టెంబర్ 4..** విజయపురిసౌత్ లోని సేవాలాల్ కీమాలాల్ జంక్షన్ వద్ద శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని నంగారాభేరి బంజారా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు,ఆలయ ధర్మకర్త కంరంటోత్ పాండు నాయక్ శుక్రవారం హైదరాబాద్ లో నేషనల్ కమిషన్ షెడ్యుల్ ట్రైబ్స్ మెంబర్ డా.జటావాత్ హ్యూసేన్ నాయక్ ను కలిసి విన్నవించుకున్నారు.సేవాలాల్ మహరాజ్ ఆలయం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలని జూన్ 19 న ఢిల్లీ లో కమిషన్ చైర్మన్ ను కలిసి విన్నవించుకున్నట్లు తెలిపారు.రెవిన్యూ,కలెక్టర్ కార్యాలయానికి సమస్యను పరిష్కరించాలని కమిషన్ కోరినట్లు పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టనందున కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెలలో సివిల్ కోర్ట్ నిర్వహించి జిల్లా అధికారుల సమక్షంలో సమస్యను పరిష్కరిస్తారని పాండు నాయక్ తెలిపారు.

# సంపాదకీయమ్

## రీజన్స్ ఓకే...పవన్ రికార్డు !

కారణాలు ఏవైనా కూడా జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక కొత్త రికార్డునే నెలకొల్పారని అంటున్నారు. ఆయన వరసగా కేబినెట్ భేటీలకు గైర్ హాజరు అవుతూండడం తాజాగా గురువారం మీటింగులో కూడా కొనసాగింది. అఫ్ కోర్స్ పవన్ కేరళంలో ప్రకృతి ఆయుర్వేద చికిత్సను తీసుకుంటున్నారు. అయితే దీని కంటే ముందు కూడా కొన్ని మంత్రి వర్గ సమావేశాలకు పవన్ దూరంగా ఉన్నారు. అంతకు ముందు సమావేశాలకు వచ్చినా జ్వరం ఇతర కారణాలతో మధ్యలోనే వెళ్ళిపోవడం జరిగింది. మొత్తంగా చూస్తే గడచిన రెండేళ్ళలో టీడీపీ కూటమి ప్రభుత్వం నిర్వహించిన దాదాపుగా 50 దాకా మంత్రి వర్గ సమావేశాలలో పవన్ అరడజన్ కి పైగానే గైర్ హాజరు అయినట్లుగా చెబుతున్నారు.

ఇప్పటిదాకా చూస్తే కనుక : ఇక ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ 3 వరకూ చూస్తే కనుక 15 దాకా కేబినెట్ సమావేశాలు జరిగితే పవన్ కేవలంఅందులో కొన్ని మాత్రమే హాజరయ్యారని అంటున్నారు. అంటే 11 సమావేశాలు ఆయన అటెండ్ కాలేదనే చెబుతున్నారు. అయితే ఆయన తరచూ అనారోగ్యం బారిన పడుతున్నందువల్ల ఈ విధంగా జరుగుతోంది అని అంటున్నారు. ఇక ఇటీవల చూస్తే ముంబైలో ఒక ఆసుపత్రిలో పవన్ తన భుజానికి ఆపరేషన్ చేయించుకున్నారు. ఆ భుజం నొప్పి ఇంకా తగ్గకపోవడంతో ఆయన కేరళం వెళ్లారు అన్నది తెలిసిందే.

వ్యూహాత్మక ధోరణినా : అయితే పవన్ గైర్ హాజర్ వ్యూహాత్మకమా అన్నది రాజకీయ విశ్లేషకుల అంచనాగా ఉంది. పవన్ లో అసంతృప్తి ఏమైనా ఉందా అన్నది కూడా చర్చించేవారు ఉన్నారు. ఎందుకంటే కలెక్టర్ల సదస్సుని ప్రతీ మూడు నెలలకు ఒక మారు కూటమి ప్రభుత్వం వచ్చాక నిర్వహిస్తూ వస్తోంది. రెండు రోజుల పాటు జరిగే ఈ మీటింగ్స్ కి పవన్ మొదట్లో హాజరయ్యేవారు. తరువాత పెద్దగా వెళ్ళింది లేదని కూడా అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. వీటి సంగతి పక్కన పెడితే ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఉన్నాయి కాబట్టి రావడం లేదన్న రీజన్ ఓకే కానీ ఒక కేబినెట్ లో కీలక మంత్రి అందునా ఉప ముఖ్యమంత్రి ఇలా తరచూ గైర్ హాజరు కావడం అంటే కొంత చర్చ జరిగే అవకాశం ఉంటుంది కదా అని అంటున్నారు. పైగా గతంలో ఎప్పుడైనా ఇలా జరిగిందా అంటే అరుదైన సందర్భాలలో తప్పించి జరగలేదని అంటున్నారు. నిజానికి పవన్ గైర్ హాజరు అన్నది ఒక స్పెషల్ విషయంగా చూసినా ఇదే విధంగా ఎవరైనా గైర్ హాజరు అయితే మాత్రం అది రాజకీయంగా చర్చగానే ఉంటుందని అంటారు. ఒక పార్టీలో ఉంటూ ఆ పార్టీ తరఫున మంత్రి అయిన వారు కూడా గైర్హాజర్ అయితే కూడా రాజకీయంగా చిలవలు పలవలు అల్లుతారు అని అంటున్నారు. కానీ ఇక్కడ పవన్ వేరే పార్టీ అధినేత. దాంతో ఈ రాజకీయ చర్చలు మరింత ఎక్కువగానే జరుగుతాయని అంటున్నారు. అయితే కూటమి ఐక్యంగా ఉంది అనడానికి పవన్ గైర్ హాజరుని సైతం కూటమి సానుకూల దృక్పథంతోనే చూస్తూ ఆయన హెల్త్ ఇష్యూస్ మీద కన్ సెర్న్ చూపిస్తోంది అని అంటున్నారు. మొత్తానికి పవన్ సెప్టెంబర్ 10న కేరళం నుంచి ఆరోగ్యవంతులై వస్తారని అంటున్నారు. ఆ తరువాత ఇదే నెలలో మరో కేబినెట్ మీటింగ్ జరగనుంది. దానికైనా హాజరు అవాలని కోరుకుంటున్నారు అంతా.

## ద్రవ్యోల్బణం, లిక్విడిటీ ఒత్తిడి.. రెపో రేటు పెంపునకు సిద్ధమవుతున్న ఆర్బీఐ?

- ఏప్రిల్ 2027 నాటికి రెపో రేటును 6 శాతానికి పెంచే అవకాశం
- మార్కెట్లలో పేరుకుపోయిన అదనపు నగదు ప్రవాహంతో విధానపరమైన సవాళ్లు
- పెరుగుతున్న ద్రవ్యోల్బణ ఒత్తిళ్లతో ఆర్బీఐపై పెరుగుతున్న ఒత్తిడి
- త్వరలో ద్రవ్య విధానాన్ని కఠినతరం చేసే దిశగా ఆర్బీఐ అడుగులు

భారత ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న సంక్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రెపో రేటును ఏప్రిల్ 2027 నాటికి 6 శాతానికి పెంచే అవకాశం ఉందని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ బంధన్ ఏఎంసీ తన నివేదికలో అంచనా వేసింది. మార్కెట్లలో పేరుకుపోయిన అదనపు నగదు లభ్యత (లిక్విడిటీ), పెరుగుతున్న ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల నేపథ్యంలో స్థిరమైన ద్రవ్య విధానాన్ని రూపొందించేందుకు ఈ పెంపు అవసరమని నివేదిక శుక్రవారం స్పష్టం చేసింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఒకవైపు, విదేశీ పెట్టుబడుల రూపంలో భారీగా వస్తున్న రూపాయి నిధుల వల్ల ఏర్పడిన అదనపు లిక్విడిటీ మరోవైపు.. ఈ రెండింటి మధ్య భారత ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ ఇన్వెస్టర్లు సంక్లిష్టమైన వాతావరణాన్ని ఎదుర్కొంటున్నారని నివేదిక విశ్లేషించింది. ఈ అదనపు నగదు ప్రవాహం కారణంగా ఓవర్‌నైట్ వడ్డీ రేట్లు, ఆర్బీఐ పాలసీ రేటు కంటే చాలా తక్కువ స్థాయికి పడిపోయాయని తెలిపింది. ఈ అసమతుల్యతను సరిదిద్దడానికి ఆర్బీఐ త్వరలోనే రంగంలోకి దిగాల్సి ఉంటుందని పేర్కొంది. ఈ పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకురావడానికి ఆర్బీఐ ఎంత వేగంగా చర్యలు తీసుకుంటుందన్న దానిపైనే భవిష్యత్తు ఆధారపడి ఉందని నివేదిక అభిప్రాయపడింది. ఓవర్‌నైట్ రేట్లను తిరిగి పాలసీ రేట్లతో అనుసంధానించడం, మధ్యకాలికంగా ఉన్న అదనపు లిక్విడిటీని తగ్గించడం, ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని రెపో రేటు పెంపుపై ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) నిర్ణయం తీసుకోవడం వంటి చర్యలు ఉంటాయని అంచనా వేసింది. ఎఫ్ఎక్స్ స్వాప్స్, ఎంఎస్ఎస్ బాండ్లు, ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ (ఓఎంఓ) అమ్మకాలు, అవసరమైతే నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్) పెంపు వంటి చర్యలను మార్కెట్ వర్గాలు ఆశిస్తున్నాయని తెలిపింది.

## పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

- సమస్యలు తీర్చాలని గ్రామస్తుల విన్నపం
- గ్రామంలో తిరుగుతూ మౌలిక వసతులను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే



**గుడ్లూరు(కాకతీయ డివిజన్ ప్రతినిధి) సెప్టెంబర్ 4:** మండలంలోని చెమిడిదపాడు గ్రామంలో కలెక్టర్ రాజాబాబు గురువారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామస్తులతో సమావేశమై, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.కలెక్టర్ తోపాటు జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి,ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ మరియు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.గ్రామస్తుల నుంచి అర్జీలు స్వీకరించారు.శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే తదితరులు గ్రామంలో కాలినడకన తిరిగి మౌలిక వసతులను పరిశీలించడంతో పాటు సమస్యలు అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో చెత్త సేకరణ,ఓవర్ హెడ్ ట్యాంకు,పంట కాలువలు, ఉపాధి హామీ పథకం పనులు,అసంపూర్తిగా ఉన్న స్కూల్ భవనం,అంగన్వాడీ కేంద్రం, ఎలికేరు వాగును పరిశీలించారు.ఈ సందర్భంగా చెరువు సమీపంలో ఎలికేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరారు.అలాగే గ్రామం మధ్యలో గుండా వెళ్లే పంట కాలువలను కాంక్రీట్ తో నిర్మించాలని కోరారు.50 సంవత్సరాల నుంచి అటవీ భూములలో ఇళ్లు కట్టుకుని ఉంటున్నామని,తమకు ప్రత్యామ్నాయంగా స్థలం కేటాయించాలని ఎస్సీ, ఎస్టీ కాలనీల వాసులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరిస్తామని కలెక్టర్ రాజాబాబు హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ సమస్యలు తెలుసుకోవడం,వాటి పరిష్కారమే లక్ష్యంగా నియోజకవర్గంలో ఇప్పటి వరకు నాలుగు మండలాలలో పల్లెనిద్ర కార్యక్రమం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టితో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పారు.25 లక్షలతో చెమిడిదపాడు చెరువును అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున, మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ టిడిపి అధ్యక్షుడు వర్ధినేని వెంకటరావు, క్లస్టర్ ఇంచార్జ్ చిత్తారి మల్లికార్జున, గ్రామ నాయకులు కారసాల శ్రీను, రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు కారసాల బ్రహ్మనాయుడు, చిత్తారి శ్రీను, మండల స్థాయి నేతలు పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటీలో ప్రకాశం విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ



**కందుకూరు(కాకతీయ డివిజన్ ప్రతినిధి) సెప్టెంబర్ 4:** నేటి డిజిటల్ యుగంలో సైబర్ భద్రత పై అవగాహనతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల లో నిర్వహించిన మూడు రోజుల సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్ వర్క్‌షాప్ శుక్రవారం విజయవంతంగా ముగిసింది.హైదరాబాద్‌కు చెందిన టీచ్ పీక్ సంస్థతో అనుబంధం కలిగిన సైబర్ సెక్యూరిటీ నిపుణులు పి. కార్తీక్ కుమార్ విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ,ఎథికల్ హ్యాకింగ్, నెట్‌వర్క్ సెక్యూరిటీ,వెబ్ అప్లికేషన్ సెక్యూరిటీ,పెనిట్రేషన్ టెస్టింగ్ తదితర అంశాలపై సిద్ధాంతంతో పాటు హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ అందించారు.మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విలువైన అవగాహనతో పాటు ప్రాక్టికల్ అనుభవాన్ని సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించడమే మా లక్ష్యం అని తెలిపారు.తరగతి గది బోధనకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించే ఇలాంటి శిక్షణా కార్యక్రమాలకు కళాశాల ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంది అని తెలిపారు.ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, అకడమిక్స్‌తో పాటు ఆధునిక టెక్నాలజీలపై అవగాహన,ప్రాక్టికల్ అనుభవం ఉన్నప్పుడే విద్యార్థులు పోటీ ప్రపంచంలో విజయవంతంగా రాణించగలరన్నారు. ఇటువంటి వర్క్‌షాప్‌లు వారి భవిష్యత్ కెరీర్‌కు బలమైన పునాది వేస్తాయన్నారు.సీఎస్ఈ (సీఎస్) విభాగాధిపతి డా. కె. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, సైబర్ సెక్యూరిటీ నేటి అవసరం మాత్రమే కాదు భవిష్యత్ ప్రపంచానికి అత్యంత కీలకమైన రంగం. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు బాధ్యతాయుతమైన డిజిటల్ ప్రొఫెషనల్స్‌గా ఎదిగేందుకు అవసరమైన అవగాహనను పొందారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదలతో ఏమి తోచక వైసీపీ నాయకులు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారు: శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి

**మార్కాపురం, కాకతీయ** శుక్రవారం నాడు మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి గారు మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదలతో ఈ ప్రాంత ప్రజలు పండుగ చేసుకుంటున్నారని కానీ వైసీపీ నాయకులు ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని చివరకు తెలంగాణ నాయకులతో కుమ్మక్కై ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని గతంలో రాయలసీమకు నీటి విడుదల చేసినప్పుడు తాము ఎంతో సంతోషమని కారణం ఆ ప్రాంతం కూడా వెనుకబడి ఉండటమేనని కానీ దేశంలో అత్యంత వెనుకబడిన ఈ మార్కాపురం జిల్లా త్రాగునీటి కొరకు ముందు చూపుతో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి మా నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నేటి విడుదల చేస్తున్నారని దీనితో 23 లక్షల మంది గొంతు తడి ఆరుతుందని ఇది గమనించకుండా దీనిపై కూడా వైసిపి నాయకులు రాజకీయం చేస్తున్నారని అన్నారు. ఇకనైనా ఈ ప్రాంత ప్రజలు ఎవరు అభివృద్ధి చేస్తున్నారు గమనించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిన్న క్యాబినెట్ కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా నూతన కలెక్టరేట్ నిర్మాణం కోసం 20.20 ఎకరాలను కేటాయించిందని త్వరలోనే కలెక్టరేట్ ని కూడా నిర్మిస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనకు మధ్య స్పష్టమైన తేడాను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై ఎమ్మెల్యే గారు స్పందిస్తూ, ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలుసని, అభివృద్ధి, సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలు స్వయంగా గమనిస్తున్నారని అన్నారు. కేవలం రాజకీయ విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరని పేర్కొన్నారు. మార్కాపురం ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కందుల నారాయణరెడ్డి గారు తెలిపారు. ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన వెలుగొండ ప్రాజెక్టు పూర్తితో మార్కాపురం ప్రాంతంలో సాగు, తాగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గారు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో పార్టీ శ్రేణులు చురుగ్గా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల ఫలితాలు ప్రజలకు అందేలా సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ ప్రెస్ మీట్ లో మార్కాపురం తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.




## వెలుగొండ నీటి విడుదలతో పల్లెల్లో మారుతున్న రాజకీయ చిత్రం

### 30 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక...

ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి వేచి చూస్తున్నా వెలుగొండ ప్రాజెక్టు ద్వారా నీటి విడుదల చేయడంతో పార్టీలకతీతంగా, కులాలకతీతంగా , గ్రామాలకతీతంగా ప్రతి గ్రామంలో ఎక్కడ చూసినా వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదల గురించి చర్చించుకుంటున్నారు. ఎక్కడ చూసిన ప్రజల్లో ఉత్సాహభరిత వాతావరణం మరియు ఆనందోత్సవాలు వెల్లి విరుస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మరియు మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి గారు వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదలకు చేసిన కృషిని చర్చించుకుంటున్నారు. వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదల తో ఆకర్షితులై మార్కాపురం నియోజకవర్గంలో కొనకనమిట్ల మండలంలోని నాగరాజు కుంట గ్రామంలో ఎస్సీ పాలానికి చెందిన 30 కుటుంబాలు మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి గారి సమక్షంలో వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో శేషం బక్కయ్య గారు, శేషం రోశయ్య గారు శేషం చిన్నయ్య గారు శేషం జకరయ్య గారు శేషం గురవయ్య గారు శేషం యేసయ్య గారు శేషం ఇర్మియ గారు శేషం రాంబాబు గారు శేషం కొండయ్య గారు శేషం ఏబేలు గారు కొమ్ముల లక్ష్మయ్య గారు శేషం యేసయ్య గారు ఉప్పలపాటి పెద్ద వజ్రయ్య గారు ఉప్పలపాటి జన వజ్రయ్య గారు ఉప్పలపాటి ఇజ్రాయిల్ గారు కొమ్ముల అనోకు గారు ఉప్పలపాటి ఏసురత్నం గారు ఉప్పలపాటి ఏసేబు గారు ఉప్పలపాటి మరియదాసు గారు శేషం లక్ష్మయ్య గారు తదితరులు తమ కుటుంబాలతో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదలతో ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని ఈ ప్రాంతంలో ఇక వలసలకు తావు ఉండదని పండ్ల తోటలతో ఈ ప్రాంతం కలకలలాడుతుందని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మరియు స్థానిక మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి గారు చేసిన కృషిని గుర్తించి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి గారు మాట్లాడుతూ ఇచ్చిన మాట కట్టుబడి మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధించామని, వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదలతో ఈ ప్రాంతం సస్యశ్యామలం కాబోతుందని, హార్టికల్చర్ హబ్ ద్వారా ఈ ప్రాంత రైతులు ఎంతో లబ్ధి పొందుతారని, త్రాగునీటి కొరకు ఇంటింటికి పైప్ లైన్ సాధించామని త్వరలోనే దాన్ని పూర్తి చేసి నియోజకవర్గంలోని త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చేస్తామని అన్నారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన శాసనసభ్యులు వారికి ప్రజలు పూల వర్షం, తీన్మార్ లతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, నాగరాజు కుంట గ్రామస్తులు పాల్గొన్నారు.



## సామూహిక వరలక్ష్మీ వ్రతాలు





**ఉలవపాడు(కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 4:** ఉలవపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం నందు 4వ తేదీ శుక్రవారం కృష్ణాష్టమి మరియు శ్రావణ మాసం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 200 మంది మహిళా భక్తులు పాల్గొన్నారు.ప్రధాన అర్చకులు రంగనాదా చార్యులు,శ్రీనివాసా చార్యులు,అనిరుధ్ ఆచార్యులు,గ్రామ పురోహితులు చంద్ర మౌళీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిపించారు.గోకులాష్టమి సందర్భంగా స్వామి వారికి చందనంతో విశేషాలంకారం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వి రంగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకాశంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కందుకూరు(కాకతీయ డివిజన్ ప్రతినిధి) సెప్టెంబర్ 4 :** శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మికత, సంప్రదాయం, విద్యార్థుల ఉత్సాహం కలగలిసి కనులపండుగగా సాగాయి. కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో లెమన్ అండ్ స్పూన్ రేస్,మ్యూజికల్ చెయిర్స్,టగ్ ఆఫ్ వార్, ఉట్టి కార్యక్రమం,కోలాటం తదితర పోటీలు సందడిగా జరిగాయి. ముఖ్యంగా కొత్తగా కళాశాలలో చేరిన ఫ్రెషర్స్ ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.కోలాటం ప్రదర్శన ప్రేక్షకులను అలరించగా,ఉట్టి కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులు, కళాశాల శ్రేయోభిలాషులందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుడు జ్ఞానం, ధైర్యం, నాయకత్వం, ధర్మం, సమయస్ఫూర్తికి ప్రతీక అన్నారు.ప్రతి విద్యార్థి ఆయన జీవితంలోని విలువలను ఆదర్శంగా తీసుకుని విద్యతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని,నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేసే గొప్ప వేదికలన్నారు.విద్యతో పాటు సంస్కారాలను అందించడమే ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల లక్ష్యం అని తెలియజేశారు. ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర వికాసానికి ఇలాంటి సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి విద్యార్థి ఉత్సాహంగా పాల్గొనడం ఆనందదాయకం అని పేర్కొన్నారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. అకడమిక్ ఇన్‌చార్జి మీరవలి, డా. కె. పవని, డా. ఎస్.కె. సురియా షిహాబ్, డా. జి. ప్రసాద్ తో పాటు ఎస్ ఒ హెచ్ విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి సందర్భంగా బెంగుళూరులో బుర్రా ప్రత్యేక పూజలు



**కందుకూరు(కాకతీయ డివిజన్ ప్రతినిధి) సెప్టెంబర్ 4. :** నందగోపాలుడు మురారి శ్రీకృష్ణ భగవాన్ జన్మదినం కృష్ణాష్టమి సందర్భంగా బెంగుళూరులో బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెంగళూరులోని శ్రీ కృష్ణ టెంపుల్ గరుడచర్పల్య లో పూజా కార్యక్రమంలో కుమారుడు లక్ష్మీ నారాయణతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలందరికీ శ్రీకృష్ణుని ఆశీస్సులు నిండుగా మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వెలుగొందాలని రాధా సమేత శ్రీ కృష్ణుని వేడుకున్నారు.

## మద్యం మత్తులో మహిళపై అత్యాచారయత్నం.. కామాంధుడికి బుద్ధి చెప్పిన వీధికుక్క.. సీసీటీవీలో రికార్డైన షాకింగ్ దృశ్యం!

తమిళనాడులోని కోయంబత్తూరులో జరిగిన ఓ ఘటన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మతిస్థిమితం లేని మహిళపై ఓ మైనర్ బాలుడు లైంగిక దాడికి ప్రయత్నించగా, వీధికుక్క అడ్డుకుని ఆమెను కాపాడింది. విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ శునకం చర్య, అక్కడే ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డ్ కావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, ఆ శునకంపై ప్రశంసల వర్షం కురిపిస్తోంది. వివరాల్లోకి వెళితే.. కోయంబత్తూరు సమీపంలోని తుడియలూరు వద్ద ఉన్న రైల్వే ఓవర్‌బ్రిడ్జి సర్వీస్ రోడ్డులో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. మతిస్థిమితం లేని ఓ మహిళ రోడ్డు పక్కన వీధికుక్క దగ్గర కూర్చుని ఉంది. అదే సమయంలో, మద్యం మత్తులో ఉన్న 17 ఏళ్ల బాలుడు అక్కడికి వచ్చాడు. మొదట ఆ కుక్కను అక్కడి నుంచి తరిమేందుకు ప్రయత్నించాడు. ఆ తర్వాత మహిళపై లైంగిక దాడికి ఒడిగట్టడంతో ఆమె గట్టిగా కేకలు వేసింది. ఆమె అరుపులు విన్న వెంటనే ఆ కుక్క స్పందించింది. అది ఒక్కసారిగా ఆ బాలుడిపై దాడి చేసి, అతని కాళ్లను కరిచింది. దాని దాడికి భయపడిన నిందితుడు అక్కడి నుంచి పరుగులు పెట్టగా, అది అతడిని కొంత దూరం వరకు తరిమింది. ఈ దృశ్యాలన్నీ సమీపంలోని సీసీటీవీ కెమెరాలో స్పష్టంగా నమోదయ్యాయి.

## ప్రత్యేక ఆలోచన





2016 లో కొత్త పేట జలగం రామారావు మెమోరీ హై స్కూల్ నందు డిప్యూటీషన్లో నియమించడం జరిగింది. అప్పుడు విద్యార్థుల్లో ఉన్న ఆసక్తి నైపుణ్యాలను గమనించి వారి తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి చీవీమీ పరీక్ష గురించి దానివల్ల విద్యార్థులకు కలిగే లాభాలా గురించి మాట్లాడ్డం జరిగింది. ఐదు సంవత్సరాల పాటు వారికి సంవత్సరానికి 12,000బ్యాంకు ఖాతాలో పడతాయని వివరించడం జరిగింది. విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించడంతో ఎన్.ఎం.ఎం.ఎస్ పోటీ పరీక్షల మోసం కోసం అప్పటి హెడ్మాస్టర్ గారైన సుధారాణి టీచర్ గారి అనుమతితో అను సహకారంతో స్కూల్లో పనిచేసే కొంతమంది ఉపాధ్యాయులను ఏర్పాటు చేసుకొని మేము అందరం కలిసి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తి సహకారం అందజేయడంతో సాయంత్రం వేళలో అదనపు తరగతులను తీసుకొని వారికి శిక్షణ ఇవ్వడం ప్రారంభించి పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసాం. జిల్లాస్థాయిలోనే జరగవు రామారావు మెమోరీ హై స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయిలో జరిగే ఎన్ఎంఎంఎస్ పరీక్షకు మొదటి స్థానంలో వచ్చారు...

**అలా ప్రారంభమైన ఎన్ఎంఎంఎస్ ప్రస్థానం :** ఇదే ఆలోచనలో విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించగా అందరూ కలిసి అన్ని పాఠశాలలో ఇది కొనసాగాలని ఆలోచన చేయ దంతో గత సంవత్సరం కన్వీనర్ గా నగర మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలలో ఎన్.ఎం.ఎస్ పరీక్ష గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మరింత మంది ఆ పరీక్షకు సమర్థమయ్యేలా చెయ్యడం జరిగింది.

VVIT **విశ్వవిద్యాలయ సేవలు మరువరానివి:** VVIT యూనివర్సిటీలో సహా ఆచార్యులుగా పని చేస్తున్న వీరాంజనేయులు గారిని రీజనింగ్ అనే సబ్జెక్ట్ చెప్పడానికి రిక్వెస్ట్ చేయగా ఆయన విద్యార్థుల ఆసక్తిని గమనించి ఉచితంగానే క్లాసులు నిర్వహించారు దానివల్ల అధిక స్థాయిలో విద్యార్థులకు మార్పులు వచ్చి జిల్లాలోనే ఎక్కువమంది ఎన్ఎంఎంఎస్ అర్హత సాధిస్తున్న విద్యార్థులుగా గుంటూరు జిల్లా మార్మోగింది. తద్వారా గత సంవత్సరం వివిఐటి యూనివర్సిటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ గారు, అకాడమిక్ దీని రాము గారు, శ్రీనివాస్ గారు ఆచార్యులు భక్తాసింగ్ గారు VVIT యూనివర్సిటీ నుంచి రీజనింగ్ సబ్జెక్టులో నిష్ణాతులైన దాదాపు 100 మంది విద్యార్థులను నగరంలోని ప్రతి పాఠశాలకు తరగతుల నిర్వహించేలాగా ఆదేశాలు జారీ చేశారు దానివల్ల విద్యార్థులకు నైపుణ్యాలు పెరగడమే గాక పోటీ పరీక్షల్లో ఎలా నెగ్గుకు రావాలో తెలిసింది. వీటన్నిటికీ కారణం ప్రారంభ దశలో విద్యార్థుల కు ప్రోత్సాహకాలు వస్తే వాటిని ఎలా అందిపుచ్చుకోవాలో ఆలోచించడమే.. తమిళనాడులో జరిగిన యూనివర్సిటీకి 5గురు విద్యార్థులతో ఎడ్యుకేషన్ ఎక్స్పో కి వెళ్లడం తెలివైన విద్యార్థుల జ్ఞానాన్ని పెంచాలనే సదుద్దేశంతో గత సంవత్సరం తమిళనాడులో జరిగిన ఎడ్యుకేషన్ సైన్స్ ఎక్స్పోకి విద్యార్థులను తీసుకెళ్లి అక్కడ జరిగే ప్రతి విషయాన్ని వివరంగా వివరించేలా చేయడం మరుపురాని విషయం.. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులు మట్టిలో మాణిక్యాలు ఆ మాణిక్యాన్ని వెలిగితే సానపడితే ప్రపంచ వ్యాప్తంగా వారి తెలివితేటలు విస్తృతంగా ఉపయోగపడతాయి. కాబట్టి నా విద్యార్థుల ప్రపంచవ్యాప్తంగా అన్య రంగాల్లో ముందుకెళ్లడానికి కావలసిన జ్ఞాన సంపదను ఉన్నత పాఠశాల నుండే అందెలా చెయ్యడం.

## 1వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ - 2026లో బాపట్ల జిల్లా పోలీస్ అధికారుల ప్రతిభ

1వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్--2026 పోటీలలో బాపట్ల జిల్లా పోలీస్ శాఖ అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ ప్రాంగణంలో ఘనంగా జరిగిన రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీలలో బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్. రాంబాబు విశేష ప్రతిభ కనబరిచారు. లాన్ టెన్నిస్ సింగిల్స్ విభాగంలో విజేతగా నిలిచి ప్రతిష్టాత్మక ట్రోఫీని కైవసం చేసుకున్నారు. శుక్రవారం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ని సీఐ ఆర్. రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ సీఐ రాంబాబును అభినందించి, సాధించిన మెడల్ తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన 1వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్-2026లో బాపట్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు లాన్ టెన్నిస్ సింగిల్స్ విభాగంలో ట్రోఫీని గెలుచుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, వివిధ పోలీస్ విభాగాల నుంచి ఎస్ఐ, ఆర్ఎస్ఐ, ఇన్‌స్పెక్టర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు మొత్తం 20 మందికి పైగా లాన్ టెన్నిస్ సింగిల్స్ విభాగంలో పోటీ పడ్డారని తెలిపారు. వారందరినీ అధిగమించి బాపట్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ విజేతగా నిలిచి ట్రోఫీని గెలుచుకోవడం జిల్లా పోలీస్ శాఖకు ఎంతో గర్వకారణమని కొనియాడారు.

# కొత్త పింఛన్లు పారదర్శకంగా మంజూరు చేస్తాం

### అర్హతే ప్రామాణికం.. రాజకీయాలకు తావు లేదు -- ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**(కాకతీయ) గుంటూరు సిటీ సెప్టెంబర్ 4:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అతి త్వరలో అర్హులైన వారందరికీ దశలవారీగా కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. పెన్షన్ మంజూరులో అర్హతే ప్రామాణికమని రాజకీయాలకు తావు లేదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలు స్వీకరించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ....లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని సానుకూలంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ప్రజా గ్రీవెన్స్‌లో కొత్త పింఛన్ల కోసం పెద్ద సంఖ్యలో అర్జీలు అందుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం అతి త్వరలో అర్హులైన వారందరికీ దశలవారీగా కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనర్హుల పేరుతో నిజమైన లబ్ధిదారులను పింఛన్ల జాబితా నుంచి తొలగించి, అధికార పార్టీకి చెందిన వారికి ప్రయోజనం చేకూరే విధంగా వ్యవహరించారని ఎమ్మెల్యే విమర్శించారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయ పక్షపాతం చోటుచేసుకోవడం వల్ల ఎంతో మంది అర్హులు నష్టపోయారని అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో మాత్రం సంక్షేమ పథకాల అమలులో “అర్హతే ప్రామాణికం” అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. పింఛన్ల మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యాలకు తావు ఉండదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పూర్తిస్థాయి పారదర్శకతతో పింఛన్లు అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమం విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ఒక్క లబ్ధిదారుడూ నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

# ఆరో తేదీ ఆదివారం “తెలుగులో చారిత్రక నవలలు” అంశంపై సాహితీ సభ




**(కాకతీయ )గుంటూరు సిటీ సెప్టెంబర్ 4.:** కేంద్ర సాహిత్య అకాడమీ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల ఆరో తేదీ ఉదయం 10 గంటల నుండి ఆదివారం తెలుగులో చారిత్రక నవలలు అంశంపై ఒకరోజు కార్యాల నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు స్థానిక నగరం పాలెం బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఆర్యవైశ్య హాస్టల్ నందు నిర్వహించే ప్రారంభ సమావేశంలో సాయిచకాడమీ ప్రాంతీయ కార్యదర్శి షణ్ముఖనంద, సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యులు వల్లూరు శివప్రసాద్, బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకృష్ణమూర్తి, సభ్యురాలు ఎం సాహితీ పాల్గొంటారన్నారు. మొదటి సమావేశానికి కవి రచయిత కోసూరి రవికుమార్ అధ్యక్షత వహిస్తారని అడవి బాపిరాజు చారిత్రక నవలలపై షేక్ రెహమానుద్దీన్, అనువాద చారిత్రక నవలలపై సూరి ప్రసాద్, నోరి నరసింహ శాస్త్రి చారిత్రక నవలల పై పిన్నమనేని మృత్యుంజయరావు పత్రాలు సమర్పిస్తారన్నారు. మధ్యాహ్నం భోజనం అనంతరం రెండవ సమావేశానికి డాక్టర్ సిహెచ్ సుశీలమ్మ అధ్యక్షత వహిస్తారని విశ్వనాథ సత్యనారాయణ, చారిత్రక నవలలపై కస్తూరి మురళీకృష్ణ, వర్తమాన కాలంలో చారిత్రక నవలల అంశంపై మారుతి పౌరోహితం, ముదిగొండ శివప్రసాద్ చారిత్రక నవలల అంశంపై ఎస్ జ్యోతి పత్రాలు సమర్పిస్తారని చెప్పారు నగరంలోని కవులు, రచయితలు, సాహితీవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా సాహిత్య అకాడమీ, బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# లక్ష గాజులతో విశేష అలంకారములో శ్రీ భ్రమరాంబ దేవి అమ్మవారి దర్శనం

### ఆలయ కళ్యాణ మండపంలో సామూహిక వరలక్ష్మి వ్రతములు



**(కాకతీయ) గుంటూరు సిటీ సెప్టెంబర్ 4:** శ్రావణమాస పర్వదినములలో భాగముగా శుక్రవారము శ్రీ భ్రమరాంబ దేవి అమ్మవారిని లక్ష గాజుల ప్రత్యేక అలంకారములో భక్తులు దర్శనం చేసుకున్నారు. శుక్రవారం ఉదయం గం.8:30 ఆలయ కళ్యాణ మండపంలో సాముహిక శ్రావణమాస వరలక్ష్మీ వ్రతములు ఉదయం గం. 8.00 లకు దేవస్థానం అర్చక స్వాములు వేదపండితులచే ఉచిత సాముహిక శ్రావణమాస వరలక్ష్మీ వ్రతములు జరిగాయి. అధిక సంఖ్యలో మహిళలు వరలక్ష్మీ వ్రతముల కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవస్థానము తరుపున పసుపు, కుంకుమ, జాకెట్ ముక్క మరియు అష్టలక్ష్మి దేవి రూపు అమ్మవారి ప్రసాదముగా ఉచితముగా భక్తులకు అందజేసిన్నారు. వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలకు దేవస్థాన అన్నప్రసాద భవనము నందు అన్నప్రసాదము స్వీకరించినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్, పాలకమండలి చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు తెలిపారు. పై వరలక్ష్మి వ్రతము కార్యక్రమంలో పాలకమండల్ ఛైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, పాలక మండలి సభ్యులు కంభంపాటి వెంకయ్య, కొమ్మూరి మల్లికార్జునరావు, బైరపనేని ధనలక్ష్మి, కొండ లత, ధూపాటి శివశంకర రావు, వుల్లం రాజేశ్వరి, బందారు మల్లేశ్వరి, వరికూటి వీర సుధాకరరావు, పాముదుర్తి నాగలక్ష్మి, ఎక్స్ అఫీషియల్ సభ్యులు పేటేటి ధన మహేశ్వర ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు.

# భారతదేశ హస్తకళల మరియు చేనేత వస్త్ర ప్రదర్శన




**(కాకతీయ) గుంటూరు సిటీ సెప్టెంబర్ 4:** భారతదేశ హస్తకళల మరియు చేనేత వస్త్ర ప్రదర్శన గుంటూరులో ప్రారంభంప్రారంభకులు మరియు ముఖ్య అతిథి:శ్రీ మొహమ్మద్ నశీర్ అహ్మద్ , ఎం.ఎల్.ఎ., గుంటూరు ఈస్భారతదేశ సంస్కృతిలో అంతర్భాగమైన చేనేత వస్త్రాలకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత వుండేది. భారతదేశ జాతి గర్వించదగిన కళారూపాలు నాటి ప్రభువుల ఆదరణ, ప్రోత్సాహంతో గొప్పగా విరజిల్లి నేటి నవీన జీవన స్రవంతిలో ప్రజలకు అందుబాటులోకి రాక ప్రజాదరణ కోల్పోవు చున్నారు. ఇటువంటి కళాకారులకు ప్రోత్సాహాన్ని అందించి కనుమరుగవుతున్న హస్త కళారూపాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చి కళాకారులకు జీనోపాధి కల్పించడం, వారి సంక్షేమం కోసం కృషి చేసే ప్రయత్నంలో భాగంగా హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ప్రారంభించబడింది విజయశ్రీ హ్యాండ్లూమ్ హ్యాండీక్రాఫ్ట్ ఆర్టిసన్ డెవలప్మెంట్ సొసైటీ.మన గుంటూరులో తేది 4.9.2026 నుండి తేది 21.10.2026 వరకు గుంటూరుగోల్డ్ లో 75కి పైగా స్టాల్స్ తో ప్రజాదరణ పొందుతుందని క్రాఫ్ట్ బజారు నిర్వాహకులు అశ్విన్ కుమార్ జైస్వాల్ అన్నారు. ఇంకా ఈ క్రాఫ్ట్ బజారు తేది. 21.10.2026 వరకు వుంటుందని, గుంటూరు ప్రజలు ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని అన్నారు. భారతదేశ హస్తకళల మరియు చేనేత వస్త్ర ప్రదర్శన ద్వారా దేశంలోని వివిధ నాగరికతలకు సంబంధించిన వస్తువులు తమ స్టాల్స్ లో అందుబాటులో వున్నాయని ఆయన అన్నారు.మా యొక్క ప్రదర్శనలో బెడ్ షీట్స్, కాటన్, సిల్క్ శారీస్, మంగళగిరి డ్రెస్ మెటీరియల్స్ శారీస్, కలంకారి బెడ్ షీట్స్, నర్సాపూర్ లేస్లు, వెంకటగిరి శారీస్, లక్నో మెటీరియల్ శారీస్, వరంగల్ ధర్రీస్, జైపూర్ బెడ్ షీట్స్, రాజస్థాన్ శారీస్, యుపి హ్యాండ్లూమ్స్ బెడ్ షీట్స్, చేనేత డోర్ కర్టెన్స్, పంచలోహ జ్యుయలరీ, ఉడెన్ స్టాండ్స్, మైసూర్ అగర్ బత్తి, ఆర్టిఫిషియల్ జ్యుయలరీ, పెరల్స్, కొండపల్లి కొయ్య బొమ్మలు, ఏటికొప్పాక లక్క బొమ్మలు, హైదరాబాద్ బంజారా ఎంబ్రాయిడరీ, జ్యూట్ బ్యాగులు, హైదరాబాద్ ముత్యాలు, వైట్ మెటల్ బొమ్మలు, బ్లాక్ మెటల్, వైట్ ఉడ్, రోజ్ ఉడ్, ప్యానల్స్, రుద్రాక్ష పూజ మాలలు, బెంగాల్ కాటన్ శారీస్, నార్త్ ఈస్ట్ డ్రై ఫ్లవర్ మరియు మగువల మనసు దోచే వస్త్ర కళారూపాలు, ఇంటికి అలంకరణ సామాగ్రి, చిన్నారులకు అలరించే అందమైన ఆటబొమ్మలు, ఇంకా ఎన్నో వెరైటీలు కలవు.ఇట్లు(అశ్విన్ కుమార్ జైస్వాల్)సెక్రటరీ

## 8 ఏళ్లుగా నడిపిన బస్సుకు డ్రైవర్ చివరి ముద్దు.. వైరల్‌గా మారిన ఎమోషనల్ వీడ్కోలు!

18 ఏళ్లుగా డ్రైవర్‌గా విధులు.. అందులో ఒకే బస్సును ఎనిమిదేళ్ల పాటు నడిపారు. రోజూ ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చిన ఆ బస్సుతో చివరి రోజు మాత్రం భావోద్వేగంగా వీడ్కోలు తీసుకున్నారు కేరళకు చెందిన పాల్ కురియన్. బస్సు వద్దకు వెళ్లి దానికి ముద్దుపెట్టి మరీ వీడ్కోలు చెప్పిన దృశ్యం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**8 ఏళ్ల అనుబంధం..** కేరళ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (కేఎస్ఆర్‌టీసీ)లో పాల్ కురియన్ 18 ఏళ్లుగా డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. గత ఎనిమిదేళ్లుగా ఇడుక్కి-కుమిలి మార్గంలో ఒకే బస్సును నడుపుతున్నారు. చివరి రోజు విధులు ముగించుకుని వెళ్లే ముందు.. ఆ బస్సు వద్దకు వెళ్లి దానిని ఆప్యాయంగా ముద్దుపెట్టి వీడ్కోలు చెప్పారు. ఈ దృశ్యాలను ఆయన సహోద్యోగులు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారాయి.

**సీఎం కూడా స్పందించారు..** పాల్ కురియన్ అధికారికంగా అక్టోబర్ 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. అయితే మంగళవారమే ఆయన చివరి పని రోజు. ఆ తర్వాత రిటైర్మెంట్ వరకు సెలవులో ఉండనున్నారు. బస్సుకు పాల్ ఇచ్చిన వీడ్కోలు వీడియో కేరళ ముఖ్యమంత్రి దృష్టికి కూడా వెళ్లింది. బస్సుకు గౌరవంగా వంగి వీడ్కోలు చెప్పిన పాల్ అభిమానం తనను కదిలించిందని సీఎం పేర్కొన్నారు. పాల్ లాంటి వేలాది కేఎస్ఆర్టీసీ ఉద్యోగుల అంకితభావమే రాష్ట్ర ప్రజా రవాణాకు బలమని అన్నారు.

## ‘ఇంటింటికీ తెలుగుదేశం’ప్రచారం

### ప్రజల నుండి సమస్యలు తెలుసుకొని అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించిన.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు







**కాకతీయ వినుకొండ** పట్టణంలోని 18 వ వార్డులో ఇంటింటికీ తెలుగుదేశం' ప్రచారశీ లో భాగంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు పాల్గొని వార్డులో ప్రచారం నిర్వహించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొని, వాటిలోని ప్రతి ఇంటింటికీ తిరుగుతూ వాళ్లకు యోగక్షేమాలు కనుక్కొని వాళ్లకు వచ్చిన సంక్షేమ పథకాలను తెలుసుకొని రానివారికి వారికున్న సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ అభివృద్ధి పథకాల కార్యక్రమాలను వివరిస్తున్నారు. ఎమ్మెల్యే జీవికి పెద్ద ఎత్తున మహిళలు పూలతో హారతులు ఇచ్చి స్వాగతం పలికారు ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ.రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పనుల గురించి ప్రజలకు వివరంగా వివరించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రచారంలో జీడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కిన మల్లికార్జునరావు బొంకూరి రోశయ్య పివి సురేష్ గట్టుపల్లి శ్రీనివాసరావు మోటమర్రి నరసింహారావు పెండ్యాల శ్రీనివాసరావు అచ్యుత కోటేశ్వరరావు పువ్వాడ కృష్ణ కోట సుధాకర్ గణేష్ షమీం ఖాన్ రియల్ ఎస్టేట్ జానీ కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## సైబర్ మోసగాళ్ల కొత్త ఎత్తుగడ.. స్కాలర్‌షిప్ పేరుతో వల

### విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి.. వ్యక్తిగత, బ్యాంకు వివరాలు, ఓటీపీలు వెల్లడించొద్దు



**బాపట్ల,,సెప్టెంబర్ 4,, కాకతీయ:** స్కాలర్‌షిప్‌ల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ సూచించారు. ఈ మేరకు విద్యార్థులు, తల్లిదండ్రులను అప్రమత్తం చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన స్కాలర్‌షిప్‌లకు విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్న సందర్భాన్ని సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుని మోసాలకు పాల్పడుతున్నారని ఎస్పీ తెలిపారు. విద్యార్థులు లేదా తల్లిదండ్రులకు ఫోన్ చేసి తాము స్కాలర్‌షిప్ విభాగం, విద్యాసంస్థ లేదా ప్రభుత్వ శాఖ నుంచి మాట్లాడుతున్నట్లు పరిచయం చేసుకుని, స్కాలర్‌షిప్ మంజూరైందని లేదా నగదు ఖాతాలో జమ చేయడానికి కొన్ని వివరాలు అవసరమని నమ్మిస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం/డెబిట్ కార్డు వివరాలు, పిన్, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ వంటి వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. స్కాలర్‌షిప్ దరఖాస్తు లేదా ధ్రువీకరణ పేరుతో అనుమానాస్పద లింకులు పంపి నకిలీ వెబ్‌సైట్లలో వివరాలు నమోదు చేయించడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయించడం వంటి ప్రయత్నాలు కూడా చేయవచ్చని తెలిపారు. స్కాలర్‌షిప్ పొందేందుకు ముందుగా కొంత మొత్తాన్ని చెల్లించాలని, రిజిస్ట్రేషన్ లేదా ఇతర రుసుముల పేరుతో నగదు పంపాలని ఎవరైనా కోరితే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్కాలర్‌షిప్‌కు సంబంధించిన సమాచారం కోసం ఎవరైనా ఫోన్ చేసినప్పుడు వారి మాటలను మాత్రమే నమ్మకుండా, సంబంధిత విద్యాసంస్థ లేదా అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా సమాచారం నిజమో కాదో నిర్ధారించుకోవాలని తెలిపారు. గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, వాట్సాప్ సందేశాలు, అనుమానాస్పద లింకుల విషయంలో తొందరపడి స్పందించవద్దని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం/డెబిట్ కార్డు వివరాలు, పిన్, పాస్‌వర్డ్, ఓటీపీ వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితులకు వెల్లడించవద్దని స్పష్టం చేశారు. ఒకవేళ సైబర్ నేరానికి గురైనా లేదా ఖాతా నుంచి నగదు మోసపూరితంగా బదిలీ అయినా వెంటనే 1930 సైబర్ నేరాల సహాయ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. అలాగే అధికారిక సైబర్ నేరాల పోర్టల్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు సంబంధిత బ్యాంకును సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ స్కాలర్‌షిప్ పేరుతో వచ్చే అనుమానాస్పద కాల్స్, సందేశాలు, లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ బి. ఉమామహేశ్వర్ సూచించారు. అప్రమత్తతతోనే సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చని పేర్కొన్నారు.

# కాకతీయ అమరావతి

శనివారం సెప్టెంబర్ 5 -9 - 2026










# త్వరలో అర్హులందరికీ పింఛన్లు

### సచివాలయాల్లో అర్జీల స్వీకరణ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

### ప్రజాదర్బార్ లో అర్జీలు స్వీకరించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్





రాష్ట్రంలో త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించబోతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ తెలిపారు. శుక్రవారం స్థానిక తూర్పు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించారు. ప్రతి అర్జీకి జవాబుదారీగా ఉంటామని తెలిపారు. ఎక్కువగా పింఛన్లు, ఇంటి స్థలాలు, శానిటేషన్, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు వచ్చాయని, సంబంధిత అధికారులకు అర్జీలను పంపించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పింఛన్ల కోసం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే అర్హులైన వారిని గుర్తించామని, ప్రతి ఒక్కరూ సచివాలయంలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే వెంటనే తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తామని చెప్పారు. కూటమి నాయకులు స్థానిక ఎన్నికలకు సిద్ధమవ్వాలని, కలిసికట్టుగా అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి బలం చేకూర్చడం ద్వారా గుంటూరు నగరంలో మరింత అభివృద్ధి సాధించుకోవచ్చన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎన్నడూలేని విధంగా అన్ని రంగాల్లో ప్రగతి సాధించామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమానికి సుమారు రూ.350 కోట్లు వెచ్చించామన్నారు. మురుగు శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. అంతర్గత రోడ్లను సైతం సీసీలుగా తీర్చిదిద్దుతున్నామని, గత వైసీపీలో గుంతల రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. కేవలం రోడ్లనే కాకుండా పార్కులు, క్రీడా ప్రాంగణాలు, వాకింగ్ ట్రాక్ నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే నసీర్

కృష్ణుడి జీవితం ప్రతి మానవుడికి మార్గదర్శకమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక పాత గుంటూరులోని యాదవబజార్, మణి హోటల్ సెంటర్, ఇతర ప్రాంతాల్లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జీవితంలో ఎలాంటి కష్టాలు ఎదురైనా నవ్వుతూ ఎదుర్కొనే ధైర్యం కృష్ణుడి బాల్యం నేర్పుతుందని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. కురుక్షేత్ర సంగ్రామంలో అర్జునుడికి బోధించిన భగవద్గీత సమాజానికి సన్మార్గం చూపించదని చెప్పారు.

# జగన్ పాదయాత్ర 2.0 -- ఆరోజే ఎందుకు?



వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి పాదయాత్ర చేపట్టేందుకు తేదీ ఖరారైందా? ప్రస్తుతం ఏపీ రాజకీయ వర్గాల్లో ఇదే అంశంపై చర్చ జరుగుతోంది. వైఎస్సార్ జయంతి సందర్భంగా 2027 జులై 8న జగన్ పాదయాత్ర ప్రారంభించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. అయితే దీనిపై వైసీపీ నుంచి అధికారిక ప్రకటన లువడాల్సి ఉంది. 2027 నుంచి మళ్లీ ప్రజల్లోకి వెళ్లి పాదయాత్ర చేస్తానని జగన్ గతంలో పలుమార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో 2027 జులై 8న పాదయాత్ర ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారు చేసినట్లు జరుగుతున్న ప్రచారం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. గతంలో వైఎస్ జగన్ 2017 నవంబరులో పాదయాత్ర ప్రారంభించారు. సుమారు 14 నెలలపాటు సాగిన 'ప్రజా సంకల్ప యాత్ర' 2019 జనవరి 9న ముగిసింది. ఆ తర్వాత జరిగిన 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. ఈ ఏడాది జూన్‌లో జగన్ చేసిన వ్యాఖ్యలు పాదయాత్ర ప్రచారానికి మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. 'కన్నుమూసి తెరిచేసరికి రెండేళ్లు గడిచాయి. ఇంకా ఉన్నది మూడేళ్లే. మరో ఒకటిన్నర సంవత్సరం పోతే నా పాదయాత్ర స్టార్ట్ అయిపోతది.' అంటూ జగన్ వ్యాఖ్యానించారు. దీంతో ఆయన చెప్పిన కాల వ్యవధికి అనుగుణంగానే 2027లో పాదయాత్రకు శ్రీకారం చుట్టే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది. అయితే పాదయాత్ర ప్రారంభ తేదీ, మార్గం, కార్యక్రమ వివరాలపై వైసీపీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# బీసీల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

### దగా చేయడం వైఎస్ జగన్ నైజం

### -- రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం



గుంటూరు: రాష్ట్రంలో బీసీల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, సాధికారత కూటమి ప్రభుత్వ హయాంలోనే జరుగుతోందని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీలను నమ్మించి మోసం చేశారని విమర్శించారు. గుంటూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు న్యాయం చేయడంలో టీడీపీకి ప్రత్యేక చరిత్ర ఉందన్నారు. ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల్లో 20 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించగా, 1995లో చంద్రబాబు నాయుడు వాటిని 34 శాతానికి పెంచారని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లకు కేబినెట్, శాసనసభ ఆమోదం తెలపడం శుభపరిణామమన్నారు. జగన్ ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడంతో 16,800 మంది బీసీలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. చేతివృత్తిదారులకు ఉపయోగపడే ఆదరణ పథకాన్ని గత ప్రభుత్వం రద్దు చేసిందని, కూటమి ప్రభుత్వం ఆదరణ-3 కోసం రూ. 1,000 కోట్లు కేటాయించిందన్నారు. సెలూన్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, దేవాలయ పాలకమండళ్లలో నాయీ బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం కల్పించడం కూటమి ప్రభుత్వ ఘనత అన్నారు. నారా లోకేష్ నేతృత్వంలో డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారని, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని సదాశివం పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 11 సీట్ల కంటే తక్కువే వస్తాయని అన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు కందుకూరి వెంకట్ మాట్లాడుతూ, బీసీల అభివృద్ధికి టీడీపీ ఎప్పటి నుంచో కట్టుబడి ఉందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బీసీలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నారని, బీసీలంతా కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ అద్దంకి రవి, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాంతి కిరణ్, ఎదురూరి పవన్, కూరాకుల ప్రభాకర్, డి. శ్రీనివాస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజయమే లక్ష్యంగా.. వినూత్న బోధనే ఆయుధంగా!

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన పుల్లగూర సాయి విశ్వనాథ్



గుంటూరు: విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపడం, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించడం, వారిలో సృజనాత్మకతను పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ విద్యాబోధనలో విశేష కృషి చేస్తున్న ఎస్‌జీటీ పుల్లగూర సాయి విశ్వనాథ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలను వినడం కాకుండా స్వయంగా ఆలోచించి, పరిశీలించి, అనుభవం ద్వారా నేర్చుకునేలా తన బోధనా విధానాన్ని రూపొందిస్తున్నట్లు సాయి విశ్వనాథ్ తెలిపారు. విద్యార్థి కేంద్రిత బోధనా విధానాన్ని అనుసరిస్తూ క్లిష్టమైన అంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధనా అభ్యసన సామగ్రి, చిత్రాలు, నమూనాలు, చార్టులు, వివిధ కార్యకలాపాలను వినియోగిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ×జు, డిజిటల్ కంటెంట్, వీడియోలు వంటి సాంకేతిక వనరులను అవసరానికి అనుగుణంగా ఉపయోగిస్తూ విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందిస్తున్నారు. కథలు, ఆటలు, ప్రశ్నోత్తరాలు, చర్చలు, పాత్రధారణ, ప్రాజెక్ట్ వర్క్ వంటి ఆనందదాయకమైన బోధనా పద్ధతులను అవలంబిస్తున్నారు. విద్యార్థులే బోధనా ప్రక్రియలో క్రియాశీలకంగా పాల్గొనేలా సహపాఠి అభ్యసనం, సమూహ అభ్యసనం వంటి విధానాలను ప్రోత్సహిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి స్థాయికి అనుగుణంగా ప్రత్యేక అభ్యసన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల విద్యా సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నారు. పాఠశాల అభివృద్ధి, తల్లిదండ్రుల భాగస్వామ్యం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, పాఠశాల పట్ల సమాజంలో సానుకూల దృక్పథం పెంపొందించేందుకు కూడా ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికే పలు పురస్కారాలుసాయి విశ్వనాథ్‌కు గతంలో కూడా విద్యారంగంలో విశేష సేవలకు పలు పురస్కారాలు లభించాయి. లయన్స్ క్లబ్ ఆఫ్ గుంటూరు నుంచి నేషన్ బిల్డర్ అవార్డు, సర్వశిక్షా అభియాన్ నుంచి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, బ్రహ్మకుమారీస్ మఠం నుంచి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. అలాగే లిటిల్ ఛాంప్స్ ఆఫ్ ఇండియా సంస్థ నుంచి నేషనల్ విజన్ ఎక్సలెన్స్ అవార్డు, నేషనల్ గ్రీన్ కార్ప్స్ నుంచి రాష్ట్ర ఉత్తమ చిత్రకారుడి అవార్డు పొందారు. "చదువును భారంగా కాకుండా ఆనందంగా, అనుభవాత్మకంగా మార్చడమే నా బోధనా విధానం. ప్రతి విద్యార్థిలో నేర్చుకోవాలనే ఆసక్తిని పెంచి, వారి ప్రతిభను వెలికితీయడమే నా లక్ష్యం" అని సాయి విశ్వనాథ్ తెలిపారు. ప్రస్తుతం ఆయన ఎస్‌జీటీగా ఎంపీపీఎస్ నంబర్ 91, నేతాజీ నగర్, ఏటీ అగ్రహారం, గుంటూరులో విధులు నిర్వహిస్తున్నారు. వరుసగా అందుకుంటున్న పురస్కారాలు ఆయన విద్యాబోధనలో చూపుతున్న అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

# అంబటి రాంబాబును పరామర్శించిన షేక్ నూరి ఫాతిమా


### హైదరాబాద్‌లోని నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా



గుంటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి రాంబాబు గారు పీటీసీఏ ), కరోనరీ స్టెంటింగ్ వైద్యం చేయించుకున్న సందర్భంగా గుంటూరు నగర అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త శ్రీమతి షేక్ నూరి ఫాతిమా గారు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి ఆత్మీయంగా పరామర్శించారు. ఈ సందర్భంగా నూరి ఫాతిమా అంబటి రాంబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ విశ్రాంతి తీసుకోవాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా అంబటి రాంబాబు త్వరగా కోలుకుని తిరిగి ప్రజా సేవలో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.

















6
05 శనివారం
సెప్టెంబరు
2026
కాకతీయ
బాపట్ల



# వాసవి నగర్‌లో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి, వేడుకలు

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య.. హాజరైన వన్‌టౌన్ సీఐ సోమశేఖర్, పలువురు పోలీస్ సిబ్బంది**

**చీరాల, సెప్టెంబర్,, 4,, కాకతీయ:** చీరాల నియోజకవర్గం జాండ్రపేట వాసవి నగర్ కాలనీలోని శ్రీకృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొని శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ సోమశేఖర్‌తో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

## సింగం చెరువు నీళ్లు నింపుతున్న చెరువును పరిశీలించిన.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



**కాకతీయ వినుకొండ:** సింగర చెరువు కు సాగర్ జలాలతో నిండుతున్న సింగర చెరువును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రభుత్వ చీఫ్ ఇప్ జీవి ఆంజనేయులు ప్రవాహ పరిస్థితిని సమీక్షించారు. వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడి ప్రత్యేకంగా సాగర్ జలాలను విడుదల చేయించినట్లు పేర్కొన్నారు. సింగర చెరువుతో పాటు నియోజకవర్గంలోని తాగునీటి చెరువులన్నింటినీ నింపాలని, ప్రజలతో పాటు పశువుల దాహార్తి తీర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శాశ్వత తాగునీటి పథకం పనులను శరవేగంగా పూర్తి చేసి, ప్రతి ఇంటికీ ప్రతిరోజూ సురక్షిత మంచినీరు అందించడమే ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్డీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మున్సిపల్ కమిషనర్ కె శివప్రసాద్ అధికారులు , కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**నైపుణ్యం కలిగిన డాక్టర్లను అందుబాటులో ఉంచాలి.**



**చిలకలూరిపేట– సెప్టెంబర్ 4 కాకతీయ:** ఏజెన్సీ,తండాలు, అడవి ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల ప్రజల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నైపుణ్యత కలిగిన ఇద్దరు డాక్టర్లను 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలనీ ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. శ్రీను నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ప్రధానంగా పల్నాడు జిల్లాలోని మాచర్ల గురజాల వినుకొండ లాంటి ప్రాంతాలలో గిరిజనుల జనాభా శాతం ఎక్కువగా ఉంది. కొన్నిచోట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నప్పటికీ కంటితుడుగా నడుస్తున్నాయి. అటువంటి ఆరోగ్య కేంద్రాలను నైపుణ్యత కలిగిన డాక్టర్లను ప్రభుత్వం ఏర్పాటు చేయాలనీ ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య నుంచి ప్రభుత్వాన్ని కోరారు.

## గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

**నిమజ్జన ఊరేగింపుల్లో నిబంధనలు పాటించాలి - ఎస్ఐ వెంకటేష్‌బాబు**



**కాకతీయ–శావల్యాపురం :** వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు పొందాలని ఎస్ఐ మోర్ల వెంకటేష్‌బాబుతెలిపారు. మండలంలోని స్థానిక హ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జనానికి పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండపాల వల్ల ట్రాఫిక్, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. నిమజ్జన ఊరేగింపులను క్రమశిక్షణతో నిర్వహిస్తూ పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.

## తమ స్థలాన్ని స్వాధీనపరుచుకున్నాం.



చిలకలూరిపేట సెప్టెంబర్ 4 కాకతీయ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్నటువంటి డైక్ మ్యాన్ కాలనీ నందు ఏ ఎం జి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడుపుతున్నటువంటి ప్రాథమిక పాఠశాల గడువు పూర్తి కావడంతో ఆ పాఠశాల భవనాన్ని సదరు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు పడి వేయడం జరిగింది.దానిలో భాగంగా ఆ స్థలం మున్సిపాలిటీది కావడంతో మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు ఆదేశాల మేరకు ఆ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా సీలు వేయడం జరిగింది. పట్టణ పుర ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని, అధికారులు తెలియపరచడం జరిగింది.

## తోట వెంకట నరసింహారావు చిత్రపటానికి.మర్రి



**చిలకలూరిపేట సెప్టెంబర్ 4 కాకతీయ:** పట్టణంలోని పురుషోత్తమ పట్నానికి చెందిన తోట వెంకట నరసింహారావు గత నెల 18న స్వర్గస్తులైనారు. శుక్రవారం స్వగృహం వద్ద ఏర్పాటుచేసిన వారి చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుమారుడు కిషోర్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ తెలియజేశారు. ఇమ్మడి జానకిపతి, తోట వెంకట బ్రహ్మ స్వాములు తదితరులున్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుపై దళిత సంఘాల పోరుబాట

## రంగప్పనాయుడువారిపాలెంలో విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని డిమాండ్



**చీరాల, సెప్టెంబర్ 4,, కాకతీయ:** బాపట్ల జిల్లా కారంచేడు మండలం రంగప్పనాయుడువారిపాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గత మూడు నెలలుగా ఆటంకాలు ఎదురవుతున్నాయని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆరోపించారు. శుక్రవారం చీరాల అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను రాజ్యాంగ నిర్మాతగా, గొప్ప మేధావిగా గౌరవిస్తున్నారని, అయితే ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థానికంగా ఆటంకాలు ఎదురవుతున్నాయని నీలం నాగేంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర నాయకుల విగ్రహాలకు లేని నిబంధనలు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు మాత్రమే ఎందుకు వర్తింపజేస్తున్నారని ప్రశ్నించారు. రంగప్పనాయుడువారిపాలెం గ్రామంలోని సర్వే నంబర్ 255లో అరసెంటు స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని భావిస్తే, ఇందుకు సంబంధించి వివిధ స్థాయిల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన కమిటీ సభ్యులను పోలీసులు విచారించడం, గ్రామపంచాయతీ నోటీసులు జారీ చేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. విగ్రహ ఏర్పాటుకు సంబంధించి హైకోర్టు ఆదేశాల మేరకు ఆగస్టు 18న జిల్లా కలెక్టర్ స్థలాన్ని పరిశీలించాల్సి ఉండగా, ఆ ప్రక్రియకు కూడా ఆటంకాలు ఎదురయ్యాయని ఆరోపించారు. సమస్యను జిల్లా అధికారులు స్వయంగా పరిశీలించి వాస్తవ పరిస్థితులను గుర్తించి దళితులకు న్యాయం చేయాలని కోరారు. పర్చూరు నియోజకవర్గంలో విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన అనుమతుల అంశాలను అధికారులు పరిశీలించాలని, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు చట్టబద్ధంగా అవసరమైన సహకారం అందించాలని డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు రంగప్పనాయుడువారిపాలెం గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్యతో పాటు రంగప్పనాయుడువారిపాలెం దళిత నాయకులు, యువకులు, పలువురు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకే పాలన.. ప్రజా దర్బార్‌లో సమస్యల పరిష్కారం

## 17 అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య



**చీరాల, సెప్టెంబర్ 4,, కాకతీయ:** ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య హాజరై ప్రజల నుంచి సమస్యలపై వినతులు, అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 17 అర్జీలు అందాయి. వీటిలో ఇళ్ల నిర్మాణాలు, ఇంటి స్థలాలకు సంబంధించి 5 అర్జీలు, పింఛన్ల కోసం 5 అర్జీలు, ముఖ్యమంత్రి సహాయనిధికి సంబంధించి 3 అర్జీలు, ఇతర సమస్యలపై 4 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజలకు మరింత చేరువగా ఉండేలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటూ రాష్ట్రంతో పాటు చీరాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మాలకొండయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# ఏలూరి చొరవతో ఏడు కుటుంబాలకు, వైద్య సాయం

## రూ.11.49 లక్షల సీఎంఆర్‌ఎఫ్ సాయం.. చెక్కులు అందించిన మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు, సెప్టెంబర్ 4: కాకతీయ:** అనారోగ్యం, ప్రమాదాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఏడు కుటుంబాలకు రూ.11,49,453 విలువైన ఎల్‌ఓసీలు మంజూరు చేయించి వైద్య ఖర్చులకు ఆర్థిక భరోసా కల్పించారు. మంజూరైన సాయానికి సంబంధించిన చెక్కులను శుక్రవారం పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బాధిత కుటుంబాలకు అందజేశారు. యద్దనపూడి మండలం పోలూరుకు చెందిన షేక్ నజీర్‌హసన్ (21) వెన్నుపూస కింది భాగంలో ఇన్‌ఫెక్షన్‌తో తీవ్ర రక్తస్రావానికి గురయ్యారు. చీరాలలోని మాణిక్యమ్మ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఏలూరిని ఆశ్రయించగా, వెంటనే స్పందించి రూ.64,420 ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. కారంచేడు మండలం ఆదిపూడికి చెందిన షేక్ సిలార్‌బీ (66) ఇంట్లో ప్రమాదవశాత్తు జారిపడి కుడికాలి తొడ భాగంలో ఎముక విరిగింది. గుంటూరులోని బాలాజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెకు శస్త్రచికిత్స కోసం రూ.1,71,542 ఎల్‌ఓసీ మంజూరైంది. ఇంకొల్లు మండలం నాగండ్లకు చెందిన గాడిపర్తి నాగార్జునరావు (59) మెదడులో రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడి పక్షవాతానికి గురై ఎడమవైపు అవయవాల కదలిక కోల్పోయారు. ఒంగోలులోని ఉపాస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు రూ.86,358 ఎల్‌ఓసీ అందించారు. మార్టూరు మండలం ద్రోణాదులకు చెందిన చెన్నుబోయిన బాపమ్మ (60) గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. గుంటూరులోని సాయి సత్య ఆసుపత్రిలో చికిత్స కోసం రూ.1,51,633 ఎల్‌ఓసీ మంజూరైంది. అదే గ్రామానికి చెందిన మల్లెల వెంకాయమ్మ (65) వెన్నుపూస సమస్యతో చికిత్స పొందుతుండగా రూ.90,772 ఎల్‌ఓసీ అందించారు. డోర్నాలకు చెందిన లక్కీరెడ్డి పావని (22) గర్భధారణ అనంతరం గుండె వేగంగా కొట్టుకోవడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. గుంటూరులోని మణిపాల్ ఆసుపత్రిలో ఏక్మో చికిత్స అవసరమని వైద్యులు సూచించారు. ఆమె వైద్యానికి రూ.5,08,319 ఎల్‌ఓసీ మంజూరు చేశారు.యద్దనపూడికి చెందిన ఉప్పుతోళ్ల సవరయ్య (37) ఆటో ప్రమాదంలో వెన్నుపూస కింది భాగంలో ఎముక విరిగి గాయపడ్డారు. చిలకలూరిపేటలోని ఆర్కే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు రూ.76,409 ఎల్‌ఓసీ అందించారు.

**ఆపదలో అండగా ప్రభుత్వం..** వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. అత్యవసర వైద్యం అవసరమైన వారికి సకాలంలో సీఎంఆర్‌ఎఫ్ సాయం అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

## అయినవోలులో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



నూజెండ్ల మండలంలోని అయినవోలు గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని భక్తులు అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిళ్లలో స్వామివారిని రాధాకృష్ణుల మనోహర రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేపట్టారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచి అలరించింది. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విచ్చేసిన భక్తులందరికీ ఘనంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలను గ్రామ ప్రముఖులు బలరామ్, శివకృష్ణ, మురళి, శ్రీనివాసరావు, ఆంజనేయులు, శివకృష్ణల పర్యవేక్షణలో, గ్రామస్తుల పూర్తి సహకారంతో అత్యంత వేడుకగా పూర్తి చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పెట్టుబడుల వేట.. వ్యక్తిగత అంశాలు: విజయ్ తొలి విదేశీ పర్యటనపై తమిళనాట చర్చ

తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ తన తొలి అధికారిక విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రానికి భారీగా పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన ఈ నెల 10 నుంచి 16 వరకు బ్రిటన్ లో పర్యటించనున్నారు. లండన్‌లో జరిగే పలు కీలక పారిశ్రామికవేత్తల సమావేశాల్లో పాల్గొని ఉన్నత స్థాయి చర్చలు జరపనున్నారు. అయితే, ఈ పర్యటన కేవలం అధికారిక కార్యకలాపాలకే కాకుండా ఆయన వ్యక్తిగత జీవితానికి సంబంధించింది అంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల విజయ్ భార్య సంగీత విడాకుల పిటిషన్‌ను ఉపసంహరించుకోవడంతో వారిద్దరి మధ్య మనస్పర్థలు తొలగిపోయాయనే వార్తలు జోరుగా వినిపిస్తున్న నేపథ్యంలో, లండన్‌లో నివసిస్తున్న భార్య సంగీత, కుమార్తె దివ్యలను ఆయన ఈ పర్యటనలో కలుసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది.

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు



**తాడికొండ,సెప్టెంబర్ 04(కాకతీయ)** నియోజకవర్గ కేంద్రమైన స్థానిక కూటమి నేతలు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలన చేపట్టిన తర్వాత నిర్వహించిన సంక్షేమ పథకాలను గురించి ఇంటింటా తెలియజేస్తూ ముందుకు సాగుతున్నారు.శుక్రవారం సాయంకాలం స్థానిక నేతలు బొబ్బిలి భాస్కర రావు, ముక్కెర శ్రీనివాసరావు,ఎర్రమనేని వాసుదేవరావు మొదలగు వారు ప్రభుత్వ సంక్షేమ విజయాలు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు,తల్లికి వందనం, దీపం 2, స్త్రీ శక్తి, చేనేతలకు 200, ఆటో డ్రైవర్ల సేవలో, అన్నదాత సుఖీభవ, 269 అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే పేదలకు భోజనం, పేదలకు 5 లక్షల ఇళ్లు, గీత కార్మికులకు మద్యం షాపులు,ఎన్టీఆర్ వైద్య సేవతో పేదలకు ఉచిత వైద్య సేవలు, మత్స్యకారుల సేవలో ఏట 20వేల రూపాయలు అందిస్తున్నామని తెలియచేసే కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను చేపట్టిన కార్యక్రమాలను వివరాలను తెలియజేస్తూ తమ ప్రచారాన్ని ముందుకు సాగిస్తున్నారు.

## సామాజిక పింఛన్లు ప్రజలకు జీవనాధారంగా మారాయి : ప్రత్తిపాటి

- **పింఛన్ల పంపిణీని ముఖ్యమంత్రి ఒక ఉద్యమంలా కొనసాగిస్తున్నారు.**
- **కొత్త పింఛన్ల మంజూరులో వితంతువులకే తొలి ప్రాధాన్యత.**
- **తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడండి.**



**చిలకలూరిపేట సెప్టెంబర్ 4 కాకతీయ:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక గొప్ప ఆశయంతో పేదల సేవలో కార్యక్రమానికి మెరుగులు దిద్దారని, సామాజిక పింఛన్ల పంపిణీని ఒక ఉద్యమంలా కొనసాగిస్తున్నారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రభుత్వం 3 లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేసిందని, వాటిలో తొలి ప్రాధాన్యత వితంతువులకే ఉంటుందని ఆయన చెప్పారు. శుక్రవారం ఆయన స్థానిక నివాసం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి స్వీకరించిన వినతుల్ని క్షుణ్ణంగా పరిశీలించిన ప్రత్తిపాటి, వాటి పరిష్కారంపై అర్జీదారుల ఎదుటే అధికారులతో మాట్లాడారు. ఆగస్ట్ నెలలో గ్రీవెన్స్ పరంగా వచ్చిన అర్జీల్లో ఎన్ని పరిష్కరించారని వారిని ప్రశ్నించిన ప్రత్తిపాటి.. మౌలిక వసతుల కల్పన సమస్యల అర్జీలను 2, 3 రోజుల్లోనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఆయన అర్జీదారులను ఉద్దేశించి మాట్లాడారు.

**40 రోజుల్లో కోటికిపైగా ఇళ్లకు వెళ్లడం.. సరికొత్త రికార్డు.**

చంద్రబాబు నాయకత్వంపై ప్రజలకు అపారమైన నమ్మకం ఏర్పడిందని, ప్రజాప్రభుత్వాన్ని వారు ఆదరిస్తున్న తీరు, అభిమానిస్తున్న విధానానికి ఇంటింటికీ తెలుగుదేశం విజయవంతమే నిదర్శనమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణులు 40 రోజుల్లోనే కోటికిపైగా ఇళ్లకు వెళ్లి, ప్రజలతో నేరుగా మమేకం అవ్వడం ఒక సరికొత్త రికార్డు అని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల సాధించబోయే ఘన విజయానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లు గ్రామీణ ప్రజలకు ప్రధాన జీవనాధారంగా మారాయని, ముఖ్యంగా గిరిజనులకు ప్రతినెలా 1న అందే ప్రభుత్వ సాయం వారికి ఎనలేని మేలు చేస్తోందన్నారు. ప్రజల ఆదరాభిమానాలు, మద్దతే కూటమి ప్రభుత్వానికి నిజమైన బలమన్న ప్రత్తిపాటి, ప్రజా సంక్షేమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పాలనా విధానాల్ని అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయన్నారు. రోడ్లు, డ్రైన్లు, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంలో మున్సిపల్ యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. నియోజకవర్గానికి తాగునీరు అందించే ప్రధాన చెరువులన్నింటినీ పూర్తిగా నీటితో నింపాలని, నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందుల లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆయన ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులకు సూచించారు.

కాకతీయ పల్నాడు

7

05 శనివారం సెప్టెంబరు 2026

## కిడ్నీ బాధితురాలి వైద్య ఖర్చులకు రూ.25,122/- నగదు సాయం

**చిలకలూరిపేట సెప్టెంబర్ 4 కాకతీయ** పట్టణానికి చెందిన షేక్ షఫీ కుమార్తె షబీనా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స అనంతరం నిరంతరం మందులు, వైద్య పరీక్షలు చేయించుకోవాల్సి వస్తోంది. ఇందుకు ప్రతి నెలా వేలాది రూపాయలు ఖర్చవుతుండటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న సామాజికవేత్త, అడ్వకేట్ మాదాసు భాను ప్రసాద్ స్పందించారు. షబీనా వైద్య ఖర్చులకు తన వంతు సహాయం అందించడంతో పాటు, వాట్సాప్ గ్రూప్ ద్వారా పలువురి సహకారంతో రూ.25,122/- నగదును సేకరించారు. అనంతరం గుంటూరులో చికిత్స పొందుతున్న షబీనాను పరామర్శించి, ఆమె తండ్రి షేక్ షఫీకి ఆ నగదును అందజేశారు. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ, షబీనా వైద్య చికిత్సకు స్పందించి విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దాతలు అందించిన సహాయం షబీనా వైద్య ఖర్చులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఆమె త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ధైర్యంగా జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



### శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలలా పాల్గొన్న.. ప్రభుత్వ చీఫ్ ఇప్ జీవి ఆంజనేయులు



**కాకతీయ వినుకొండ** పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో కొలువై ఉన్న శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్, జీవీ ఆంజనేయులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కి ఆలయ అర్చకులు, నాయకులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు జీవీ ఆంజనేయులు కి తీర్థప్రసాదాలు అందజేసి, వేద మంత్రోచ్చారణల మధ్య వేదాశీర్వచనం అందించారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి ఆయన కొద్దిసేపు గడిపారు. శ్రీకృష్ణుని ఆశీస్సులతో వినుకొండ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**విజయపురిసౌత్: కాకతీయ ప్రతినిధి, సెప్టెంబర్ 4...** శ్రీ కృష్ణాష్టమి వేడుకలను విజయపురిసౌత్ లోని స్థానిక శ్రీ కృష్ణుడి ఆలయంలో ఆలయ ధర్మకర్త ముప్పా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు హనుమంత చార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, బొల్లా హరితేజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు వస్తుపూరి శ్రీరామూర్తి, గంటా ధనుంజయ రావు, ఎస్. లక్ష్మయ్య, చెన్నారెడ్డి, కొమ్మూరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాదర్బార్ సమస్యలను అడిగి తెలుసుకున్న.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**కాకతీయ వినుకొండ** పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. పట్టణం లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే జీవికి విన్నవించుకోగా, సమస్యలతో ఉన్న ప్రజలతో మాట్లాడి వారి నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల చెంతకు పాలనను చేర్చడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తరితరులు పాల్గొన్నారు.

### కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలలో పాల్గొన్న ...మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు



**కాకతీయ వినుకొండ** కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని వినుకొండ పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో గల శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు స్వామివారి దర్శించుకుని ఆశీస్సులు పొందినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు బాగాపడి రైతులకు పంటలు బాగా పండాలని ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని ఆయన ప్రజలందరికీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నలబోలు గోవిందరాజులు 114వ జయంతి మరియు కాంస్య విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ

**కాకతీయ వినుకొండ** నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, దివంగత స్వర్గీయ నలబోలు గోవిందరాజులు 114వ జయంతి మరియు కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం సెప్టెంబర్ 6, 2026 న అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని కుటుంబ సభ్యుల నలబోలు విష్ణు తెలిపారు. ఈ సందర్భంగా కొండ్రముట్ల గ్రామం నందు కూటమి నాయకుల అందరితో కలిసి విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నలబోలు విష్ణు మాట్లాడుతూ ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అధ్యక్షతన జరగనున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ప్రముఖ ఎమ్మెల్యేలు మరియు పలువురు రాజకీయ ప్రముఖులు విశిష్ట అతిథులుగా విచ్చేయనున్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి నియోజకవర్గంలోని సోదర సోదరీమణులందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాల్సిందిగా నలబోలు విష్ణు కోరారు. శాసనసభ్యుడిగా తన పదవీకాలంలో నలబోలు గోవిందరాజులు వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యలను శాసనసభలో అత్యంత సమర్థవంతంగా ప్రతినిత్యం వినిపించారు. కరువు ప్రభావిత ప్రాంతమైన వినుకొండలో ప్రజల కష్టాలను



దగ్గరుండి పరిశీలించి, స్థానిక పరిపాలన, ప్రజా సంక్షేమం మరియు ప్రాంత సమగ్రాభివృద్ధి కోసం ఆయన నిరంతరం శ్రమించారని సమాజం పట్ల ఆయన చూపిన బాధ్యత, అనుసరించిన విలువలు నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయమని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో లాయర్ రామ్ కోటేశ్వరావు, బొల్లా వెంకట కోటయ్య, గోరంట్ల సత్యం, ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ జ్ఞానేశ్వర్ (ఏ జె పి), ఏనుమల నాగేశ్వరరావు, జాన్ బాబు తిలక్,టిడిపి నాయకులు రాపర్ల అనిల్, అయినాల కోటేశ్వరరావు, నర్రా కిషోర్, కుటుంబ సభ్యులు నలబోలు శాంతయ్య, శుభాష్ బాబు, రామకృష్ణ, రిటైర్డ్ జెడి చంద్రశేఖర్, బైలడుగు రామయ్య తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

### పశు వైద్యశాలకు కేబినెట్ ఆమోదం పై హర్షం

**విజయపురిసౌత్: కాకతీయ ప్రతినిధి, సెప్టెంబర్ 4...** మాచర్ల మండలంలో అచ్చమ్మకుంట తండా గ్రామంలో పశు వైద్యశాల ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంతో అచ్చమ్మకుంట తండాతో పాటు పరిసర గ్రామాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. శుక్రవారం కూటమి నేతలతో పాటు రైతులు సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అచ్చమ్మకుంట తండా మరియు పరిసర గ్రామాల్లో వేలాది పశువులు ఉన్నాయని, పశువులకు చిన్నపాటి అనారోగ్యం వచ్చినా సుమారు 25 కిలోమీటర్ల దూరం తీసుకెళ్లాల్సిన దుస్థితి నెలకొందని గ్రామ ప్రజలు తెలిపారు. తమ జీవనోపాధిని, పశువుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పశువైద్యశాలను మంజూరు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి, పశుపోషణ సంక్షేమానికి ఈ పశు వైద్యశాల ఎంతో దోహదపడుతుందని, పశువైద్యశాల ఏర్పాటుకు నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గ సభ్యులు లావు కృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి చేసిన కృషి ఎనలేనిదని గ్రామ ప్రజలు కొనియాడారు. తమ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పశువైద్యశాల ఏర్పాటుకు కృషి చేసిన రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం. ధారు నాయక్ కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన కృషి ఫలితంగానే తమ చిరకాల ఆకాంక్ష నెరవేరిందని పేర్కొన్నారు. పశువులపై ఆధారపడి జీవనం



సాగిస్తున్న తమ గ్రామ ప్రజల జీవనస్థితిగతులను అర్థం చేసుకుని పశు వైద్యశాలను మంజూరు చేయడం పశుసంపద అభివృద్ధికి గొప్ప వరమని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తమ ప్రాంతానికి అభివృద్ధి ఫలాలు అందలేదని,సీఎం చంద్రబాబు నాయుడు

నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి ఫలాలను కూడా ప్రత్యక్షంగా అనుభవిస్తున్నామని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్.హెచ్-16 అభివృద్ధి పనుల నిధుల కేటాయింపు పై ప్రత్తిపాటి హర్షం వ్యక్తం



**చిలకలూరిపేట సెప్టెంబర్ 4కాకతీయ.** పట్టణంలోని అడ్డరోడ్డు (రామచంద్రాపురం) నుంచి పట్టణం మధ్య నుంచి తిమ్మాపురం వరకు ఉన్న పాత ఎన్.హెచ్-16 అభివృద్ధి నిమిత్తం నిధుల కేటాయింపుపై హర్షం వ్యక్తం చేస్తున్నాను. రహదారి అభివృద్ధికి రూ.27.82 కోట్ల నిధుల మంజూరు, పనుల ప్రారంభం దిశగా టెండర్లు పిలవడాన్ని నేను, ఎంపీ లావు స్వాగతిస్తున్నాం. రహదారి సమస్యలు, తద్వారా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి ఇరువురం పలుమార్లు జాతీయ రహదారి ప్రాధికార సంస్థ అధికారులతో మాట్లాడటం జరిగింది. ఎట్టకేలకు సమస్య పరిష్కారం దిశగా ఎన్. హెచ్.ఏ.ఐ చొరవ చూపడం నిజంగా అభినందనీయని ఎమ్మెల్యే శుక్రవారం ఒక పర్యటనలో తెలిపారు. వన్ టైమ్ ఇంప్రూవ్ మెంట్ కింద చేపట్టే రహదారి అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి ఇకపై ఆ మార్గంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని నేషనల్ హైవేస్ అధికారులకు సూచిస్తున్నాం. రహదారి మరమ్మతులు, నిర్వహణ లోపాలవల్ల తరచూ జరిగే ప్రమాదాలతో అధిక ప్రాణ నష్టం జరగడం.. అనేక కుటుంబాలు తమవారిని కోల్పోయి రోడ్డున పడటం జరిగింది. అతి ప్రధాన సమస్య పరిష్కారం దిశగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, నేను పలుమార్లు జాతీయ రహదారుల విభాగంతో మాట్లాడటం జరిగింది. గత నెల 26న స్థానిక అడ్డరోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 8 మంది మరణించడం తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మృతుల కుటుంబాలను ఆదుకునేందుకు ఎంత కృషి చేశామో, జాతీయ రహదారి సమస్య సమస్య పరిష్కారానికి అంతే కృషి చేశాము. ప్రమాదం అనంతరం పలుమార్లు హైవేస్ అథారిటీతో చర్చించాం. దుర్ఘటన జరిగిన తీరును గమనించి, భవిష్యత్ లో మరిన్ని ప్రమాదాలకి ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలన్న తమ సూచనను ఎట్టకేలకు అధికారులు పరిగణనలోకి తీసుకున్నారు.

ప్రజాక్షేమం దృష్ట్యా జాతీయ రహదారుల సంస్థ త్వరలో ప్రారంభించే అభివృద్ధి పనుల్ని నిర్దేశిత కాలపరిమితి లోగా పూర్తయ్యేలా చూడాలి. తరచూ జరుగుతున్న ప్రమాదాలు, వాహనదారుల సమస్యల పరిష్కారానికి శాశ్వత ముగింపు పలకాలి. 13 కిలోమీటర్ల మేర పాత ఎన్. హెచ్ 16 ఆధునీకరణ పనుల ప్రారంభానికి మార్గం సుగమమైనందుకు నియోజకవర్గ ప్రజల తరుపున ఎన్. హెచ్ ఏ.ఐ యంత్రాంగానికి ప్రత్యేక ప్రత్తిపాటి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ నవనీత బాలకృష్ణ స్వామిని దర్శించుకున్న మర్రి





**చిలకలూరిపేట సెప్టెంబర్ 4 కాకతీయ** యడ్లపాడు మండలం చెంఘిస్ ఖాన్ పేట గ్రామంలో వెలసిన శ్రీ నవనీత బాలకృష్ణస్వామి (వెన్నముద్దల గోపాలకృష్ణస్వామి) వారి దేవాలయం నందు కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలను స్వీకరించారు. కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ వేణుగోపాలస్వామి వారిని ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ సందర్భంగా వారికి సాదర స్వాగతం పలికిన కొసనా ఆంజనేయులు, బసెల సత్యనారాయణ అంబటి బ్రహ్మంగారు, బసెల కృష్ణమూర్తి, చాటరాజుపల్లి శ్రీనివాసరావు, గుమస్తా శ్రీనివాసరావు, ఆదిత్య ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు.

**న్యాయవాది నక్కా రమేష్ పార్థివ దేహానికి నివాళి: శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్.**

పట్టణ ప్రముఖ న్యాయవాది నక్కా రమేష్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ హాస్పటల్ నందు చికిత్స పొందుతూ నిన్న స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్దేవ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వారివెంట కట్టా జవహర్, ఆరె కోటి నర్సారెడ్డి, బండారుపల్లి శ్రీనివాసరావు, పోలిశెట్టి నాగేశ్వరరావు, శివారెడ్డి, ఆదినారాయణ తదితరులున్నారు.

### శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**కాకతీయ వినుకొండ** పట్టణంలోని శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా ప్రాత కాలంలోనే వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాభిషేకము చేసి తర్వాత నవనీతముతో (వెన్న) పూలతో అలంకరణ జరిగినది ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు ఎక్కువగా పాల్గొన్నారు. ఆలయ అర్చకులు శ్రీ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పూజా కైంకర్యము చేసి యున్నారు. కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేసినారు. ఆలయ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య సెక్రెటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు ట్రెజరర్ కాళ్ల రామ కోటేశ్వరరావు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

### విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్ల సెంటర్ ప్రారంభించిన.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఎమ్మెల్యే రాము



**కాకతీయ వినుకొండ** పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కరెంటు ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్ల కేంద్రాన్ని ప్రభుత్వ చీఫ్ విప్, జీవీ ఆంజనేయులు గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ, వ్యవసాయ, గృహ అవసరాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూసేందుకే ఈ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లు పడైపోతే వేగంగా మరమ్మతులు చేసి రైతులకు, ప్రజలకు తక్షణమే రీప్లేస్‌మెంట్ అందించేందుకు ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ బాల్ బ్యాడ్మింటన్ విజేతలకు నగదు ప్రోత్సాహం



**కాకతీయ-శావల్యాపురం:** జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పతకాలు సాధించిన శావల్యాపురం మండలానికి చెందిన ఐదుగురు క్రీడాకారిణులకు రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలు అందించింది. ఆగస్టు 29న తిరుపతిలో జరిగిన క్రీడా దినోత్సవ వేడుకల్లో ఏపీ షాప్ చైర్మన్ రవినాయుడు చేతుల మీదుగా కామినేడి కావ్యకు రూ.60 వేలు, ముట్లూరి లుదియాకు రూ.57,500, వేముల దివ్యకు రూ.50 వేలు, బండారు దేవమణి, రవళిలకు రూ.7,500 చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారిణులను ప్రభుత్వ చిఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, కోచ్ రాగుల రాధాకృష్ణమూర్తి, సీనియర్ క్రీడాకారులు, మండల నాయకులు అభినందించారు.

### డిమాండ్లు నెరవేర్చే వరకు ఆందోళన

#### హామీలు కాదు.. పరిష్కారాలు కావాలి





**కాకతీయ-శావల్యాపురం:** కాంట్రాక్టు పారామెడికల్ సిబ్బంది సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని పారామెడికల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.సతీష్ తెలిపారు. ఏపీ పారామెడికల్ జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం శావల్యాపురం పీహెచ్‌సీ వద్ద సిబ్బంది నల్లబ్యాడ్జీలతో రెండో దశ నిరసన చేపట్టారు. రెగ్యులరైజేషన్, 100 శాతం గ్రాస్ శాలరీ, రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, హెల్త్ కార్డులు, బదిలీలు, పెయిడ్ లీవ్స్ తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సతీష్ కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫార్మసిస్టులు లక్ష్మీనారాయణ, ప్రమీల పాల్గొన్నారు.

## చిరంజీవి 'కాకా'.. సెప్టెంబర్ 7 నుంచి హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా' సినిమా షూటింగ్‌పై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రం తదుపరి షెడ్యూల్ సెప్టెంబర్ 7 నుంచి హైదరాబాద్?లో ప్రారంభం కానున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. చిరంజీవి సహా ప్రధాన తారాగణం పాల్గొనే ఈ షెడ్యూల్ సుదీర్ఘంగా, అత్యంత కీలకమని చిత్రబృందం తెలిపింది. ఈ మేరకు చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ సోషల్ మీడియా వేదికగా, ""కాకా' సెప్టెంబర్ 7 నుంచి మళ్లీ యాక్షన్‌లోకి దిగుతోంది. మెగాస్టార్ చిరంజీవి గారు, ప్రధాన తారాగణం పాల్గొనే సుదీర్ఘమైన, కీలకమైన షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది" అని పోస్ట్ చేసింది. దీంతోపాటు సినిమాను 2027 జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మరోసారి స్పష్టం చేసింది. ఇటీవలే చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన 'కాకా' టైటిల్ టీజర్?కు అద్భుతమైన స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో చిరంజీవి రావులపాలెంలోని 'అమ్మాజీ ఆక్వా ఇండస్ట్రీస్'లో సూపర్?వైజర్ సత్యంగా కనిపించారు. రొయ్యల చెరువులో పడిపోయిన తాళం చెవిని ఒక భారీ విద్యుదయస్కాంతంతో బయటకు తీయగా, దానితో పాటు తుపాకులు, ఇతర ఆయుధాలు రావడం టీజర్‌పై ఆసక్తిని పెంచింది. తాళం చెవికి ఉన్న 'ఐ లవ్ డాడ్' కీచైన్ సినిమాలో బలమైన భావోద్వేగ అంశం కూడా ఉందని సూచించింది.

## బిల్లు ఎగ్గొట్టిన ప్రబుద్ధులు



ఎల్. ముత్యాలబాబు, చీరాల | కోటేశ్వరరావు, చెరుకుపల్లి | పాముల చిననారాయణ, కనిగిరి | షేక్ సుబాని, పొన్నూరు



## నాన్‌వెజ్ పచ్చడి..

**తొక్కు లేని విస్తరి డ్యూయెట్ లేని సినిమా లాంటిది! చప్పచప్పగా ఉంటుంది. అదే పచ్చడి తోడైతే, అదీ నాన్-వెజ్ పచ్చడైతే.. అదిరిపోయే ఐటమ్ సాంగే! కాబట్టే, ముక్క లేందే ముద్ద దిగని వాళ్లంతామాంసాహార పచ్చళ్లను ప్రేమించేస్తున్నారు. వీటికో వెసులుబాటు ఉంది. ఓపికుంటే పెట్టుకోవచ్చు, కష్టం అనుకుంటే కొని తెచ్చుకోవచ్చు.**

ఆదివారం వచ్చిందంటే చాలు చికెన్, మటన్, చేపలు, రొయ్యలు.. ఇలా ఏదో ఒకటి కంచుట్లో ఉడికి కంచంలో చేరాల్సిందే. ముక్క కొరకాలంటే ఆదివారం వరకు ఆగాలా? అక్కర్లేదు. ఎప్పుడు కావాలంటే అప్పుడు వడ్డించుకునేలా పచ్చడి చేసి నిల్వ చేసుకోవచ్చు. అన్నిరకాల నాన్‌వెజ్ పచ్చళ్లను ఇంట్లోనే పెట్టుకుని ఆరగించేయవచ్చు.

సమస్యంతా నూనెతోనే. అంతంత నూనె ఆరోగ్యానికి మంచిది కాదు. ఖరీదైన వ్యవహారమే అయినా ఆలివ్ ఆయిల్ వాడితే ఎంతోకొంత నయం. ఉప్పు విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి. వీలైనంత తక్కువ వాడాలి. లేదంటే, మధ్యేమార్గం ఉండనే ఉంది. ముప్పూటలా వాడకుండా.. ఎప్పుడో ఓసారి మితంగా ఆరగించాలి.

చికెన్ పచ్చడి తయారీలోనూ ఊరగాయ విషయంలో తీసుకున్నన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. నీళ్లు తగలకుండా జాగ్రత్త పడితే, నెలరోజులైనా నిల్వచేసుకోవచ్చు. సరైన మోతాదులో లవంగాలు, దాల్చిన చెక్క, మిరియాలు, ఉప్పు, కారం, పసుపు మేళవించిన పచ్చడి ఔషధం లాంటిదే. జలుబు, రొంప పరార్.

వండిన కూర నచ్చకపోయినా, నోటికి కాస్త కారంగా తినాలని అనిపించినా, ఎప్పుడూ తినే కూరగాయలు బోర్‌కొట్టినా.. చికెన్ పచ్చడిని రంగంలో దించొచ్చు! కడుపునిండా కుమ్మేయవచ్చు. నిజానికి, చికెన్ కూరకంటే, పచ్చడి రుచే ఎక్కువ. సరైన ఉప్పు, కారం, మసాలాలతో నూనెలో తేలే నిల్వ పచ్చడిని వేలితో నాలుకకు అద్దుకుంటే జిహ్వా'వహ్వా' అనాల్సిందే.

జీవక్రియను సమన్వయపర్చడానికి, రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి చక్కని ఔషధంలా పనిచేస్తుంది చికెన్. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు ప్రొటీన్లు, విటమిన్లు పుష్కలం. తక్షణ శక్తిని ఇవ్వడంలోనూ దోహదపడుతుంది. చేపలు, పీతలు, రొయ్యలతోనూ నిల్వ పచ్చళ్లు చేస్తున్నారు. వీటిలోనూ అపారమైన పోషక విలువలు ఉంటాయి.

పచ్చడి తయారీలో బోన్‌లెస్ చికెనే వాడుతారు. ముక్కలను కూరకంటే కాస్త చిన్నగా కోసుకుంటే సమంగా ఉడుకుతాయి. ఈ పచ్చడిని ఒక్కో ప్రాంతంలో ఒక్కో పద్ధతిలో పెడతారు. కొందరు ఉప్పూకారం కలిపిన చికెన్‌ను నేరుగా నూనెలో వేయిస్తే, మరికొం దరు కాసేపు నీటిలో ఉడికించిన చికెన్‌ను నూనెలో వేయిస్తారు.



## గురువు లేని విద్య



ధర్మరాజు, ఆయన తమ్ముళ్లు వనవాసం చేస్తున్నప్పుడు వాళ్లను చూడటానికి లోమశ మహర్షి వచ్చాడు. కుశల ప్రశ్నలు అయిన తర్వాత లోమశుడు, 'ధర్మరాజా! మీరు తీర్థయాత్రలు చెయ్యండి. మనసు కొంత కుదుటపడుతుంది. తీర్థయాత్రలు చేసుకుంటూ అక్కడి స్థల విశేషాలు తెలుసుకుంటూ కాలక్షేపం చెయ్యండి. కాలం ఇట్టే గడిచిపోతుంది' అని సలహా ఇచ్చాడు.

లోమశుడి మాట ప్రకారం కొన్నాళ్లకు పాండవులు పుణ్యక్షేత్రాలు దర్శించడానికి వెళ్లారు. అలా వెళ్లినప్పుడు వాళ్లకు గంగానది ఒడ్డున రైభ్య మహర్షి ఆశ్రమం కనిపించింది. ఆ పక్కనే భరద్వాజుని ఆశ్రమం ఉంది. భరద్వాజుడు, రైభ్యుడు మంచి స్నేహితులు. ఇద్దరూ బాగా చదువుకున్నారు. నదీ తీరాన పక్కపక్కనే ఆశ్రమాలు ఏర్పర్చుకొని నివసిస్తుండేవారు. రైభ్యుడికి ఇద్దరు కొడుకులు. వారి పేర్లు పరావసు, అర్వావసు. వాళ్లిద్దరూ కూడా చక్కగా వేదం చదువుకొని గొప్ప పండితులుగా పేరు పొందారు. భరద్వాజుడికి ఒక్కడే కొడుకు. అతని పేరు యవక్రీతుడు. అతనికి రైభ్యుడన్నా, ఆయన కొడుకులన్నా గిట్టేది కాదు. పరావసు, అర్వావసులను చూసి యవక్రీతుడు అసూయపడేవాడు.

పరావసు, అర్వావసుల కన్నా తను గొప్పవాడు కావాలని ఇంద్రుణ్ని గురించి తపస్సు చేశాడు. నిప్పుతో ఒళ్లంతా మండించుకున్నాడు. ఇంద్రుడికి జాలి కలిగింది. భూ లోకానికి వచ్చి, 'ఎందుకు నాయనా ఇంత ఘోరమైన తపస్సు చేస్తున్నావు?' అని అడిగాడు. 'ఎవరూ చదువని వేద విద్యలన్నీ నాకు రావాలి. నేను గొప్ప పండితుణ్ని కావాలి. దానికోసం నేనీ కఠోర తపం చేస్తున్నాను. గురువు గారి దగ్గరికి పోవటం, ఆశ్రమవాసం చేయడం, కొన్నాళ్లు ఆయనకు సేవ చేయటం నాకు కుదరవు. అవేవీ లేకుండా విద్యలన్నీ క్షణాల మీద పొందటానికి ఈ తపస్సు చేస్తున్నాను. నన్ను ఆశీర్వదించండి' అని యవక్రీతుడు వేడుకున్నాడు. అది విని ఇంద్రుడు నవ్వాడు. 'పిచ్చివాడా! నీ తెలివి అపమార్గం పట్టింది. తక్షణమే వెళ్లి గురువును ఆశ్రయించు. ఆయన దగ్గర శుశ్రూష చేసి వేద విద్యలన్నీ నేర్చుకో. గురువు వద్ద నేర్చుకుంటేనే ఎవరికైనా చదువు అబ్బుతుంది. అది లేకుండా ఏం చేసినా ప్రయోజనం లేదు' అని హితవు పలికాడు.

కానీ, యవక్రీతుడుకి ఇంద్రుడి మాటలు నచ్చలేదు. ఇంకా ఘోరమైన తపస్సుకు పూనుకున్నాడు. ఇంద్రుడు మళ్లీ వచ్చి, 'నాయనా! మూర?ంగా ఏ పనీ చెయ్యకూడదు. నీ తండ్రిగారికి వేదాలు తెలుసు. ఆయన నీకు నేర్పుతారు. వెళ్లి వేదవిద్యలన్నీ నేర్చుకో. ఇలా ఒళ్లు కాల్చుకోవటం మానుకో' అని చెప్పాడు. యవక్రీతుడికి కోపం వచ్చి, 'నేను కోరిన వరం కనుక మీరు ఇవ్వకపోతే నా శరీరంలోని అవయవాలన్నిటినీ విరిచి ఈ అగ్నిగుండంలో పడేస్తాను' అన్నాడు. అలా ఉండగా ఒకనాడు యవక్రీతుడు గంగానదిలో స్నానం చెయ్యడానికి వెళ్లాడు. అక్కడ ఓ వృద్ధుడు నది ఒడ్డున కూర్చుని పిడికెడు పిడికెడు ఇసుక తీసి నదిలోకి విసురుతున్నాడు. అది చూసి యవక్రీతుడు 'ఏం చేస్తున్నావు. తాతా?' అని అడిగాడు. 'గంగానది దాటడానికి వంతెన కడుతున్నా' అన్నాడు ఆ వృద్ధుడు. ఆ మాటలకు యవక్రీతుడు పెద్దగా నవ్వాడు. 'వేగంగా పోయే ప్రవాహానికి ఇలా ఇసుకతో అడ్డంగా కట్టవేయడం కుదరని పని. వేరే మార్గం చూడు' అని సలహా ఇచ్చాడు. 'గురువు లేకుండానే, అసలు చదువకుండానే, కష్ట పడకుండానే విద్య రావాలని కొందరు ఎలా తపస్సు చేస్తున్నారో! అలాగే నేనూ గంగానదికి ఇసుకతో వంతెన కడుతున్నా' అని వృద్ధుడు బదులు చెప్పాడు. ఆయన ఎవరో యవక్రీతుడికి అప్పుడు అర్థమైంది! వెంటనే కాళ్లమీద పడ్డాడు. ఇంద్రుడు నవ్వుతూ యవక్రీతుడిని దగ్గరకు తీసుకుని, 'నీ తండ్రి దగ్గర వేద విద్యలు నేర్చుకో. అనతికాలంలోనే నువ్వు గొప్ప విద్వాంసుడివి అవుతావు' అని ఆశీర్వదించాడు.

## మాస్క్‌తో సమస్యలా?

మాస్క్.. కరోనా నుంచి కాపాడుతుంది. కానీ, మాస్క్ దుష్ప్రభావాల నుంచి చర్మాన్ని కాపాడేదెవరు? ఈ విషయంలో మనకు మనమే రక్ష. గత రెండేండ్ల నుంచి ఫేస్ మాస్క్, శానిటైజర్, గ్లౌజ్ రోజువారీ జీవితంలో భాగమయ్యాయి. కానీ, గంటల తరబడి ముఖానికి మాస్క్ పెట్టుకోవడంతో చర్మ సమస్యలు అధికంఅవుతున్నాయి. మొటిమలు, దద్దుర్లు, దురద చుట్టుముడుతున్నాయి. అదేపనిగా శానిటైజర్లు వాడటంవల్ల చర్మం పొడిబారిపోతున్నది, గోళ్లకు పగుళ్లు వస్తున్నాయి. రోజూ రాత్రి నిద్రపోయే ముందు చేతులకు, గోళ్లకు, చర్మానికి మాయిశ్చరైజింగ్ క్రీమ్ రాసుకోవాలి. రెండురోజులకు ఓసారి 50 మిల్లీలీటర్ల రోజ్ వాటర్‌లో ఒక టీ స్పూన్ గ్లిజరిన్ కలిపి, ఆ మిశ్రమాన్ని చేతులకు రాసి అరగంట తర్వాత కడిగేయాలి. మాస్క్ కప్పేసే ప్రాంతంలో మేకప్ వేయకూడదు. మాస్క్ ఎంపికలో కూడా జాగ్రత్త అవసరం. నూలు, సహజమైన పట్టు మాస్క్‌లు మాత్రమే తీసుకోవాలి. దీనివల్ల దురద, మంట వంటి సమస్యలు రావు. హ్యాలురోనిక్ యాసిడ్‌గల మాయిశ్చరైజర్, సీరమ్, క్రీములను రోజుకు రెండుసార్లు చర్మానికి రాయాలి. తాగునీటితో పాటు కొబ్బరినీళ్లు, పండ్లరసాలు, సూప్‌లు, మజ్జిగ, నీటిశాతం ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలు తీసుకుంటే చర్మం తేమను కోల్పోకుండా ఉంటుంది.



## జుట్టు ఎక్కువగా రాలిపోతున్నదా..

**ఇటీవల కాలంలో చిన్నాపెద్దా వయసుతో తేడా లేకుండా వేధిస్తున్న సమస్య జుట్టు చిట్లిపోవడం, రాలిపోవడం. ఈ సమస్యలకు అనేక షాంపూలు, మందులు ఉన్నప్పటికీ అవి తాత్కాలికం మాత్రమే. సహజసిద్ధంగా లభించే పదార్థాలతో జుట్టుని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అదెలాగో చూద్దాం.**

ఎండ, ఇతర కారణాల వల్ల కొందరికి జుట్టుచిట్లడమేకాక ఊడిపోతుంది. నిమ్మరసం, ఆలివ్‌నూనె కలిపి తలకు పట్టించాలి. 20 నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే ఈ సమస్య దూరమవుతుంది.

తేనె తీసుకొని తడి జుట్టుకు పట్టించాలి. 20 నిమిషాలపాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల అతినీలలోహిత కిరణాల నుంచి జుట్టును కాపాడుకోవచ్చు.

జుట్టు నిర్జీవంగా కనిపిస్తున్నదా? పుల్లటి పెరుగులో తేనె వేసి బాగా కలుపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించాలి. 30 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ పద్ధతిని వారానికి ఒకసారి చేస్తే జుట్టు నిగనిగలాడుతుంది. ఆరోగ్యంగా కూడా ఎదుగుతుంది.

కలబంద రసానికి, తేనె, నిమ్మరసం కలిపి ఈ మిశ్రమాన్ని తలకు పట్టించాలి. 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల జుట్టుకి, మాడుకి కావలసిన తేమ అందుతుంది.

రోజ్‌వాటర్‌ను తలకు పట్టించాలి. 30 నిమిషాల తర్వాత వెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా వారానికి ఒకసారి చేసినా జుట్టు రాలకుండా ఉంటుంది. దీంతోపాటు చుండ్రుకు కూడా చెక్ పెట్టవచ్చు.



## లావైపోయాను.. కాపురానికి పనికిరానా?



మేడం నమస్తే. నా వయసు యాభై అయిదు. కొద్దిగా లావయ్యాను. ఆకర్షణ కోల్పోయాను. మెనోపాజ్ దశలో ఉన్నాను. అలా అని, నేను సెక్స్ జీవితానికి పనికి రానా? మా వారు తరచూ నాతో ఇలాంటి మాటలే అంటుంటారు. ఆయనకి 63 ఏండ్లు. బట్ట తల. పెద్ద పొట్ట. తనలో సెక్స్ బలహీనతలను పెట్టుకొని నన్ను సతాయిస్తున్నారు. ఈ వేధింపులు చిరాగ్గా అనిపిస్తున్నాయి. నన్నేం చేయమంటారు?

లీల గారూ! మీకు యాభై అయిదు. మీ వారికి అరవై మూడు. ఆయన మేల్ మెనోపాజ్‌కి చేరుకోలేదా? ఇంకా యవ్వనంలోనే ఉన్నారా? బట్టతల, బాన పొట్ట, సెక్స్‌లో బలహీనత ఆయనకూ వచ్చాయని గుర్తు చేయండి. యవ్వనకాలమంతా మీతో గడిపిన ఆనందకర దాంపత్య జీవితానికి విలువే లేదా? తనలో లోపాలు పెట్టుకొని మిమ్మల్ని వేధించడం లౌక్యం కాకపోతే మరెమిటి? వయాగ్రా వేసుకుంటే తప్ప దాంపత్యం నెరపలేని ఆ పెద్ద మనిషి కొద్దిపాటి లావు మినహా మరే లోపమూ లేని మిమ్మల్ని వేధించడం ఏమిటి? స్త్రీ పురుషులు మెనోపాజ్/ఆండ్రోపాజ్ దశలకు చేరుకున్నాక.. ఇద్దరికీ హార్మోన్ల లోపాలకు సంబంధించిన శారీరక, మానసిక సమస్యలు ఉంటాయి. స్త్రీలలో ఈస్ట్రోజెన్ హార్మోన్ లోపం వల్ల యోని నాళం పొడిబారిపోతుంది.

కలయికలో మంట, నొప్పి కారణంగా సెక్స్ పట్ల భయం, విముఖత వెంటాడుతాయి. హార్మోన్ల లోపం ఫలితంగా డిప్రెషన్‌కు, మానసిక ఒత్తిడికి గురవుతారు. ఇవన్నీ కలిసి సెక్స్ పట్ల ఆసక్తిని తగ్గిస్తాయి. భార్య మాత్రమే ముసలిది అయిపోయిందనీ, తానింకా యవ్వనంలోనే ఉన్నానన్న భ్రమల్లో బతికే భర్తల వల్ల ఇంకా చిరాకు పెరిగిపోతుంది. మీ భర్త మారాల్సిందే. మీ చికిత్స విషయానికి వస్తే.. పొడిబారిన యోనిలోకి ఈస్ట్రోజెన్ హార్మోన్ క్రీమ్ వాడాలి. ఈస్ట్రోజెన్ హార్మోన్స్ లభించే సోయా బీన్స్ లాంటి ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. చక్కెర తగ్గించాలి. దానివల్ల కొవ్వు పేరుకు పోదు.. రోజూ వాకింగ్, యోగా చేస్తూ ఉంటే..ఉత్సాహంగా ఉంటారు. డిప్రెషన్‌ను తగ్గించే హెల్దీ హార్మోన్లు విడుదల అవుతాయి. క్రమేపీ లైంగిక జీవితం కూడా మెరుగు అవుతుంది.

## ఆఫీస్‌లో మైగ్రేన్ సమస్యలా..?



**మైగ్రేన్ ఒకరకమైన తలనొప్పి. అది నరాల రుగ్మత. తరచుగా వేధిస్తూ, తట్టుకోనేంత బాధిస్తుంది. తలలో ఓ వైపు మాత్రమే వేధిస్తుంది. తరచూ వచ్చే ఈ నొప్పి తీవ్రత ఒక మోస్తరు నుంచి తీవ్రంగా ఉంటుంది. పురుషుల్లో కంటే స్త్రీలలో మూడు రెట్లు ఎక్కువ. అనవసరపు ఆలోచనలతో గతం గురించి తీవ్రంగా ఆలోచించేవారికి ఈ సమస్య రావచ్చు. నిద్రలేమి, డిప్రెషన్, ఎక్కువసేపు ఎండలో ఉండటం, మహిళల్లో బహిష్టుకు ముందు లేదా తర్వాత ఈ సమస్య తలెత్తే అవకాశాలు ఉన్నాయి.**

**మైగ్రేన్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రకారం, ప్రపంచంలో కోటి మందికి పైగా మైగ్రేన్‌తో బాధపడుతున్నారు. దీని వల్ల వచ్చే తలనొప్పిని ఇంట్లోనైతే ఎలాగోలా మేనేజ్ చేసుకోవచ్చు. అదే ఆఫీసులో ఐతే.. చాలా ఇబ్బందిగా ఉంటుంది. పని చేస్తున్నప్పుడు పెద్ద సమస్యగా మారుతుంది.**

**హెల్త్‌లైన్ వెబ్‌సైట్ నివేదిక ప్రకారం, 90 శాతం మంది మైగ్రేన్ రోగులు తలనొప్పి వచ్చినప్పుడు సరిగ్గా పని చేయలేకపోతున్నారు. ఈ వ్యాధి కనిపించదు. అందుకని చుట్టుపక్కల వారికి ఆ రోగి బాధను అర్థం చేసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది.**

**యజమానికి వివరించాలి..** మైగ్రేన్ నొప్పి కనిపించదు. చెబితే తప్ప ఎదుటి వారికి తెలియదు. ఆఫీసులో బాస్, హ్యూమన్ రిసోర్స్ సిబ్బందితో మీరు ఎదుర్కొంటున్న సమస్యను వివరించండి. మైగ్రేన్ దాడి కారణంగా ఎంత ఇబ్బందిపడుతున్నారో వారికి చెప్పండి. వారు మీ సమస్యను అర్థం చేసుకోని పక్షంలో, డాక్టర్ ఇచ్చిన సలహాలను వారికి చూపి సాయం పొందండి.


**ప్లాన్ ముఖ్యం..** ఆఫీసులో మైగ్రేన్ దాడులను ఎదుర్కొనేందుకు ప్రణాళిక చాలా ముఖ్యం. ఎలాంటి సమస్య లేనప్పుడు టార్గెట్ కంప్లీట్ చేయడంపై దృష్టి పెట్టండి. మీ స్థానంలో పని చేయడానికి సహోద్యోగుల సహాయం తీసుకోండి. ఇంటికి వెళ్లేటప్పుడు ఆటో లేదా ట్యాక్సీ సురక్షితమైనవని మరిచిపోకండి.

**వీటికి దూరంగా ఉండాలి..** ప్రకాశవంతమైన లైట్లు, శబ్దాలు, బలమైన వాసనలు మీ క్యాబిన్ పరిసరాల్లో లేకుండా చూసుకోండి. కంప్యూటర్ మానిటర్ కాంతి తక్కువగా ఉంచుకోండి. డెస్క్ లైట్ కూడా తక్కువగా ఉండేట్లు చూడండి. అవసరమైతే మేనేజర్ తో మాట్లాడి మరో చోటికి మీ డెస్క్‌ను తరలించుకోండి. అలాంటి ప్రాంతం లేకపోతే.. చెవుల్లో ఇయర్ ప్లగ్స్ పెట్టుకుని శబ్దాలను నివారించుకోవాలి. పెర్ఫ్యూమ్ లను వాడే సిబ్బందికి దూరంగా ఉండండి.

**ఒత్తిడిని నివారించాలి..** ఆఫీసులో పని గురించి ఆందోళన సహజమే. అయినప్పటికీ నిరంతరం ఒత్తిడికి గురికాకుండా చూసుకోవాలి.ఆఫీసులో ఒత్తిడిని నివారించు కోవడానికి 5-10 నిమిషాల చొప్పున విరామం తీసుకోవాలి. శ్వాస వ్యాయామాలు, ధ్యానం చేయవచ్చు లేదా బయట నడవవచ్చు.

**ఎస్కేప్ గదిని కనుక్కోవాలి..** ఆఫీసులో పనిలో ఉండగా అనారోగ్యంగా అనిపిస్తే ఒంటరిగా కాస్సేపు గడిపేందుకు ఆఫీసులో ఒక గదిని గుర్తించండి. మైగ్రేన్ లక్షణాలు కనిపించిన సమయాల్లో ఈ గదిలో కాస్త విశ్రాంతి తీసుకుంటే కొంత ఉపశమనం పొందవచ్చు.

**ఆఫీసులోనూ మందులు..** మైగ్రేన్ ప్రథమ చికిత్స వస్తు సామగ్రిని మీ డెస్క్‌లో సిద్ధంగా ఉంచుకోవాలి. దీనిలో అవసరమైన అన్ని మందులు పెట్టేలా చూసుకోవాలి. డీహైడ్రే షన్, ఆకలిని నివారించేందుకు అదనపు నీటి సీసాలు, ఆహార పదార్థాలు అందు బాటులో పెట్టుకోవాలి. లోబీపీకి ఉపయోగపడే కొన్ని స్నాక్స్‌ను డెస్క్‌లో దాచిపెట్టుకోవడం ఉత్తమం.



## కష్టాలను ఆహుతి చేస్తూ..

సంక్రాంతికి ముందురోజు భోగి పండుగ చేసుకుంటారు. గోదాదేవి రంగనాథుడిలో లీనమై భోగాన్ని పొందింది ఈ రోజే. దీనికి సంకేతంగా భోగినాడు గోదాదేవి, రంగనాథస్వామి కల్యాణాన్ని నిర్వహిస్తారు. సుఖాలను ప్రసాదించమని భగవంతుణ్ని కోరుకునే రోజు ఇది. సంక్రాంతి వ్యవసాయదారుల పండుగ. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఇంటికి చేరుకున్న ఈ తరుణంలో కష్టాలకు వీడ్కోలు పలుకుతూ తమ ఇల్లు భోగభాగ్యాలతో తులతూగాలని రైతులు కోరుకుంటారు. ఈ సందర్భంగా ఇన్నాళ్లూ తమను పట్టి పీడించిన దారిద్ర్యాన్ని తరిమికొడుతూ, కష్టాలన్నిటినీ అగ్నిలో ఆహుతి చేస్తూ భోగిమంటలను వేయడం ఆచారంగా మారింది. ఈ మంటల వెనుక ఆరోగ్యానికి సంబంధించిన శాస్త్రీయ కోణమూ దాగి ఉంది.

దక్షిణాయనంలో అధిక భాగం అనారోగ్యం కలిగించే వాతావరణం ఉంటుంది. ముఖ్యంగా చలికాలంలో శ్వాస సంబంధమైన రోగాలు వ్యాపిస్తుంటాయి. వాటి నివారణ కోసం ఆవుపేడతో చేసిన పిడకలు, మామిడి, మేడిచెట్ల కర్రలతో భోగిమంటలు వేస్తారు. అందులో ఆవునెయ్యి వేస్తారు. భోగిమంటలు వెచ్చదనాన్ని ఇవ్వడంతోపాటు అందులోంచి వెలువడే శక్తి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. అందుకే భోగిమంటలకు అంత ప్రాధాన్యం ఏర్పడింది.



Printed, Published & Owned by **Mandalapu Benarji Naddh** and Printed at Raghava Printers, N.T.R. journalist Colony, Near Dakshnya, J.K.C. College Road,GUNTUR,and Published at N.T.R. journalist Colony, Near Dakshnya, J.K.C. College Road,GUNTUR, Editor.: Mandalapu Benarji Naddh

## కనిగిరిలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

కనిగిరి (కాకతీయ) సెప్టెంబర్ 4 : పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానంలో శుక్రవారం సాయంత్రం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. కృష్ణభగవాన్ కు వేదపండితులు పంచామృత అభిషేకం వైభవంగా నిర్వహించారు. అనంతరం అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. భక్తులు 108 రకాల ప్రసాదాలు స్వామి వారికి నివేదించారు. చిన్నారులు శ్రీ కృష్ణ, గోపికలు వేషధారణలు అలరించాయి. మహిళలు విష్ణు సహస్రనామ స్తోత్రం పాటించారు.అర్చకులు మణి కంఠస్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సద్గురు సాయి సేవా సమితి అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం, దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులు రెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, ఉపాధ్యక్షులు వీసి రామశాస్త్రి, సింగరాజు మాలకొండేశ్వరరావు, ఏసీ చెంచులు, కమిటీ సభ్యులు బుసిరెడ్డి నాగేశ్వర రెడ్డి, మల్లికార్జున రావు, గంగిరెడ్డి ప్రసాదు రెడ్డి మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న మాజీ ఏఎంసీ ఛైర్మన్ దారపనేని



కనిగిరి (కాకతీయ) సెప్టెంబర్ 4 : కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో వెలసి ఉన్న ఆవుదేవర, శ్రీకృష్ణ దేవస్థానంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని శ్రీకృష్ణ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా దారపనేని, బైరెడ్డి మాట్లాడుతూ శ్రీ మహావిష్ణువు ఎనిమిదవ సంపూర్ణావతారమైన శ్రీకృష్ణుడు ఆవిర్భవించిన పవిత్రమైన రోజు అని, భూమిపై దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం మరియు ధర్మాన్ని నిలబెట్టడానికి శ్రీకృష్ణుడు శ్రావణమాసంలో శుక్లపక్షం అష్టమి తిధినాడు అర్థరాత్రి రోహిణి నక్షత్రంలో జన్మించాడని పేర్కొన్నారు. ఈసందర్భంగా దేవస్థానం నిర్వాహకులు మాజీ ఏఎంసి దారపనేని, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి, దారపనేని చిన్న చెన్నయ్య, యరసింగ్ వెంకటేశ్వర్లు, మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, దారపనేని రాజేంద్రప్రసాద్, మిరియం సుబ్బరాయుడు, తిరివీధి చంద్రశేఖర్, కల్లూరి సురేష్ చౌదరి, మట్లే రాహుల్ యాదవ్,యరశింగ్ రాయుడు, మానం కొండలరావులను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చెనికల కొండయ్య (పెద్దాయన) చెనికల వారి బ్రదర్స్, మానం వారి బ్రదర్స్, దేవస్థాన నిర్వహణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై,అప్రమత్తంగా ఉండండి ..ఎస్సై గోపాల్ కృష్ణ



అమడగూరు, కాకతీయ ప్రతినిధి సెప్టెంబర్ 4 : అమడగూరు మండలంలో కొట్టు వారి పల్లి లో,ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నేరాలకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్త పడాలని ఎస్సై గోపాల్ కృష్ణ సూచించారు. శుక్రవారం మండలంలోని కొట్టువారిపల్లి గ్రామంలో ఎస్సై గోపాలకృష్ణ సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కోసం గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళల భద్రత,మాదక ద్రవ్యాలు వలన కలిగే దుష్ప్రభావాలు,సైబర్ నేరాలు,సేఫ్టీ,రోడ్డు సేఫ్టీ, శక్తియాప్,డిజిటల్ మోసాలు,మహిళలు,బాలికలపై జరిగే నేరాలు,డ్రంక్ అండ్ డ్రైవ్,బాల్య వివాహాలు, ఫోక్సో కేసులు,గుడ్ టచ్-బ్యాడ్ టచ్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్దాలు,ఈవ్ టీజింగ్లపై ప్రజలకు వివరించారు.గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని,ఎలాంటి ఫ్యాక్షన్ గొడవలకు వెళ్లకూడదని.తమ పిల్లలను బాగా చదివించుకోవాలని సూచించారు.కొత్త వ్యక్తులు ఎవరైనా మీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.సమాజంలో ప్రస్తుతం ఆన్లైన్ మోసాలు అధికమయ్యాయని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీలు,ఖాతాల వివరాలు అడిగితే చెప్పకూడదన్నారు.చదువుకోవాల్సిన వయస్సులో విద్యార్థులు చెడువ్యసనాలకు బానిసలు కాకూడదన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనించాలని సూచించారు.ఈవ్ టీజింగుకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.ద్విచక్ర వాహనాలు నడిపేవారు లైసెన్స్ కలిగి ఉండి హెల్మెట్ కచ్చితంగా ధరించాలన్నారు.

## కొట్టాలపల్లిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



యాడికి,(కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 04: యాడికి మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామంలోని రాధాకృష్ణ దేవాలయంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, కొట్టాలపల్లి యువత సహకారంతో విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో యాడికి,



కొట్టాలపల్లి,వేములపాడు విజన్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిట్లు, నాటికలు, కృష్ణాష్టమి జన్మవృత్తాంతం, కృత్య ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు,గ్రామస్థులు అభినం దించారు..అనంతరం రాధాకృష్ణ దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, కొత్తరాయుడు, కోటి, ప్రసాద్, ఓబులేసు, నాగరాజుతో పాటు మహిళా ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

- అన్ని చెరువులనూ సాగర్ నీటితో నింపాలి
- తాగునీటికి ఇబ్బంది లేకుండా నాలుగు నెలల నిల్వలు ఉండాలి
- అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశం



అద్దంకి(కాకతీయ ప్రతినిధి)సెప్టెంబర్ 04:
ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి భవిష్యత్‌లో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎన్ఎస్‌పీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష నిర్వహించారు. అందుబాటులో ఉన్న సాగర్ జలాలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నోటిఫైడ్, అన్‌నోటిఫైడ్ చెరువులతో పాటు నీటి గుంటలను కూడా నింపి భవిష్యత్ అవసరాలకు నీటిని నిల్వ చేయాలన్నారు. తాగునీటికి కనీసం నాలుగు నెలల పాటు ఇబ్బంది లేకుండా ఇప్పటి నుంచే నీటి నిల్వలు పెంచుకోవాలని స్పష్టం చేశారు.

**నీటి వృథాను అరికట్టాలి**

చెరువులు, కాలువల్లో నిల్వ ఉన్న నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా చేయకుండా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. సాగర్ నుంచి విడుదలవుతున్న నీరు దుర్వినియోగం కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. చెరువుల్లో నీటిని అక్రమంగా బయటకు తరలించే పరిస్థితి లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో నీటిని పంపింగ్ చేసి చెరువులను నింపేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి నిల్వలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, అవసరమైన మరమ్మతులు, ఇతర పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**కాలువలపై ఆరా**

అద్దంకి బ్రాంచ్ కెనాల్, మెయిన్ కెనాల్, దర్శి బ్రాంచ్ కెనాల్, ఒంగోలు బ్రాంచ్ కెనాల్‌లకు ప్రస్తుతం విడుదలవుతున్న నీటి వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట నీటి విడుదలను పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కాలువల ద్వారా వస్తున్న నీటిని సమర్థంగా వినియోగించి చెరువులను నింపేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

**తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి**

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. అవసరమైన సిబ్బంది, యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న ప్రతి నీటి వనరును సంరక్షించి, భవిష్యత్ అవసరాలకు సరిపడా నీటిని నిల్వ చేసుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సమీక్షలో ఎన్ఎస్‌పీ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి విశేష అభిషేకాలు

కనిగిరి (కాకతీయ) సెప్టెంబర్ 4 : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం సాయంత్రం 4వ శ్రావణ శుక్రవారం, కృష్ణాష్టమి పర్వదినాలను పురస్కరించుకొని శ్రీ వాసవి కన్యకా





పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకాలు, శ్రీ చక్ర కుంకుమ పూజలు, వింజమర సేవ తదితర విశేష పూజా కార్యక్రమాలను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ పరమాత్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో పల్లకి సేవ, నవ హారతుల సేవ తదితర విశేష పూజలు నిర్వహించారు. 4వ శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారిని విశేష ఆభరణాలు, వివిధ పుష్పాలతో అందంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలు ఆలయ గౌరవాధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు దేవకి శ్రీనివాసులు, కార్యదర్శి కొలిపర్తి వెంకటస్వామి , ట్రెజరర్ బచ్చు రమేష్, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో దిగ్విజయంగా నిర్వహించారు.

## వంటా.. వార్పుతో భారాస నిరసన



చర్ల (కాకతీయ ): బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు శుక్రవారం చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై వంటా వార్పుతో నిరసన తెలిపారు. చర్ల పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన వంట వార్పు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం నాయకులు మానె రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో అంతా మోసాల మయంగానే మారిపోయిందని విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలులో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలువునా మోసగించిందని ఆక్షేపించారు. రైతులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలను మాయ మాటలతో రేవంత్ సర్కార్ వంచించిందని ఆక్షేపించారు. ప్రజావ్యతిరేక విధానాలపై భారాస పోరాటాలను కొనసాగిస్తుందన్నారు. కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, సయ్యద్ అజీజ్,పంజా రాజు, కాకి అనిల్, తెగడ సర్పంచ్ జమ్ముల మురళీ, ఉపసర్పంచ్ పాగా రాంప్రసాద్, కుప్పల నిరంజన్, కుప్పల సౌజన్య, కొంబత్తిన రాము, గోరింట్ల వెంకటేశ్వరరావు, అంబోజి సతీష్, తడికల బుల్లెబ్బాయి, పాసిగంటి సంతోష్, సర్పంచులు సర్పంచులు బెండ బోయిన సుహాసిని, సోయం నాగలక్ష్మీ పాల్గొన్నారు.

## కాకతీయ తెలంగాణమ్

## ఉపాధ్యాయులే దేశ నిర్మాణికులు..!!

సూర్యాపేట(కాకతీయ) సెప్టెంబర్ 4 :

**అజ్ఞాన చీకటిని చీల్చే జ్ఞాన జ్యోతులు ఉపాధ్యాయులు .**
**జ్ఞాన సమాజాన్ని నిర్మించే తత్వవేత్తలు ఉపాధ్యాయులు.**
**కవి అక్షరజన్మకు కారకులు.**
**చట్టసభలకు వెళ్లే నాయకులను నిర్మించిన నిర్మాణకులు.**
**రక్షకబటులను రూపించిన రూపకులు.**
వైద్యున్ని సృష్టించిన విశ్వ జ్ఞానులు .
**న్యాయాధిపతికి పాఠాలు నేర్పిన బోధకుకు. సమాజంలో మొదటివాడు సమాజ శ్రేయస్సు కోరేవాడు సమ సమాజ నిర్మానికుడు సమాజంలో చిట్ట చివరివాడు ఆయనే ఉపాధ్యాయుడు..!! ఉపాధ్యాయులందరికి పాదాభివందనాలు..!!**

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర చాలా గొప్పది కేవలం తన వృత్తి నిర్వహణలో పాఠాలు చెప్పడానికే పరిమితం కాదుకాని.సమాజ నిర్మాణంలో బాధ్యతాయుతమైన పౌరులను తయారు చేస్తూ దేశ అభివృద్ధి చేయడంలో ప్రపంచంలో మన దేశాన్ని ఉన్నత స్థితిలో ఉంచడానికి ముఖ్య పాత్ర పోషిస్తున్నారని చెప్పకనే చెప్పవచ్చు. దేశ భవిష్యత్తుకు తరగతి గదిలోనే పునాది వేస్తూ వ్యక్తిత్వ వికాసం: విద్యార్థులలో పెంచి మంచి అలవాట్లు, క్రమశిక్షణ, నైతిక విలువలను విద్యార్థులకు నేర్పిస్తూ .ప్రతిభను గుర్తించడం: ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. దానిని గుర్తించి, ప్రోత్సహించి వారిని సరైన మార్గంలో నడిపిస్తారు.దేశ భవిష్యత్తు కోసం: రేపటి తరం నాయకులను, శాస్త్రవేత్తలను, వైద్యులను, ఇంజనీర్లను, జడ్జి లను, న్యాయవాదుల, కవులను, మేధావులను తయారుచేసేది ఉపాధ్యాయులే.ఒక దేశం ఎంత గొప్పది అనేది ఆ దేశం దగ్గర ఎన్ని అణుబాంబులు ఉన్నాయనే దానిపై ఆధారపడదు. ఆ దేశంలోని తరగతి గదిలో ఉపాధ్యాయుడు ఎంత గొప్పగా పాఠం చెబుతున్నాడనే దానిపై ఆధారపడి ఉంటుంది.

యుద్ధంలో గెలవడం ఒక దేశాన్ని కొన్నేళ్లు నిలబెడుతుంది, కానీ ఒక మంచి తరాన్ని తయారు చేయడం ఒక దేశాన్ని వందల ఏళ్లు నిలబెడుతుంది. ఆ తరాన్ని తయారు చేసే శిల్పి ఉపాధ్యాయుడే.

గురువు అంటే ఎవరు? ఉద్యోగి కాదు, ఒక తత్వం:

గురువు అంటే జీతం కోసం పనిచేసే ఉద్యోగి కాదు. అది ఒక తపస్సు. ఒక తల్లి తన బిడ్డకు 5 ఏళు వచ్చే వరకు నడక నేర్పుతుంది. కానీ ఒక గురువు ఆ బిడ్డ జీవితాంతం ఎలా నడవాలో నేర్పుతాడు. ఒక విద్యార్థి పెద్దవాడై తన వ్యక్తిత్వానికి , సంస్కారంతో. సమ సమాజాన్ని నిర్మాణం ఎలా నేర్పించే ఒక సంఘసంస్కర్త ఉపాధ్యాయుడు:ఒక సమాజం కూలిపోకుండా నిలబడాలంటే నాలుగు స్తంభాలు గట్టిగా ఉండాలి. అవి - నీతి, నిజాయితీ, వివేకం, సేవాభావం. ఈ నాలుగింటినీ ఒక విద్యార్థిలో నాటేవారు ఉపాధ్యాయులు.



ఒక డాక్టర్ ప్రాణం పోస్తాడు, కానీ ఆ డాక్టర్ లో మానవత్వాన్ని నింపేది గురువే.ఒక కలెక్టర్ న్యాయం చేస్తాడు, కానీ ఆ కలెక్టర్ లో నిజాయితీని నింపేది గురువే. ఒక సైనికుడు దేశం కోసం ప్రాణం ఇస్తాడు, కానీ ఆ సైనికుడిలో దేశభక్తిని నింపేది గురువే.అందుకే ఉపాధ్యాయుడు ఒక వ్యక్తిని తయారు చేయడు, ఒక వ్యవస్థను తయారు చేస్తాడు.

ఉపాధ్యాయులు మనకు వెలుగు దివ్వెలు. చుట్టూ ఉన్నవారికి వెలుగునిస్తూనే ఉంటారు. తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడు అత్యంత ఆనందాన్ని పొందేది ఉపాధ్యాయుడే. సమాజంలో ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులను గౌరవించడం, వారి సేవలను గుర్తించడం మన కనీస బాధ్యత.

**వ్యాసం రచయిత: గట్టిగుండ్ల రాము జర్నలిస్టు**

## రాష్ట్రవ్యాప్త చలో ఐటీడీఏ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

చర్ల (కాకతీయ ): ఈ ఈనెల 7వ తేదీన ఏటూరు నాగారంలో చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త చలో ఐటీడీఏ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణకుమార్ పిలుపునిచ్చారు. చర్లలో సంఘం పొలిట్ బ్యూరో సభ్యుడు వాసం ముసలయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. ఎస్టీ జాబితా నుంచి లంబాడిలను తీసేయాలని, 5 షెడ్యూల్ ఏరియా ఆదివాసి వనరులు, ఆదివాసుల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతం వనరులు అయినటువంటి ఇసుక, బొగ్గు, కరెంట్, అడవి సంపద, గోదావరి నీళ్లను, దొంగతనంగా దోసుకుంటుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు, ఆదివాసులు అభివృద్ధి మీద చిత్తశుద్ధి ఉంటే 80 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఆదివాసి సమాజాన్ని , బయటి ప్రపంచానికి దూరంగా ఉంచారని భారత రాజ్యాంగ 5 వ షెడ్యూల్ హక్కులను కూడా పాలకులు హరించారని విమర్శించారు, ప్రభుత్వాలు ఆదివాసులు కాళ్ల దగ్గర సహజ సంపదను దోచుకోవడానికే పోటీ పడుతున్నాయని, పోటీలో ఆస్కార్ అవార్డు ఇవ్వాలని చేయబడ్డారు, గోదావరి నీళ్లు ఆదివాసి ప్రాంత ప్రజలకు ఉపయోగపడకుండా సీతారామ ప్రాజెక్ట్ మరియు సీతమ్మ సాగర్, పోలవరం ప్రాజెక్టు పేరుతో మైదాన ప్రాంత గిరిజనేతరులకు దారా దత్తం చేస్తున్నారని, ఆదివాసులకు ఒక్కడి నీళ్లు ఇచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదని విమర్శించారు, ఆదివాసి ప్రాంత ఇసుక హైదరాబాద్ పట్టణ ప్రాంతానికి పోనిదే తెలంగాణ ప్రభుత్వానికి రెవెన్యూ ఆదాయం లేదని అన్నారు.1/70 భూమి చట్టంపై గిరిజనేతరులు సుప్రీంకోర్టులో కేసు వేశారు దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసుల తరఫున ఇంప్లిట్ కౌంటర్ సమర్పించలేక పోవడం దురదృష్టకరం అన్నారు, గోదావరి నీళ్లు,బొగ్గు బొగ్గుతో తయారయ్యే కరెంటు,అటవీ టెకు సంపద,గోదావరి సారావంతమైన భూములు గిరిజనులకి చెందుతాయి అన్నారు. భద్రాచలం ఐ టీ సీ కర్మాగారంలో ఆదివాసీల ఉద్యోగా వాటా ఎంత, కంపెనీ యొక్క 1976 mou ఆదివాసుల వాట ధనం ఎక్కడని ప్రశ్నించారు. కే టి పి ఎస్ బి టి పి ఎస్ లో ఆదివాసీల ఉద్యోగాలు ఎక్కడ, వాటి షేరు మార్కెట్ ఆదివాసి వాటా ఏ మాయ? సింగరేణి బొగ్గు ఉద్యోగాలు ఏమైపోయా? సింగరేణి వార్షిక ఆదాయం లో ఆదివాసుల శాతం ఎక్కడ? తెలంగాణ వాడు, ఆంధ్రా వాణి తరుముతే ఆదివాసి ప్రాంతంలో ఉన్నటువంటి ఆదివాసి ఓనరులను దోచుకునే వారిని



పొలిమేరలు దాటే వరకు తరుముతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మా వనరులు దోచుకునే ప్రభుత్వాల కు తుడం దెబ్బ రాష్ట్ర కమిటీ సవాల్ విసురుతుందన్నారు.ఆదివాసులు అభివృద్ధి పరచడం చేతకాకపోతే గోదావరి పర్యాయక ప్రాంతం ఐదో షెడ్యూల్ ఏరియా ఆదివాసి ప్రాంతాన్ని కలిపి ప్రత్యేక ఆదివాసి రాష్ట్రం ఏర్పాటు చేయాలని ఉద్యమాను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మరియు చర్ల మండల తుడం దెబ్బ నూతన మండల కమిటీ మరియు అనుబంధ విద్యార్థి కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇర్పా. ప్రకాష్ దొర, తుడుశీ దెబ్బ మండల అధ్యక్షులు పూనెం.రవికిరణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కలం. శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి. కోరం.భిక్షపతి,ఉపాధ్యక్షులు తూర్రం.ఆదినారాయణ, సోడి .రవీంద్ర లను ఎన్నుకొన్నారు

## కృష్ణుడి వేషధారణలో వాసవి అమ్మవారు..

యాడికి,(కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 04: యాడికి మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ప్రతి శుక్రవారం నిర్వహించే చోడశోపచార పూజలతో పాటు కృష్ణాష్టమి సందర్భంగా అమ్మవారికి శ్రీకృష్ణుని వేషధారణ చేపించారు.ఈ సందర్భంగా నెమలి సింహాసనాన్ని ఏర్పాటు చేసి రాధాకృష్ణుల విగ్రహాలు, బొమ్మల కోలాటాలు, వివిధ రకాల పూలతో ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. చిన్నారులకు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలు వేయించి ఉట్టి కొట్టించే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణ అష్టోత్తర నామాలు, శ్రీకృష్ణ భక్తి పాటలు తదితర కార్యక్రమాల ను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాడికి ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం ప్రతినిధులు, బంగారు బాల, రాజేష్, పవన్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాయ్స్ గురుకుల పాఠశాల నందు ఆరోగ్య శిబిరం

**- డాక్టర్ ఆర్ శ్రీనివాస్**




రాజుపాలెం (కాకతీయ): పల్నాడు జిల్లా కారంపుడి మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల బాలురు నందు పై అధికారుల శ్రీ రోణంకి గోపాలకృష్ణ డైరెక్టర్ ఆయుష్ శాఖ, శ్రీ డాక్టర్ ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు, వైద్య శిబిరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి పిల్లలు సీజనల్ వ్యాధుల, నీరసం నుంచి తప్పించుకోవడానికి ప్రతిరోజూ 3-4లీటర్ల నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలి. తరచుగా నీరు తాగాలి, నిమ్మరసం, కొబ్బరి నీరు, సబ్జనీరు రాగి జావా సంకటి మజ్జిగ మరియు ఒక గ్లాస్ నీటిలో నిమ్మకాయ రసం చిటికెడు ఉప్పు కొంచెం కండ చక్కెర కలుపుకొని త్రాగవలెను వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత తెలియపరచి



వారందరికీ వైద్య శిబిరం నిర్వహించే మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి రత్నకుమారి. హెచ్ ఎస్ రాజేశ్వరి ఏఎన్ఎం ఉపాధ్యాయులు శ్రీనివాస్ కాంపౌండర్ లక్ష్మీనారాయణ ఫార్మసిస్ట్ శంకర్ మొదలగు వారు సిబ్బంది పాల్గొన్నారు

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా హెచ్‌ఎం శ్రీనివాస్ రెడ్డి






పెదకూరపాడు (కాకతీయ ప్రతినిధి) : పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75 త్యాళ్లూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డికి "గురుదేవా" జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ఇస్తున్నట్లు మనం ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చక్రవర్తి తెలియజేశారు.ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయులగా విద్యారంగంలో చేస్తున్న కృషికి మరియు వ్యాసరచన ద్వారా తెలుగు భాషకు చేస్తున్న సేవలకు గాను ఈ పురస్కారాన్ని శ్రీనివాస రెడ్డికి ఇస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరు జరిగే ఒక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తారు.ఈ పురస్కారానికి ఎంపికైన శ్రీనివాస రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయులు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు,కార్యదర్శి అర్.శ్రీనివాస రెడ్డి,ఎస్.ఎంసి చైర్మన్ జీవి.హనుమంతరావు, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రముఖ విద్యావేత్త బి.శివ రామయ్య,స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ పల్నాడు జిల్లా కార్యదర్శి టి.చంద్రయ్య, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## న్యామతుల్లా మాస్టారుకి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



పెదకూరపాడు (కాకతీయ ప్రతినిధి) : పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామం మోడల్ ప్రైమరీ స్కూల్ లో పనిచేస్తున్న షేక్ న్యామతుల్లా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఉద్యోగంలో చేరిన నాటి నుండి పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారు. చక్కని విద్యా బోధనతో ఎంతోమంది విద్యార్థులకు తీర్చిదిద్దారు. న్యామతుల్లా మొదట రెంటచింతల మండలం తుమ్మకోట గ్రామంలో పనిచేశారు. విద్యార్థుల రోల్ పెంచడంలో కీలకపాత్ర పోషించారు. పెదకూరపాడు మండలంలో ఆనందపేట ప్రైమరీ స్కూల్ ను మోడల్ ప్రైమరీ స్కూల్ గా తీర్చిదిద్దడంలో కృషి చేశారు. ఎంతోమంది విద్యార్థులకు కాలిగ్రఫీ లో శిక్షణ ఇచ్చి వారి చేతి రాతను మార్చారు. పెదకూరపాడు జడ్పీహెచ్ఎస్ లో పనిచేసినప్పుడు విద్యార్థులకు ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ పరీక్షకు శిక్షణ ఇచ్చి విద్యార్థులు స్కాలర్షిప్ కు ఎంపికయ్యే విధంగా కృషి చేశారు. లింగంగుంట్లలో దాతల సహాయంతో అదనపు తరగతి గదులు నిర్మించుటలో కీలక పాత్ర పోషించారు.

## తెదేపా నేతకు నివాళులు అర్పించిన సాయి సుధాకర్



పెదకూరపాడు (కాకతీయ ప్రతినిధి) : శుక్రవారం అమరావతి మండలం ధరణికోట జేబీ గార్డెన్స్ లో జరిగిన కొండవీటి శ్రీనివాసరావు పెదకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కొమ్మలపాటి సాయి సుధాకర్ . ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్లను నిర్మించండి



రాజుపాలెం (కాకతీయ) : పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కోట నెమలిపురి వద్ద జరుగుతున్న హైవే రోడ్డు పనులతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రోడ్డు దాటేటప్పుడు వాహనాలు ఢీకొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరువైపులా సర్వీస్ రోడ్లను నిర్మించాలని కోరుతూ రాస్తారోకో నిర్వహించారు. వారం రోజుల క్రితం జరిగిన ప్రమాదాన్ని గుర్తు చేస్తూ వెంటనే అధికారులు స్పందించి సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రవీణ్ సుడిగాలి పర్యటన





పెదకూరపాడు (కాకతీయ ప్రతినిధి) : పెదకూరపాడు నియోజకవర్గ అచ్చంపేట మండలంలో శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ శుక్రవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. అచ్చంపేట మండలం చింతపల్లి గ్రామంలో సుమారు 2 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్న ఎమ్మెల్యే అన్నారు . ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి వస్తే చింతపల్లి పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువ అవుతాయని చెప్పారు . ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మంచి వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ వైద్యం మరింత అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, వైద్య సిబ్బంది మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన పెనుకొండ ఆర్డిఓ టి. ఆనంద్ కుమార్**





పెనుకొండ కాకతీయ ప్రతినిధి సెప్టెంబర్ 4 : పెనుకొండ పట్టణంలోని కోటలోపల వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీ వేణుగోపాల స్వామివారికి విశేష పూజలు చేశారు.ఈ కార్యక్రమానికి పెనుకొండ ఆర్డీవో ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా సరస్వతి విద్యా మందిర్ పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.చిన్నారుల ఆకట్టుకునే వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలకు ఆర్ డి ఓ, టి.ఆనంద్ కుమార్,పెనుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామకృష్ణప్ప,తెదేపా అర్బన్ కన్వీనర్ శ్రీరాములు,మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, కృష్ణమూర్తి యాదవ్,గోనిపేట వెంకటేశులు,నాయకులు అశ్వర్థ నారాయణ, ప్రభంజనస్వామి,ఖన్నాస్వామి, పులుగూర శ్రీనివాసులు,కురబ నంజుండ,కృష్ణ మూర్తి, కొండాపురం ఈశ్వరయ్య,శంకరప్ప, వెంకటేశులు,బిజెపి జయరాం,బిజెపి హనుమంతు,జనసేన శ్రీదేవి,లక్ష్మీదేవి,అనసూయమ్మ,రత్నమ్మ,బోయ సోము, గోపి కృష్ణ,మల్లికార్జున ఆలయ కమిటీ సభ్యులు మునెప్ప,ఆంజనేయులు, శ్రీకాంత్,మిలట్రీ నారాయణప్ప, ఎన్డీయే కూటమి నాయకులు,పట్టణ ప్రముఖులు,భక్తులు,పట్టణ ప్రజలు హాజరై శ్రీ వేణుగోపాల స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో,ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.వేడుకలను నిర్వహించేందుకు వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.శ్రీ వేణుగోపాల స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## పలు సేవా కార్యక్రమాల నడుమ జన్మదిన వేడుకలు జరుపుకున్న ఏసిపి. ఎల్. వై.రాజేష్





**- ఒక యూనిట్ రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుంది**

**- నేటి యువత సామాజిక సేవ లో ముందుండాలి**

**- ఏ సి పి ఎల్.వై.రాజేష్**

పెనుకొండ కాకతీయ ప్రతినిధి సెప్టెంబర్ 4, బెంగళూరు/బొమ్మనహళ్లి

ఏసీపీ ఎల్.వై. రాజేష్ జన్మదినం మరియు రాజా లంచన సంస్థ 8 వ వార్షికోత్సవంలో భాగంగా గురువారం బెంగళూరు నగరం బొమ్మనహళ్లి శాసనసభ నియోజకవర్గంలోని ఏజా ఏనా అర లేఅవుట్‌లోని వైట్ హౌస్ ప్రాంగణంలో భారీ రక్తదాన శిబిరం, ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.రాజా లంచన ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు, ర్ణాటక జయసూర్య ఆర్.ఆజాద్ అభిమాన సంఘం కార్యవర్గ సభ్యులు,పోలీసు సిబ్బంది,అభిమానులు, శ్రేయోభిలాషులు,ఆటో డ్రైవర్లు మరియు అనేక ఇతర వ్యక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ శిబిరంలో మొత్తం 161 యూనిట్ల రక్తం సేకరించడం జరిగింది.పుట్టినరోజు కేవలం కేక్ కట్ చేసుకుని జరుపుకునే రోజు మాత్రమే కాకూడదని అది మన జీవితాల ద్వారా సమాజానికి ఏదైనా మంచిని అందించే రోజుగా ఉండాలి.ఈ విషయంలో రక్తదాన శిబిరం, ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరం మరియు యువతలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించడం నాకు చాలా సంతోషంగా ఉందని ఏసీపీ ఎల్.వై. రాజేష్ అన్నారు.రక్తదానం చేయడం ద్వారా మనం ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడే అవకాశాన్ని పొందుతాము. మనం దానం చేసే ఒక యూనిట్ రక్తం మరో కుటుంబానికి సంతోషాన్ని తిరిగి తీసుకురాగలదు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేసే దృక్పథాన్ని అలవర్చుకోవాలి.ఈసారి 161 యూనిట్ల రక్తం సేకరించబడింది, ఇది ప్రజల సామాజిక స్పృహకు నిదర్శనం.నేటి యువత దేశ భవిష్యత్తు మాదకద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేస్తున్నాయి.అంతేకాకుండా వారు తమ కుటుంబాలను, మొత్తం సమాజాన్ని కూడా నాశనం చేస్తారు.బేడా బో' కార్యక్రమం ద్వారా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, విద్య, క్రీడలు, ఉపాధి,సామాజిక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని మేము సందేశం పంపుతున్నామని ఆయన అన్నారు.పోలీసుల పని కేవలం నేరాలను నివారించడానికే పరిమితం కాదు. సమాజంలో మంచి వాతావరణాన్ని సృష్టించడం కూడా వారి పని. యువతను సరైన మార్గంలో నడిపించడం ప్రజలతో కలిసిపోయి సామాజిక బాధ్యతను నిర్వర్తించడం కూడా మన కర్తవ్యం.ప్రజలు పోలీసులు పరస్పర విశ్వాసంతో చేతులు కలిపినప్పుడే మెరుగైన సురక్షితమైన సమాజాన్ని నిర్మించగలం. నా పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.నాపై మీకున్న ప్రేమను, అభిమానాన్ని సామాజిక సేవ రూపంలో కొనసాగించడమే నేను ఇవ్వగల అత్యుత్తమ బహుమతి. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక కార్యక్రమాలలో అందరూ చేతులు కలపాలని ముఖ్యంగా నేటి యువత సామాజిక సేవా పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా యువతకు ఒక సందేశం పంపబడింది. మత్తుపదార్థాల దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించడానికి 'బేదా బో' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మత్తుపదార్థాలకు బానిస కాకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం గురించి యువతకు అవగాహన కల్పించారు.ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరంలో నైపుణ్యం కలిగిన వైద్యులు గుండె, కళ్ళు,ఎముకలు,దంతాలు మరియు చర్మం వంటి వివిధ ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి అక్కడికక్కడే ఉచిత మందులు పంపిణీ చేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఆరోగ్య పరీక్షా అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏసీపీ ఎల్.వై. రాజేష్ పుట్టినరోజు సందర్భంగా బొమ్మనహళ్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సతీష్ రెడ్డితో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది,సినీ నటీనటులు, ప్రజా ప్రతినిధులు,రాజా లంచన సంస్థ కార్యవర్గ సభ్యులు,పాతవ కర్ణాటక జయసూర్య ఆర్.ఆజాద్ అభిమాన సంఘం కార్యవర్గ సభ్యులు,అభిమానులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు మరియు కార్యక్రమమునకు ఎల్ వై రాజేష్ తల్లి యల్లమ్మ, కుమారుడు సినీ హీరో జయసూర్య ఆజాద్ హీరోయిన్ ప్రీతి పూజ,వసంత బిల్డర్ ఎండి ప్రసాద్,నీరకపుత్ర శ్రీనివాసులు,కన్నడ మిత్ర ఎడిటర్ వెంకటప్ప తదితరులు తరలివచ్చి ఏసీపీ ఎల్.వై.రాజేష్‌కు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.



కాకతీయ
కడప

## శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణునికళ్యాణం

- పాల్గొన్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

నందలూరు (కాకతీయ ప్రతినిధి )సెప్టెంబర్ 4. మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల అరవపల్లి శ్రీకృష్ణ గీతా మందిరం నందు కృష్ణాష్టమి సందర్భంగా రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ కళ్యాణం లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆయన్ని ఘనంగా స్వాగతం పలికి శాలువా కప్పి సత్కరించారు. ఆయన వెంట బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హిమగిరినాథ్ యాదవ్, నరేంద్ర రాజు పాపయ్య యాదవ్, గిరీష్ శంకర్ రెడ్డి, గంగయ్య ,జనసేన వాసు ,గోపినాథ్, యాదవ్, ఆర్ముగం విశ్వనాథ్ ,సయ్యద్ అమీర్ ,వెంకటయ్య విజయుడు యాదవ్ పాల్గొన్నారు.



# అంగరంగవైభవంగారుక్మిణిసత్యభామశ్రీకృష్ణుని కళ్యాణం





నందలూరు (కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 4. మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధి అరవపల్లిలోని శ్రీకృష్ణ గీతా మందిరం ఆవరణంలో శ్రీకృష్ణ పాద సేవకులు కుర్రామణి యాదవ్, ఆధ్వర్యంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణుని కళ్యాణం శుక్రవారం ఉదయం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రావణ బహుళ సప్తమి, తదియ సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకల్లోఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి మేళతాళాల నడుమ కల్యాణ వేదికపై ఆశీనులను చేశారు. వేద పండితులు బండాత్మకూరు శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణాన్నిశాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణ వేడుకలను తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తుల గోవిందనామస్మరణలతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో నిండిపోయాయి. కల్యాణమహోత్సవానికి భారతాల శ్రీధర్‌బాబు యాదవ్, సుప్రియ దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. వ్యాఖ్యాతగా సొట్టు అమర్నాథ్ శర్మ వ్యవహరించారు. అనంతరం భక్తుల కోసం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**వైభవంగాపుష్పయాగం**

సీతారాముల కల్యాణ మహోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలోపుష్పయాగం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతోనిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతోస్వామివారికి





పుష్పార్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్పయాగంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకునితీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం పూల పరిమళంతో, భక్తుల ఆధ్యాత్మిక సందడితోకళకళలాడింది.

**రూ.1.75 లక్షలు పలికిన లడ్డు**

మండలంలోని అరవపల్లి శ్రీకృష్ణ గీతా మందిరంలో శుక్రవారం నిర్వహించిన శ్రీకృష్ణుడి కళ్యాణమహోత్సవంలో లడ్డు వేలం పాట ఉత్సాహంగా సాగింది. ఈ వేలం పాటలో వై.కోటకు చెందిన శ్రీకృష్ణ యాదవ సంఘం--కువైట్ ప్రతినిధులు రూ.1,75,000లకు లడ్డూనుదక్కించుకున్నారు. వేలం పాటలో భక్తులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొనగా, లడ్డు రూ.1.75 లక్షలకు పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**వైభవంగా గ్రామోత్సవం**

శ్రీకృష్ణ గీతా మందిరం నుంచి స్థానిక బస్టాండ్ కూడలి వరకు గ్రామోత్సవాన్ని వైభవంగానిర్వహించారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, కోలాటాల నడుమ భక్తుల సందడి మధ్య ఉత్సవం సాగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి కాయా కర్పూరం సమర్పించి మొక్కులుచెల్లించుకున్నారు. గ్రామోత్సవాన్ని తిలకించేందుకు స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో నందలూరు వీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట (కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 4: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు పార్టీ ఆదేశానుసారం ప్రజా దర్బార్



కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను చమర్తి జగన్ మోహన్ రాజు స్వీకరించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి,వెంటనే సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆసమస్యపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. అంతకుముందు ప్రతి వినతిని అధికారులతో పరిశీలించి,సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని చమర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వర్గాలకి సబ్సిడీ రుణాలు అందించండి

## - మంత్రి ఎస్. సబితను కోరిన సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ నవీన్ కుమార్

రాజంపేట కాకతీయ ప్రతినిధి సెప్టెంబర్ 4: రాజంపేట నియోజకవర్గంలోని బీసీ కులాల్లో వెనుకబడిన వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సబ్సిడీ రుణాలు అందించాలని కోరుతూ ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ నవీన్ కుమార్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సబితను శుక్రవారం విజయవాడలో కలిసి చర్చించారు. రాజంపేట ప్రాంతంలో బీసీ వర్గాలకు చెందిన అనేక మంది ప్రజలు వివిధ వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, తగిన ఆర్థిక సహాయం, పెట్టుబడి సౌకర్యాలు లేకపోవడంతో వారి జీవన పరిస్థితుల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదని డాక్టర్ నవీన్ కుమార్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాలకు ప్రభుత్వ పరంగా ఆర్థిక చేయూత అందించి, చిన్నతరహా వ్యాపారాలు, వృత్తులు అభివృద్ధి చేసుకునేలా సబ్సిడీ రుణాలు అందించాలని కోరారు. అదేవిధంగా రాజంపేట ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ప్రజాసేవే తన ధ్యేయమని డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు. మున్సిపల్ చైర్మన్ పదవి ఓసీ కేటగిరీలో వస్తే రాజంపేట పట్టణ అభివృద్ధి కోసం పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనిపై మంత్రి ఎస్. సబిత సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మండలాధ్యక్షుడు బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు, టీడీపీ నాయకుడు శ్రీధర్ నాయుడు, ఉదయ్ దగ్గుపాటి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరుక్మిణి,సత్యభామసమేతశ్రీకృష్ణకళ్యాణమహోత్సవంలోపాల్గొన్న అతికారి కృష్ణ



నందలూరు (కాకతీయ ప్రతినిధి )సెప్టెంబర్ 4. మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ లోగలఅరవపల్లి శ్రీ కృష్ణాష్టమి ఫౌండర్ లయన్ కుర్ర మణి యాదవ్, కమిటీ సభ్యుల ఉమ్మడి కడప జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు గురివిగారి వాసు, టీడీపీ నాయకులు సుదర్శన్ వారి ఆప్యాయత పిలుపు మేరకు ఈ రోజు నందలూరు అరవపల్లిలో జరిగిన కృష్ణాష్టమి వేడుకలు లోభాగంగారుక్మిణి,సత్యభామ,శ్రీ కృష్ణ కళ్యాణంలో పాల్గొని స్వామి వారిని రాజంపేట



జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్తఅతికారి కృష్ణ .దర్శించుకున్నారు. వేద పండితులు మంత్రోచ్చారణతో ఆశీర్వదించారు అలాగే శాశ్వత కళ్యాణ ఉభయ దారులు భారతాల శ్రీధర్ కళ్యాణ్ మండపం వద్ద అతి కారి కృష్ణ ని , జనసేన నాయకులు గీతాంజలి రమణ ని, కేదార్నాథ్ బాబు ని స్వామి వారి దగ్గరశాలువతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలివిద్యాసంస్థలు అధినేతూఎరమణ ,నందలూరు మండల నాయకులు తోట కేదార్నాథ్ బాబు , నందలూరు సర్పంచ్ రాము , టీడీపీ నాయకులు గంగాధర్, కోరముట్ల హరి,మస్తాన్ రాయల్,రామ కృష్ణ, మల్లేశ్వరరెడ్డీ,అబ్బిగారి గోపాల్ ,ఉప్పుశెట్టిరెడ్డయ్య , బన్నీ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణ భగవానుని గ్రామోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే ఆకేపాటి

నందలూరు (కాకతీయ ప్రతినిధి )సెప్టెంబర్ 4. మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధి అరవపల్లిలోని శ్రీకృష్ణ గీతా మందిరం నుంచి స్థానిక బస్టాండ్ కూడలి వరకు



శ్రీకృష్ణ భగవానుని గ్రామోత్సవాన్ని శుక్రవారం సాయంత్రం వైభవంగానిర్వహించారు.గ్రామోత్సవానికి ముఖ్యఅతిథిగా రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి.అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొనిస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

మేళతాళాలు, డప్పు వాయిద్యాలు,బాణాసంచా,కోలాటాల నడుమ భక్తుల సందడి మధ్య గ్రామోత్సవంఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి కాయా కర్పూరం సమర్పించి మొక్కులుచెల్లించుకున్నారు. ఉత్సవాన్ని తిలకించేందుకు స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలోతరలిరావడంతో అరవపల్లి వీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు సిద్దవరం గోపిరెడ్డి, గొబ్బిళ్ళ త్రినాథ్, గుండు మల్లికార్జునరెడ్డి, నడివీధి సుధాకర్, స్వామి ఎలుమలై, మధురాజు, పెనుబాలనాగసుబ్బయ్య, ఎముకదుర్గయ్య, నవాబు, నరసింహారెడ్డి, హస్తవరంసుబ్బారామిరెడ్డి, మధు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## గొల్లపల్లిలోశ్రీరుక్మిణిసత్యభామసమేతశ్రీకృష్ణకళ్యాణ మహోత్సవంలోముఖ్యఅతిథిగాపాల్గొన్నబత్యాల



నందలూరు (కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 4 : శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని శుక్రవారం నాడు నందలూరు మండలం గొల్లపల్లిలోరామాలయంవద్దఏర్పాటుచేసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగానిర్వహించారు ఈ కార్యక్రమంలోటిడిపి నేత మాజీ మండల ప్రధాన కార్యదర్శి గొబిళ్ళసుబ్బరాయుడు, టిడిపి పునగాని రాము గ్రామస్తుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడుముఖ్యఅతిథిగావిచ్చేసిస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలునిర్వహించారు.

ఈ సందర్భంగా వేద పండితులుస్వామివారి శాలువా పూలమాలతో



ఘనంగాసత్కరించివేదమంత్రాలతోఆశీర్వదించిస్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాక్యాతగా తిరుమల తిరుపతి హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లివెంకటరమణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీకృష్ణ కళ్యాణమహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బత్యాల ని గ్రామస్తుల ఎదురెళ్లి మేళ తాళాలతో బానిసంచా పేలుస్తూ పూలు చాలుతూ శాలువాలు కప్పి పూలమాలతో ఘనస్వాగతంపలికారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నేతలు, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## ఇంటింటికితెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నటిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి



నందలూరు (కాకతీయ ప్రతినిధ) సెప్టెంబర్ 4. తెలుగుదేశంపార్టీ రాజంపేటనియోజకవర్గ ఇన్చార్జ్.చమర్తిజగన్మోహన్ రాజుసూచన మేరకు నందలూరులోనిఇంటింటి తెలుగుదేశం కార్యక్రమంలో 23వ యూనిట్ పరిధిలో గురువారం రాత్రి 100 వ పోలింగ్ బూత్ పరిధిలో కార్యక్రమం విజయవంతంగా 100% పూర్తి చేసిన సందర్భంగా బూత్ కో కన్వీనర్ ఎంపీ రావు ను టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల కో క్లస్టర్ ఇంచార్జ్ చుక్కయానాదిలు అభినందించారు ఈ కార్యక్రమంలో రవి , ఎద్దుల నాగభూషణం , శివ,ఆవుల రమేష్, సంజు, చిన్ని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

కాకతీయ
గోదావరితీరమ్
7
5 శనివారం సెప్టెంబరు 2026

## లక్ష్మి నరసింహప్పకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



చిలమత్తూరు కాకతీయ సెప్టెంబర్ 4 : విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు సామాజిక సేవలు, కళా, సాంస్కృతిక కార్యక్రమాల్లో విశేష సేవలందిస్తున్న దేమకేతేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సోషియల్ స్టడీస్ ఎస్. లక్ష్మి నరసింహప్ప శ్రీ సత్యసాయి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. గత నాలుగేళ్లుగా మండలంలోని సోమఘట్ట, దేమకేతేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ చేస్తూ పరీక్షల సన్నద్ధతకు తోడ్పడ్డారు. మిత్రుల సహకారంతో దివ్యాంగులకు వీల్‌చైర్లు అందించి సేవాభావాన్ని చాటారు. పాఠశాలల్లో కళా, సాంస్కృతిక కార్యక్రమాల ఉపాధ్యాయ నిర్వహణలోనూ చురుకైన పాత్ర పోషించారు. ఆయన సేవలను గుర్తించిన జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహప్పకు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా పి. శివశంకర్ ఎంపిక



ఆమడగూరు, కాకతీయ ప్రతినిధి సెప్టెంబర్ 4: ఆమడగూరు మండలం లోకుజూపల్లి గ్రామానికి చెందిన పి. శివశంకర్, ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు, 2026 సంవత్సరానికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. రేపు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న కార్యక్రమంలో ఆయనకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేయనున్నారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, బోధనలో వినూత్న పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థులను ప్రోత్సహించడంలో పి. శివశంకర్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించడంలో ఆయన చేస్తున్న కృషిని గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసినట్లు తెలిపారు.

తన విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి శివశంకర్ చేస్తున్న సేవలకు ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచింది. లోకుజూపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తోటి ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పి. శివశంకర్‌ను పలువురు అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా మరింతగా విద్యార్థుల అభ్యున్నతికి సేవలందించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయనకు పురస్కారం లభించడం పట్ల గ్రామంలో ఆనందం వ్యక్తమవుతోంది.

## శ్రీ చౌడేశ్వరీ దేవి పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





అమడగూరు కాకతీయ ప్రతినిధి సెప్టెంబర్ 4 : అమడగూరు, శ్రీ చౌడేశ్వరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు అంబరాన్ని అంటాయి. పల్లెల్లో ఎటు చూసినా పండుగ శోభ ఉట్టిపడింది. కనుచూపు మేరలో పచ్చదనం పరుచుకున్న గ్రామాల్లో చిన్నారుల సందడి ఆధ్యాత్మిక వాతావరణాన్ని తలపించింది.సంస్కృతి, సంప్రదాయాలకు పల్లెల్లో కృష్ణాష్టమి వేడుకలు నిండైన తెలుగుతనాన్ని ప్రతిబింబించేలా అత్యంత వైభవంగా సాగాయి. మండల కేంద్రంలోని స్థానిక శ్రీ చౌడేశ్వరీ దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కారాస్పాండెంట్ జంగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థి విద్య ర్తునులు అందమైన శ్రీకృష్ణుని వేషధారణలతో గోపికల లంగా ఓణీలు ధరించి కృష్ణుడిని ఆరాధించే గోపికలుగా ముస్తాబయ్యారు. పసిపిల్లలు, విద్యార్థులు చిన్నికృష్ణుడి అలంకరణలో అదరహో అనిపించారు.నుదుటన అందమైన తిలకం, తలపై నెమలి పింఛం, చేతిలో పిల్లనగ్రోవి పట్టుకుని కృష్ణుడి ప్రతిరూపాలుగా కనువిందు చేశారు. వారి ఆహార్యం చూస్తుంటే అమడగూరు మండలంలో పల్లెలు ప్రాంగణమంతా సాక్షాత్తూ బృందావనాన్ని కళ్ల ముందు నిలిపింది.ముద్దులొలికే బాలకృష్ణులు, చిరునవ్వులు చిందించే గోపికల కోలాహలంతో వీధులన్నీ పండుగ కళను



సంతరించుకున్నాయి.కృష్ణాష్టమి అంటేనే ఆటపాటలు, ఉట్టి కొట్టే ఘట్టాలు. ఇవి పండుగకు ఎనలేని ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. గోపికల వేషధారణలో వచ్చిన యువతులు మురళీధరుని భక్తి గీతాలకు లయబద్ధంగా అడుగులు వేస్తూ నాట్యం చేశారు. బాలకృష్ణులు సైతం వారికి జతకలిసి చిందులు వేయడం చూసే ప్రేక్షకులను ఆనందసాగరంలో ముంచెత్తింది. స్వామివారి జననం, బాల్య క్రీడలు తదితర ఘట్టాలను వివరిస్తూ సాగిన నృత్య ప్రదర్శనలు భక్తి భావాన్ని రగిలించాయి. యువతులు గోపికలుగా మారి కృష్ణుడి సేవలో తన్మయత్వం చెందుతూ చేసిన అభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరి మన్ననలు పొందింది.పండుగల సాక్షిగా భావితరాలకు మన అద్భుతమైన సంస్కృతిని, సంప్రదాయాలను ప్రత్యక్షంగా పరిచయం చేస్తున్నారు. కేవలం సంక్రాంతి సమయాల్లో మాత్రమే గ్రామాల్లో ఎక్కువగా కనిపించే పల్లెటూరి అలంకరణలు, తెలుగు కట్టుబొట్టు ఇప్పుడు కృష్ణాష్టమి వేడుకల్లోనూ దర్జాగా దర్శనమివ్వడం గొప్ప విశేషం. పిల్లల్లో దాగి ఉన్న భక్తిని, సంప్రదాయాలపై ఆసక్తిని పెంపొందిస్తూ ఈ వేడుకలు స్థానికులకు మధుర జ్ఞాపకాలను మిగిల్చాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు వందలాది సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా లక్ష్మీబాయి ఎంపిక



సోమందేపల్లి (కాకతీయ ఉమ్మడి జిల్లా ప్రతినిధి) సెప్టంబర్ 04 : మండల కేంద్రంలోని ఎం.పీ.పీ పాఠశాలలో హెచ్.ఎం గా పనిచేస్తున్న లక్ష్మీబాయి 2025--26 విద్యా సంవత్సరానికి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా శుక్రవారం ఎంపికయ్యారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నందుకు ఆమెకు ఈ గుర్తింపు లభించింది. ఉపాధ్యాయ వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న లక్ష్మీబాయి సేవలను తోటి ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, లక్ష్మీబాయి చేస్తున్న సేవలు ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో సేవలు కొనసాగిస్తూ మరిన్ని అవార్డులు, పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## విశేష ఫలాల అలంకరణలో శ్రీ నూకాలమ్మ అమ్మవారు








ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం పట్టణానికి ఉత్తరాన కొలువైన శ్రీ నూకాలమ్మ అమ్మవారి దివ్య ఆలయంలో శ్రావణ మహోత్సవాల్లో భాగంగా నాలుగో శుక్రవారం వివిధ ఫలాలతో కూడిన అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

ఆలయ శాశ్వత చైర్మన్ రాజాన సత్యనారాయణ (పండు) మాట్లాడుతూ శ్రావణమాసంలో ఐదు శుక్రవారాలు అమ్మవారు వివిధ అలంకరణలలో భక్తులకు దర్శనమిచ్చే క్రమంలో నాలుగో శుక్రవారం వివిధ ఫలాలతో అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారని అదే క్రమంలో ఐదవ శుక్రవారం వనదుర్గగా అమ్మవారు దర్శనమిస్తారని తెలిపారు.

ఆలయ ప్రధాన అర్చకులు కాళ్ళకూరి శంకర మహేష్ శర్మ మాట్లాడుతూ వివిధ ఫలాల అలంకరణలో అమ్మను దర్శిస్తే భక్తుల ధర్మబద్ధమైన, న్యాయసమ్మతమైన సంకల్పాలు ఫలవంతమవుతాయని, కోరిన కోరికలు తీరి ఎందరో భక్తులు అమ్మకు తమ మొక్కులు చెల్లించుకుని తరిస్తున్నారని తెలిపారు.

ఆలయ చైర్మన్ రొంగల నాగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి చిటికెన రాంబాబుతో కూడిన ఆలయ కమిటీ భక్తులకు దర్శనానికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం కావడంతోఅమ్మవారి ఉత్సవమూర్తికి ముందుగా పంచామృతాలు, ఫల రసాలు మరియు సౌభాగ్య ద్రవ్యాలతో ఘనంగా అభిషేకం ఆలయ ప్రధానార్చకులు కాళ్ళకూరి శంకర మహేష్ శర్మ ఆధ్వర్యంలో చేసిన అనంతరం ఆలయ కళ్యాణ కళావేదిక పైకి శ్రీనూకాలమ్మ అమ్మవారిని రావింపచేసి భక్తులచే శాస్త్రోక్తంగా కుంకుమపూజ నిర్వహించింది ఆలయకమిటీ. కాగా పవిత్ర కృష్ణాష్టమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజాదికలు నిర్వహించారు. దండమూడి ఈశ్వరి గారి కుమారుడు సత్యనారాయణ ఆలయ అభివృద్ధికి రూ 5,116/ లు సమర్పించారని రాంబాబు తెలియజేశారు. శ్రీ నూకాంబిక ప్రసాద వితరణ భక్త బృందం సభ్యులు చిట్లూరి సుబ్బారావు నేతృత్వంలో పులిహోర పరమాన్నం ప్రసాద వితరణ చేశామని ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ వంశీ కృష్ణ,నౌడు సత్య నూకరాజు, చిట్లూరి సర్వేశ్వరరావు,కంచుమర్తి ప్రకాష్ చింతకాయల అచ్చిరాజు, కాకర్ల వెంకటేశ్వరరావు,పోలుపర్తి రాము,త్రిపుర రమేష్, శ్రీ నూకాంబిక మహిళా సేవా బృందం సభ్యులు మరియు గ్రామభక్త మహా జనులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారని ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలియజేశారు.

## పెనుకొండ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై మంత్రి సవిత సమీక్ష








పెనుకొండ కాకతీయ ప్రతినిధి సెప్టెంబర్ 4: పెనుకొండ క్యాంపు కార్యాలయంలో పెనుకొండ మున్సిపాలిటీకి చెందిన నాయకులతో రాష్ట్ర బీసీ సంక్షేమ,చేనేత జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలో ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులతో మంత్రి చర్చించారు.పెనుకొండ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. వార్డుల వారీగా ప్రజల సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కృషి చేయాలని నాయకులకు తెలిపారు.అదేవిధంగా మరికొద్ది రోజుల్లో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి సవిత ఆదేశించారు. ప్రతి వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు

పెనుకొండ మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కూటమి కైవసం చేసుకునేలా సమష్టిగా పనిచేయాలని మంత్రి సవిత నాయకులకు పిలుపునిచ్చారు. ప్రజల ఆశీస్సులతో పట్టణంలోని ప్రతి వార్డులో కూటమి అభ్యర్థులను గెలిపించేలా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని ఆమె సూచించారు.ఈసమావేశంలో రూరల్ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్,కౌన్సిలర్ గిరి, త్రివేంద్ర నాయుడు, నంజుండ,కృష్ణమూర్తి యాదవ్,చంద్రకాంతమ్మ,బి టి ఆర్ కాలనీ లక్ష్మీదేవి,షౌకత్,బండ నూరుల్లా,దాదు,బాబుల్ రెడ్డి, ప్రభంజన్ కుమార్,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ RJ రత్నాకర్ 56వ జన్మదిన వేడుకలు





పుట్టపర్తి కాకతీయ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4 : జన్మదిన వేడుకలలో శుక్రవారం వైభవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు.,పుట్టపర్తి ప్రముఖులు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వివిధ పార్టీల నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా రత్నాకర్ ఉదయాన్నే సత్యసాయి బాబా సమాధిని దర్శించుకొని పూజలు నిర్వహించారు అనంతరం తోట్ల గంగాధర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నాయకులు హాజరయ్యారు

## టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములు ఆధ్వర్యంలో ఇస్లాపురంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



పెనుకొండ కాకతీయ ప్రతినిధి సెప్టెంబర్ 4: పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు ఇస్లాపురం గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధుల్లో భక్తుల మధ్య ఘనంగా ఊరేగించారు.చిన్నారులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో అలరించగా, సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ కన్వీనర్ శ్రీరాములు, కౌన్సిలర్ హనుమంతు, నాయకులు హనుమన్న, దుద్దేబండ శ్రీరాములు, శ్రీహరి,సత్యం,బోయ పోతన్న,సి.ఎన్.మూర్తి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.అలాగే శ్రీకృష్ణ యాదవ ఉత్సవ సేవా యూత్ అసోసియేషన్ సభ్యులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేశారు



కాకతీయ
అనంతపురం - శ్రీ సత్యసాయి

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ధర్మవరం (కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 04 : కృష్ణాష్టమి సందర్భంగా ధర్మవరం యాదవ వీధి లోని శ్రీకృష్ణ మందిరం వద్ద డాక్టర్ వివేక్ కుళ్ళాయప్ప మరియు యాదవ కుల కమిటీ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ధర్మవరం బ్రాహ్మణ విధికి చెందిన శ్రీ లలిత నాట్య కళా నికేతన్ గురువులు బాబు బాలాజీ గారి శిష్య బృందం చే నాట్య ప్రదర్శన జరిగింది.15 మంది విద్యార్థినులు."శ్రీకృష్ణ లీలామృతం" అను నృత్య రూపకం ప్రదర్శించటం జరిగింది. నిర్వాహకులు బాబు బాలాజీ ను ఘనంగా సన్మానించి పిల్లలకు బహుమతులు అందచేశారు.



# దేవాదాయ శాఖలో అవినీతి తిమింగలాలు?

## కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు మామూళ్ల దందాపై ఆరోపణలు






ధర్మవరం (కాకతీయ నియోజకవర్గ ప్రతినిధి) సెప్టెంబరు 04 రాష్ట్రంలో దేవాదాయ శాఖలో జరుగుతున్న ఉన్నంత అవినీతి అక్రమాలు ఇతర శాఖలలో కూడా జరుగుతున్నాయో లేదో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గుడిలో ఏ విధంగా అయితే భక్తాదులకు తీర్థప్రసాదాలు వినియోగిస్తారో, ఆ విధంగా దేవాదాయ శాఖలో ఏ పని జరగాలన్న కింది స్థాయి ఉద్యోగి నుంచి పై స్థాయి ఉద్యోగి వరకు మామూలు ఇవ్వనిదే పనులు జరగడం లేదని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్చకులు ఆరోపణలు చేస్తున్నారు. ధూప దీప నైవేద్యాలకు నోచుకోని 6 (సి) దేవాలయాల్లో పూజలు చేస్తున్న అర్చకులు, రాజకీయ నాయకుల అండదండలతో ఎమ్మెల్యేలు, మంత్రులతో, ధూపా దీప నైవేద్యాలు మంజూరు కోసం సిఫారస్ లేటర్లు తీసుకుని దేవాదాయ శాఖ అధికారుల చుట్టూ తిరిగిన సంవత్సరాల తరబడి ధూప దీప నైవేద్య పథకాల దరఖాస్తులు కార్యాలయాల్లోనే మగ్గిపోతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి ప్రతి జిల్లాలో కూడా ఇదే తంతు కొనసాగు తున్నట్లు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అర్చకులు చెప్పకనే చెపుతున్నారు. దేవాదాయ శాఖలో జరుగుతున్న టువంటి అవినీతి అక్రమాల పైన పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ, అందుకు సంబంధించినటువంటి దేవాదాయ శాఖ మంత్రి గాని, పై అధికారులు కానీ, దేవాదాయ శాఖలో ఏమి జరుగుతున్నది అన్నది తెలుసుకోలేక వారి పైన తగిన చర్యలు తీసుకోలేక పోతున్నారన్న విమర్శలు గుప్పిస్తున్నారు. ఉపనయనము, ధూప దీప నైవేద్యం, పడితరం, డెత్ గ్రాడ్యుటి, దేవాలయ భూములకు వచ్చే ఇన్సెంటివ్, గృహ నిర్మాణాల కోసం నిధులు మంజూరు, విషయంలో ఆఫీసులో ఉన్నటువంటి అటెండర్ నుంచి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ వరకు తమ దరఖాస్తులు ముందుకు కదలాలి అంటే ఎంతో కొంత చెప్పాల్సిన పరిస్థితి వస్తోందని అర్చకులు మండిపడుతున్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రి నుంచి రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ వరకు దేవాదాయ శాఖలు జరుగుతున్నటువంటి అవినీతి అక్రమాల పైన ఎందుకు నోరు మెదపకుండా ఉన్నారో తెలియదని, దేవాదాయ శాఖలో జరుగుతున్న అవినీతి రాష్ట్రంలో ఏ శాఖలో కూడా ఇంత పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరగలేదని ఆరోపణలు చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా దేవాదాయ శాఖలో జరుగుతున్నటువంటి అవినీతి అక్రమాల పైన రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ రాష్ట్ర ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి, ఉన్నతాధికారులు దీనిపైన నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అర్చకులు వాపోతున్నారు.

(రేపటి సంచికలో మరి కొంత సమాచారం)

## ఉచిత దంత వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి

.. డాక్టర్ జి.రాఘవేంద్ర.

ధర్మవరం (కాకతీయ టౌన్ ప్రతినిధి): చెన్నై కొత్తపల్లి మండలం మేడాపురం గ్రామంలో గల జడ్పీహెచ్ పాఠశాల యందు సెప్టెంబర్ 6వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల



నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉచిత దంత వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు కాస్మోటిక్ దంత వైద్య నిపుణులు డాక్టర్ జి.రాఘవేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో అన్ని రకముల దంత, చిగుళ్ళు సమస్యలకు ఉచితంగా పరీక్షించి, ఉచితంగా మందులు కూడా ఇవ్వబడునని తెలిపారు. ముఖ్య అతిథిగా పాఠశాల హెడ్మాస్టర్ మధురవాణి, పాఠశాల చైర్మన్ రాధమ్మ పాల్గొంటారని తెలిపారు. పట్టణంలోని మంజు లార్జ్ దగ్గర గల మా రాఘవేంద్ర మల్టీష్ స్పెషాలిటీ దంత వైద్యశాలలో కూడా ప్రతి సోమవారం కన్సల్టేషన్ ఫీజు ఉచితమని తెలిపారు. ఇటీవలే కరపత్రాలను కూడా విడుదల చేశామని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ధర్మవరం పట్టణ, గ్రామీణ, అదేవిధంగా బేడాపురం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ చౌడయ్య పాల్గొన్నారు.

## నేతన్న సేవా పథకం కోసం తేదీలను పొడిగిస్తున్న కూటమి ప్రభుత్వం

.. ఏపీ చేనేత కార్మిక సంఘం

ధర్మవరం(కాకతీయ టౌన్ ప్రతినిధి) సెప్టెంబర్ 4 : నూతన సేవా పథకం కోసం తేదీలను కూటమి ప్రభుత్వం పొడిగిస్తూ నేతన్నలను మోసం చేస్తోందని ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా చేనేత ఆఫీస్ నందు ఏపీ చేనేత కార్మిక సంఘం ప్రెస్ మీట్ నిర్వహిస్తూ ఈ సందర్భంగా ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జె.వి.రమణ ,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏ ఖాదర్ భాషా, గుంపు హరి మాట్లాడుతూ మొదటి విడతలో నేతన్న సేవా పథకం




వర్తించని అర్హులైన కార్మికులకు ఆగస్టు 30 తారీఖున అందరి అకౌంట్ లోకి జమ చేస్తామని చేనేత జౌలి శాఖమంత్రి శ్రీమతి సవితమ్మ తెలపడం జరిగిందని, చెప్పడం జరిగినదని, ఆగస్టు 30 తారీఖున ఆదివారం అయినప్పటికీ జమ చేస్తామని పదేపదే చెప్పడం జరిగినదని అయితే నాలుగు రోజులు అయినప్పటికీ జమ కాలేదని వారు మండిపడ్డారు. మరల అధికారులతో చర్చలు జరిపి పదవ తారీకు లోపు అందరి అకౌంట్లు లోకి నేతన్న సేవా పథకం జమ చేస్తామని హామీ ఇవ్వడం జరిగినదని, అయితే ఈ విధంగా తేదీలు పొడిగించడం వలన చేనేత కార్మికులు విపరీతమైన ఆందోళనకు గురి అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి విడతలో అర్హులైన కార్మికులను గుర్తించకపోవడం ఈ పథకం అనర్హుల పాలైనదని, ఇప్పటికైనా అర్హులైన ప్రతి చేనేత కార్మికునికి నేతన్న సేవా పథకం వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని ,ఆ విధంగా కాకుండా కార్మికులకు అన్యాయం జరిగే విధంగా రెండో విడత కూడా జరిగితే ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అర్హులైన ప్రతి చేనేత కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు అన్నం సూరి ,పులిచెర్ల హరి, లోకేష్ ,సిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పలారం శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి హారతుల ఉత్సవం



గుడిబండ సెప్టెంబర్ 04 ( కాకతీయ ప్రతినిధి ) : గుడిబండ మండల పరిధిలోని పలారం గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి గ్రామంలోని దళిత కాలనీవాసులు హారతుల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి దేవాలయంలో వివిధ రకాల పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలోని కాలనీ మహిళలు యువతీ యువకులు కొత్త బట్టలు ధరించి ఆరతులతో గ్రామంలోని పురవీధుల గుండా తప్పెట్లతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు దళిత కాలనీ పెద్దలు మాట్లాడుతూ పలారం గ్రామంలో ప్రతి ఏటా శ్రావణ శుక్రవారం మరియు శ్రావణ శనివారం మొదలైన శుభ పర్వదినాల్లో శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి దళిత కాలనీవాసులు హారతుల ఉత్సవం జరుపుకోవాలని గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా జరుపుకుంటున్నామని. దీంతో శాంతి సౌభాగ్యాలు విరసిల్లి ప్రజలు నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో చల్లగా ఉండాలని శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి పూజలు జరుపుకుంటున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఆకట్టుకుంటున్న శ్రీకృష్ణుని విగ్రహం

ధర్మవరం(కాకతీయ టౌన్ ప్రతినిధి) పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయం పక్కన ఏర్పాటుచేసిన శ్రీకృష్ణుని విగ్రహం-శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా చేసిన అలంకరణ భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ



కార్యక్రమం హిందూ జ్ఞాన వేదిక ప్రమోదానంద ఆశ్రమం తాడిపత్రి మండలం చిన్నపదుల ఆశ్రమం ఆధ్వర్యంలో 12 సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ మూడవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు ఐదు రోజులు పాటు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. చివరి రోజు సెప్టెంబర్ 7వ తేదీన పట్టణంలో ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## ధర్మవరం పట్టణంలో పేకాట రాయుళ్లపై పోలీసుల దాడి

ధర్మవరం(కాకతీయ టౌన్ ప్రతినిధి) సెప్టెంబర్ 4 : శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ధర్మవరం ఎస్‌డీపీఓ గారి పర్యవేక్షణలో పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా ధర్మవరం పట్టణంలోని ఎన్‌జీవో హోమ్ లో పేకాట ఆడుతున్న వ్యక్తులపై తాడులు నిర్వహించారు. ధర్మవరం వన్‌టౌన్ సీఐ, రెడ్డప్ప ధర్మవరం టౌన్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐలు వీరేష్ రాజశేఖర్ మరియు సిబ్బంది సంయుక్తంగా ఈ దాడిలో పాల్గొన్నారు. పేకాట ఆడుతున్న 22 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి:రూ.59,550 నగదు, 21, సెల్‌ఫోన్లు, స్వాధీనం చేసుకున్నట్లు సిఐ రెడ్డప్ప తెలిపారు . అరెస్టు చేసిన వ్యక్తులపై ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.

అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు.. సి ఐ

ధర్మవరం పట్టణంలో పేకాట, జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై పోలీస్ శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తోంది. ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే,



వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ప్రజలు కూడా అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేసి, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని పోలీసులు కోరారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు జాబిలి చాంద్ భాషాకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



పెనుకొండ కాకతీయ ప్రతినిధి సెప్టెంబర్ 4: పెనుకొండ పట్టణానికి చెందిన ప్రముఖ గ్రామీణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సామాజిక సేవకులు రచయిత అయినటువంటి జాబిల్లి చాంద్ బాషా ను ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే అవార్డు కు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాబిలి చాంద్ భాష మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు విద్యాభ్యాసంతో పాటు సామాజిక స్పృహ సమాజం పట్ల వారు విద్యార్థులకు అవగాహన కల్పించడంలో కృషి చేసినందుకు గాను అదేవిధంగా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత, కవి,సామాజిక సేవా కార్యకర్త జాబిలి చాంద్ భాషాను ధర్మవరం రోటరీ క్లబ్ (యమ్ టి ) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 5 వ తారీకున శనివారం మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల కొత్తపేట,ధర్మవరం నందు ఘనంగా సన్మానించనున్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కోగిరలో స్కూల్ అసిస్టెంట్ (హిందీ)గా విధులు నిర్వహిస్తున్న జాబిలి చాంద్ భాషా గత 25 సంవత్సరాలుగా విద్యా, సాహిత్య,సామాజిక రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారు.ఆయన సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించింది.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన జాబిలి చాంద్ భాషా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున సింగపూర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ( ఎన్ ఐ ఈ )లో అంతర్జాతీయ విద్యా విధానాలు,ఆధునిక బోధనా పద్ధతులు,విద్యార్థి కేంద్రిత అభ్యసన విధానాలపై అధ్యయనం చేసి తిరిగి వచ్చారు.

సింగపూర్‌లో తాను అధ్యయనం చేసిన ఆధునిక విద్యా విధానాలను ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగుతున్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పట్టణ, అంతర్జాతీయ స్థాయి విద్యా అవకాశాలు అందేలా వినూత్న బోధనా పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం,భాషా నైపుణ్యాలు,నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు.

విద్యా రంగంతో పాటు సాహిత్య,సామాజిక రంగాల్లోనూ జాబిలి చాంద్ భాషా తనదైన ముద్ర వేశారు. రచయితగా, కవిగా అనేక సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొంటూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములవుతున్నారు.ఆయన విశిష్ట సేవలకు గుర్తింపుగా రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 250కు పైగా పురస్కారాలు,సత్కారాలు లభించాయి.ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సమాజ నిర్మాణానికి ఒక పవిత్రమైన బాధ్యతగా భావిస్తూ ఆయన చేస్తున్న సేవలు పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయి.

"ప్రపంచం వేగంగా మారుతున్న నేపథ్యంలో గ్రామీణ విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలను అందుకోవాలి.ఆధునిక విద్యా విధానాలను ప్రభుత్వ పాఠశాలలకు అనుసంధానం చేయడం ద్వారా ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించాలన్నదే నా లక్ష్యం" అని జాబిలి చాంద్ భాషా పేర్కొన్నారు.

## ఘనంగా జరిగిన శ్రీ కృష్ణాష్టమి మహోత్సవ వేడుకలు

ధర్మవరం(కాకతీయ టౌన్ ప్రతినిధి) పట్టణంలోని యాదవ వీధిలో గల శ్రీ జయ కృష్ణ స్వామి దేవస్థానంలో శ్రీ కృష్ణాష్టమి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నట్లు పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం సభ్యులు, కుల పెద్దలు , శ్రీకృష్ణ భక్తులు, యాదవ బంధువులందరూ సకుటుంబ



సఫారీ వార సమేతంగా, అందరి సహాయ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉదయాన్నే శ్రీకృష్ణులకు అర్చన, గోపూజ, ఉట్టి కొట్టు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం పట్టణ పురవీధులలో గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో సందడి చేయడం జరిగిందన్నారు. రంగురంగుల దుస్తులు కిరీటాలు ఆభరణాలతో ముస్తాబైన చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు అని తెలిపారు. శ్రీకృష్ణుని వేషధారణలో కొందరు చిన్నారులు వేణువును చేతబట్టి, నెమలి పింఛం ధరించి, అలరించగా, గోపికల వేషధారణలో చిన్నా రుల సాంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు.

## శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రెండు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

చిలమత్తూరు సెప్టెంబర్ 4

చిలమత్తూరు శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు వై. హర్షవర్ధన్‌రెడ్డి, జీవశాస్త్ర ఉపాధ్యాయులు జి విశ్వనాథ్ రెడ్డి 2026 సంవత్సరానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రదానం చేయనున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో వీరు చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు దక్కాయి. జీవశాస్త్ర ఉపాధ్యాయులు జి. విశ్వనాథరెడ్డి పాఠశాలలో మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిర్మూలనపై విద్యార్థులు, ప్రజల్లో అవగాహన కల్పించడంలో ప్రత్యేకంగా కృషి చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన రంగురంగుల వినాయక విగ్రహాలకు బదులుగా ఎలాంటి ఖర్చు లేకుండా బంకమట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. అలాగే రక్తదానం చేయడం, అనాథలకు గొంగళ్లను పంపిణీ చేయడం వంటి సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. పాఠశాలలో ఓజోన్ డే, సైన్స్ ఫెయిర్, చెకుముకి పరీక్షలు వంటి కార్యక్రమాలను నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారు. తెలుగు ఉపాధ్యాయులు వై. హర్షవర్ధన్‌రెడ్డి పాఠశాల అభివృద్ధిలో తోటి ఉపాధ్యాయులతో కలిసి విశేషంగా కృషి చేశారు. సొంత ఖర్చులతో శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ పాఠశాల పేరును 3డీ ఆకృతిలో ఏర్పాటు చేయడానికి కృషి చేశారు. పాఠశాలలో 'పొట్టి శ్రీరాములు ఉద్యానవనం' ఏర్పాటుకు చొరవ తీసుకోవడంతో పాటు సొంత ఖర్చులతో విద్యార్థులకు క్రీడా దుస్తులను అందించారు. మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, పాఠశాల పరిసరాల పరిశుభ్రతకు కృషి చేశారు. గతంలో 2022లో కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసిన సమయంలో కూడా హర్షవర్ధన్‌రెడ్డి తోటి ఉపాధ్యాయులతో కలిసి కోడూరు తోపు రూపశిల్పి, బ్రిటీష్ కాలంలో అనంతపురం జిల్లా తొలి కలెక్టర్‌గా పనిచేసిన సర్ థామస్ మన్రో విగ్రహాన్ని పాఠశాలలో ఏర్పాటు చేయడానికి కృషి చేశారు.

**ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు మరింత గుర్తింపు**





చిలమత్తూరు శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులందరి సమష్టి కృషితో 2026లో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. పాఠశాల విద్యార్థిని ఎం. సుప్రజ 589 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలవడంతో పాటు జిల్లా స్థాయి 'షైనింగ్ స్టార్స్' అవార్డుకు ఎంపికైంది. అదేవిధంగా పాఠశాల నుంచి బిందు, నిత్యకరెడ్డి అనే ఇద్దరు విద్యార్థినులు ఈ ఏడాది జాతీయ ప్రతిభా అన్వేషణ పరీక్ష (ఎన్ ఎమ్ ఎమ్ ఎస్)కు ఎంపికయ్యారు. ఉపాధ్యాయుల కృషికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు దక్కడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. శశికళ, పాఠశాల కమిటీ చైర్మన్ జగదీష్, సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్స్ ఫెడరేషన్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాయిశంకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. విశ్వనాథరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డిలను అభినందించి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.


## ఉపాధ్యాయురాలు శ్రావణికి ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర ఉత్తమ అవార్డు లభ్యం.. ప్రిన్సిపాల్ పద్మశ్రీ



ధర్మవరం(కాకతీయ టౌన్ ప్రతినిధి) సెప్టెంబర్ 4: పట్టణంలోని పీఎం శ్రీ ఏపీ మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజీలో పీజీటీ ఫిజిక్స్‌గా విధులు నిర్వహిస్తున్న సి.వి. శ్రావణికు ప్రతిష్మాత్మకమైన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మశ్రీ మాట్లాడుతూ ఈ అవార్డు సాధించడం ద్వారా మోడల్ స్కూల్ ధర్మవరం ఖ్యాతిని మరింత పెంచారని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ పద్మశ్రీ తో పాటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు కలసి సి.వి. శ్రావణిని అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.భవిష్యత్తులో కూడా మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## నిట్‌లో మెరిసిన హిమబిందు

చిలమత్తూరు కాకతీయ సెప్టెంబర్ 4 : పేదరికం చదువుకు అడ్డంకి కాదని నిరూపిస్తూ చిలమత్తూరు మండలం చాగలేరు గ్రామానికి చెందిన సి.ఎన్. హిమబిందు వైద్య విద్యలో సీటు సాధించింది. పెద్దచౌడి, భారతమ్మ దంపతుల కుమార్తె అయిన హిమబిందు ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా చదువుపై దృష్టి సారించి పట్టుదలతో ముందుకు సాగింది. టేకులోడు మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యనభ్యసించింది. అనంతరం ఆర్‌డీటీ సహకారంతో విజయవాడలో ఇంటర్ విద్యను ఉచితంగా పూర్తి చేసింది. వైద్యురాలు కావాలనే లక్ష్యంతో కష్టపడి చదివిన ఆమె నీట్ పరీక్షలో 516 మార్కులు సాధించి 2073 ర్యాంకు పొందింది. తాజాగా విడుదలైనసీటు కౌన్సెలింగ్



ఫలితాల్లో విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీలో వైద్య విద్య అభ్యసించేందుకు సీటు లభించింది. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన హిమబిందు పట్టుదలతో ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవడం తల్లిదండ్రులకు ఆనందాన్ని కలిగించింది. ఆమె ప్రతిభ గ్రామీణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది.

Printed, Published & Owned by Mandalapu Benarji Naddh and Printed at Raghava Printers, D.No. 28-6-390/1, MIG-90, A.P. Housing Bord Colony, Near Masque, ANANTAPUR, A.P and Published at D.No. 28-6-390/1, MIG-90, A.P. Housing Bord Colony, Near Masque, ANANTAPUR, A.P , Editor.: Mandalapu Benarji Naddh